ఫండే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 1, పేజీలు : 10+6 వెల : 6.50

అత్యాచారం కేసులో ఆశారాంకు మళ్లీ జీవితఖైదు
భారత్‌లో గతేడాది 165 మందికి మరణ శిక్షలు
5లో

# త్వరలో విశాఖే రాజధాని



**ఢిల్లీ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో స్పష్టం చేసిన సిఎం జగన్**
**క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు చర్యలు**
**మార్చి లేదా ఏప్రిల్ నుంచి ప్రభుత్వ కార్యకలాపాలు అక్కడినుంచేనని సూచన**

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణమే ఏపీ రాజధాని అనే విషయం స్పష్టమైంది. ముఖ్యమంత్రి జగన్ ఇకపై తన మజిలీ(క్యాంపు) కార్యాలయాన్ని కుడా అక్కడకు మార్చను న్నారు. మార్చి 3,4 తేదిల్లో విశాఖపట్టణంలో ఏపీ గ్లోబెల్ ఇన్వెస్టర్ల సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ సమ్మిట్‌ను విజయ వంతం చేసేందుకు ఆయాదేశాల, పారిశ్రామిక సంస్థల దౌత్యవేత్త లతో మంగళవారం ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఆదాయ వృద్ధి రేటులో సాధించిన ప్రగతితో పాటు అనేక అంశాలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే పారిశ్రామిక అభివృద్ధిని వివరిం చారు. తమ రాష్ట్రం గుర్తించి చాల్లా క్లుప్తంగా వివరిస్తానంటూ రాష్ట్రం వృద్ధి రేటు జాతీయ స్థాయిలోనే అధికంగా ఉందన్నారు. పారిశ్రామిక అనుకూలత తమ రాష్ట్రంలో అధికంగా ఉందంటూ ప్రధాని నరేంద్రమోడీ పారిశ్రామికరణ, ఆదాయ వృద్ధి అంశాల విషయంలో తమ దేశాన్ని ప్రపంచ వేదిక మీదకు తీసుకుని వచ్చారన్నారు. ఆయన బాటలోనే తమ రాష్ట్రం పారిశ్రామికాభి వృద్ధితో పాటు, ఆదాయ వృద్ధిని పెంచుతూ జాతీయ స్థాయిలో నిలిచిందన్నారు. త్వరలో తమ రాష్ట్ర రాజధానిగా విశాఖ రాబోతుం దన్నారు. దీని వలన రాష్ట్రం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పాలనా రాజధానిగా విశాఖ ≫2




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సదస్సులో విదేశీ ప్రతినిధులతో మాట్లాడుతున్న సిఎం జగన్. చిత్రంలో ఆర్థిక మంత్రి బుగ్గన ఉన్నారు

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

**● రాష్ట్రంలో వృద్ధిరేటు 11.43% ● విదేశీ పెట్టుబడిదారులకు 21 రోజుల్లో అనుమతులు ● విశాఖలో మార్చి 3, 4న జరిగే గ్లోబల్ సమ్మిట్‌ను సక్సెస్ చేయండి ● సన్నాహక సదస్సులో సిఎం జగన్**

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలకు గణనీయ ఆదాయాన్ని అభివృద్ధి చేసే దిశలో తమ రాష్ట్రం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు అన్ని రంగాలను సమతుల్యంగా అభివృద్ధి చేస్తున్నాయన్నారు. అదే సమయంలో పారిశ్రామికంగా తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన వారు లాభాల బాటలో సౌకర్యవంతంగా ఉన్నారు. దేశ, విదేశాలకు చెందినవారిస్తున్న ఫిడ్ బ్యాక్ వలనే అంతర్జాతీయ దిశలో తమ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయన్నారు. దేశంలో ఆదాయ వృద్ధిలో ఎపి ముందంజ ఉందన్నారు. 11.43 శాతంగా వృద్ధి రేటు ఉందన్నారు. మంగళవారం ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సిఎం జగన్ ≫2

# ఉద్యోగవర్గాలకు ఊరట?



బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**బడ్జెట్ రాయితీలకై వేతన జీవుల ఎదురు చూపులు**
**పన్ను రాయితీలు, పరిమితులపై అందరిలో ఆసక్తి**
**వ్యవసాయ, ఉత్పత్తి రంగాల్లో సబ్సిడీలపై ఉత్కంఠ**
**బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్**
**పార్లమెంటుకు నేడే నిర్మలమ్మ బడ్జెట్**

**న్యూఢిల్లీ, జనవరి 31:** సామాన్య మధ్యతరగతి వర్గాలనుంచి కార్పొరేట్ స్థాయి వరకూ ఇపుడు పార్లమెంటులోప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌పైనే అందరి ఫోకస్ ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సామాన్య మధ్యతరగతిప్రజలకు ఎలాంటి ఊరటనిస్తుందన్నది తెలుసుకునే ఉత్సాహంలో ఉన్నారు. ఆదాయపు పన్ను రాయితీలు, పన్నుల పరిమితి పెంపు, రీఫండ్‌ల సరళీకరణ, వ్యవసాయరంగానికి చేయూత, రైతులకు గిట్టుబాటుధరల కల్పన, సహకార వ్యవస్థ పటిష్టత, రైతులకు రుణసాయంపెంపు, కిసాన్‌క్రెడిట్ పరిమితి పెంపు వంటి అంశాలపై ఎక్కువ ఆసక్తితో ఉంది. ఇక కార్పొరేట్ వర్గాలకు సంబంధించి స్థిరాస్తులపై వచ్చే ఆదాయంపైనా పన్ను రాయితీలు కోరుతున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ఉదయం 11 గంటలకు తన బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. పన్నులపరంగా ఆదాయపు పన్నుశ్లాబ్‌లు పెంచుతారా లేక వాటినే కొనసాగిస్తారా అన్నది తేలాల్సి ఉంది.

బడ్జెట్‌లో ప్రత్యేకించి వేతనజీవులకు నిర్మలమ్మ కల్పించే ప్రయోజనాలపై మరింత ఉత్కంఠ నెలకొంది. దీర్ఘకాలిక మూలదన లబ్ధిపై పన్ను సడలింపుల తోపాటు రిటైల్ చమురుకంపెనీలకు మార్కెట్‌దరలకంటే తక్కువకు విక్రయాలపై పరిహారం చెల్లిపులు కూడా ఆశిస్తున్నాయి. ఇక పన్నుల్లో తగ్గింపులు, ప్రత్యేకించి క్రిప్టో స్థిరాస్తులపైనా పన్నులు వంటి వాటిని తగ్గించాలని కోరుతున్నారు. బంగారం దిగుమతులపై సుంకాలను పదిశాతానికి తగ్గించాలని అక్రమ వాణి జ్యాలను అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని, పన్నులు పెంచ వద్దని జ్యూయెలరీ వర్తకులు ఎప్పటినుంచో కోరుతున్నారు. ఇక రక్షణరంగ వ్యయంలో బడ్జెట్‌కేటాయింపులు మరింతగాపెంచనున్నారు. భారత్ చైనా సరి హద్దుల్లో నెలకొంటున్న ఉద్రిక్తతలదృష్ట్యా మన రక్షణరంగ సామర్థ్యం మరింతగా పెంచుకునేందుకువీలుగా రక్షణరంగ కేటాయింపులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు నిధుల సమీకరణకు మరింత స్వేచ్ఛ నివ్వడంతోపాటు మరింతగా మూలధన కేటాయింపులు కోరుతున్నాయి. దేశంలో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలకు ఎక్కువమినహాయింపులుంటాయని అంచనా.

గ్రామీణ యువతకు ఉపాధికల్పనతోపాటు స్థానిక ఉత్పత్తిసంస్థలకు మరింతగా ప్రోత్సాహకాలు కల్పించడం వంటివికూడా కోరుకుంటున్నారు. ఇక సామాజిక సంక్షేమ పథకాలపరంగా కేటాయింపులు మరింతగాపెరుగుతాయని అంచనా. ఇక దేశ ఆర్థికలోటు 5.9శాతానికి రాగలదని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుతం 6.4శాతం ఉన్న లోటు 5.9శాతంవరకూ రాగలదని ప్రభుత్వ వ్యయాలను పెంచడం, ద్రవ్యోల్బణం కట్టడిచేయడంద్వారా లోటు కట్టడిచేయవచ్చని అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఉన్న పన్నుపరిమితి 2.5లక్షలనుంచి ఐదు లక్షలకు పెంచినా ఎగువ మధ్యతరగతి సంపన్నులపై సర్‌ఛార్జి, సుంకాలను విధించడంద్వారా ఈ లోటును భర్తీచేసుకోగలదని అంచనా. ఐదులక్షలవరకూ ఉన్న రాయితీని కొంతమొత్తం పన్ను చెల్లించడంద్వారా పెంచే అవకాశం ఉంది. అలాగే దిగుమతి సుంకాలను పెంచుతారని చెపుతున్నారు. ప్రైవేటు జెట్‌విమానాలు, హెలికాప్టర్లు, ఖరీదైన ఎలక్ట్రానిక్‌ఉత్పత్తులపైనా సుంకాలు పెంచుతారని అంచనా. అలాగే ఆభరణాలపైనా ఉంటాయని దీనివల్ల దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిం చవచ్చన్న అంచనాలు లేకపోలేదు. ఇక సామాజికరంగంలో భారత్‌లో ≫2



మంగళవారం పార్లమెంటులో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అందరి దృష్టి భారత్‌పైనే

**తొమ్మిదేళ్లలో అద్భుత ప్రగతి**
**పార్లమెంటు ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపయిందని, ప్రపంచ దేశాల్లో భారత్‌పట్ల పూర్తిగా మార్పు కనిపిస్తోందని అందరి దృష్టి ఇపుడు భారత్‌పైనే ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొ న్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి మంగళవారం పార్లమెంటులోప్రసంగించారు. గడచిన తొమ్మిదేళ్లలో కనీవినీ ఎరు గని విధంగా అతిపెద్ద మార్పు వచ్చిం ≫2



# 2022-23లో వృద్ధి రేటు 7 శాతం

**23-24లో 6.5%**

**ఆర్థిక సర్వే అంచనా**

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2022..23 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సమర్పించారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు గతేడాదికి సంబంధించిన ఆర్థికసర్వేను పార్లమెంట్‌ఉభయసభల ముందు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గతే డాది పలు రంగాల ఆర్థిక స్థితిగతులను ఈ సర్వే నివేదికలో వివరిచారు. దాంతోపాటు దేశ ఆర్థిక వృద్ధికి చేపట్టాల్సిన సంస్కరణలను ఇందులో పేర్కొన్నారు.

దేశ ఆర్థికవృద్ధిరేటు 2022..23లో7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వేలో అంచనా వేశారు. 2023..24లో అది 6.5 శాతానికి పరిమిత మవుతుందనిపేర్కొన్నారు. పర్చేజింగ్ పవర్ ప్యారిటీ(పిపిపి) పరంగా చూస్తే ≫2

# కదులుతున్న డొంక..

**వివేకా హత్యకేసులో కొత్త మలుపు**
**రెండు వేర్వేరు ఫోన్ల ద్వారా తాడేపల్లిలోని ముఖ్య వ్యక్తులకు ఫోన్ చేసిన అవినాష్**
**కాల్ డేటా ఆధారంగా నవీన్‌కుమార్, సిఎంఒ కార్యాలయంలోని మరో కీలక వ్యక్తికి సిబిఐ నోటీసులు**
**కీలక వ్యక్తులను విచారించే అవకాశం**

**కడప, జనవరి 31, ప్రభాతవార్త బ్యూరో:** రెండు తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో పురోగతి సాధించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదే శాలతో కేసు దర్యాప్తు, విచారణ తెలంగాణ రాష్ట్రానికి బదిలీ అయిన నేపథ్యంలో సిబిఐ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గత 2 రోజుల క్రితం కోఠి లోని సిబిఐ కార్యాలయంలో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డిని సిబిఐ 4.30 గంటల పాటు సుధీర్ఘంగా విచారించింది. ఇందులో తమకున్న సమాచారం మేరకు పలు ప్రశ్నలతో అవినాష్‌రెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా ఫోన్ కాల్‌డేటా ఆధారంగా అవినాష్‌రెడ్డి తాడేపల్లిలోని ముఖ్యమంత్రితో పాటు ఆయన సతీమణికి ఫోన్ చేసి కొన్ని గంటల పాటు మాట్లాడినట్లు సిబిఐ అధికారులు గుర్తించారు. సిబిఐ అధికారుల విచారణలో కాల్‌డేటాలో లభ్యమైన నెంబరు ఎవరిదని అధికారులు ప్రశ్నించగా మొదట చెప్పడానికి వెనుకాడిన అవినాష్ ఎట్టకేలకు విషయం బయట పెట్టక తప్పని పరిస్థితి కావడంతో నవీన్ కుమార్ అనే వ్యక్తితో పాటు సిఎంఒ కార్యాలయంలో అత్యంత ముఖ్య వ్యక్తిగా కొనసాగుతున్న మరో వ్యక్తికి ఫోన్ చేసి అవినాష్‌రెడ్డి గంటల పాటు మాట్లాడినట్లు సిబిఐ దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. అయితే నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఎవరు? సిఎం, అవి నాష్ కుటుంబాలతో ఈవ్యక్తి పాత్ర ఏమిటీఅన్న కోణంతో పాటు అవినాష్‌రెడ్డి ఆ వ్యక్తి ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడి ఉంటాడన్న కోణంలో సిబిఐ లోతైన దర్యాప్తుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.

సిఎం సతీమణి వైఎస్.భారతితో మాట్లాడాలంటే నవీన్ కుమార్ ఫోన్ ద్వారానే మాట్లాడాలన్న సమాచారాన్ని అవినాష్‌రెడ్డి సిబిఐ అధికారులకు వెల్లడించినట్లు విశ్వస నీయంగా తెలిసింది. మరో వ్యక్తి ద్వారా సిఎంతో కూడా హత్య జరిగిన రోజు 2019 మార్చి 15వ తేదీన కొన్ని గంటల పాటు మాట్లాడినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అయితే నవీన్‌కుమార్ లింగాల మండలం ఇప్పట్లగ్రామానికి చెందినవ్యక్తి. ఈయన తండ్రి నారా యణ స్వామి వైఎస్ కుటుంబంలో ఓ ముఖ్యమైన వ్యక్తి ఇంట్లో వ్యక్తిగత వ్యవహారాలు చక్కబెట్టె వాడని తెలియ వచ్చింది. అయితే దాదాపు 30 సంవత్సరాలకు పైగా ఇప్పట్ల నుంచి నారాయణ కుటుంబీకులు పులివెందుల లోని మారుతీ థియేటర్ సమీపంలో నివాసం ఉంటూ వైఎస్ కుటుంబంలో వ్యవహారాలు ≫2



# నా ఫోను ట్యాప్..

**రాజ్యాంగేతర శక్తులు తిరుగుతున్నాయి: ఆనం**

**వెంకటగిరి, జనవరి 31, ప్రభాతవార్త:** నా నియో జకవర్గంలో రాజ్యాంగేతర శక్తులున్నాయని మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో రాజ కీయ అనిశ్చితి నెలకొందన్నారు. నా ఫోను ట్యాప్ చేశారని, నా కదలికల మొత్తం రెండు సంవత్స రాల నుంచి తెలుసుకున్నట్లు తెలిపారు. నేను తొమ్మిదోపోలీసు బెటాలియన్‌లో రాష్ట్రాల్లో మాఫియా ఉందని అన్నప్పటి నుంచి నా ఫోన్ ట్యాపింగ్ అయిందనితెలిపారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన వ్యక్తి అభిప్రాయాలను పట్టించుకోక పోవడం దారుణమన్నారు. రాజ్యాంగేతర శక్తులు అధికారం చేయించడం సరికాదని తెలిపారు. అధికారులతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శిం చారు. రాజ్యాంగేతర శక్తుల ద్వారా అధికారుల బదిలీలు జరుగుతున్నాయన్నారు.

స్థానిక సంస్థల సమావేశాలకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వారికి మాత్రమే ఆహ్వానం ఉండాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానించినట్లవు తుందన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పదవిలో పూర్తికాలం కొనసాగుతానని తెలిపారు. రాజ్యాం గేతర శక్తులను పెట్టి అధికారుల బదిలీలు చేసి పాలన కొనసాగిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. నాకుఉన్న సెక్యూరిటీ తగ్గించారని, అసలు ఎవరూ అవసరం లేదని అందరినీ తీసేయమని కోరినట్లు తెలిపారు. 40 ఏళ్ల రాజకీయ ≫2

# జిఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

**కంపెనీ రియాక్టర్ పేలడంతో ప్రమాదం**
**ఇద్దరు మృతి, ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు**

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో గల జీఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ కంపెనీ రియాక్టర్ పేలడంతో ఇద్దరు మృతి చెందగా ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగగానే భయంతో కార్మికులంతా పరుగులు తీశారు. పెద్దఎత్తున మండల రావడంతో వీటిని అదపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కర్మాగారంలో ఉన్న కార్మికులను బయటకు పంపిస్తున్నారు. కార్మికులు ప్రమాదంపై ఆందోళన చెందడంతో పలువురు అస్వస్థత గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఆగ్నిమాపక అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ రియాక్టర్ పేలుడు ఘటనతో పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# నకిలీ బంగారంతో యూకో బ్యాంకుకు టోకరా

**గోల్డ్ అప్రయిజరే ప్రధాన నిందితుడు**

**కాకినాడ సీటీ,జనవరి 31, ప్రభాతవార్త:** కాకినాడ నగరంలో ఉన్న యూకో బ్యాంక్‌కు రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను టోకరా వేసిన ఇంటి దొంగ ఘరానా మోసంనుకాకినాడ పోలీసులు చేదించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్ బ్యాంక్‌కు సంబందించిన వివరాలనువెల్లడించారు. నగరంలో యూకో బ్యాంక్ నుండి రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను లోన్ రూపేణా కాజేసిన కేసులో ప్రధాన నిందితుడు గోల్డ్ అప్రయిజర్ తాడోజు శ్రీనివాసరావుతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసు ప్రాధాన్యత రీత్యా కాకినాడ డీఎస్పీను ధర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు. యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రవీంద్రబాబు ఆదేశాల మేరకు కాకినాడ-2 పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. యూకో బ్యాంక్‌లో అప్రయిజర్‌గా పని చేస్తున్న తాడోజు శ్రీనివాసరావు పలు ధపాలుగా ≫2



మంగళవారం న్యూఢిల్లీలో విదేశీ ప్రతినిధులతో మాట్లాడుతున్న సిఎం జగన్

# త్వరలో విశాఖే రాజధాని

>> తరలివస్తున్న దిశలో తాము కుడా ఇక తమ మజిలీ కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తామన్నారు.దీని వలన పరిపాలనా సౌలభ్యత ఉంటుందన్నారు.ప్రపంచ పారిశ్రామిక వేత్తలను విశాఖ రావాలని కోరుతున్నామన్నారు.విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు అందరు రావడం వలన అనేక అంశాలు తెటతెల్లమవుతున్నాయి. ప్రపంచ స్థాయి పారిశ్రామిక సంస్థలు ఇస్తున్న గుర్తింపు వలనే తాము మంచి ప్రమాణాలతో ముందుకు సాగుతున్నామన్నారు.దేశీయంగా జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.అనంతరం వివిధ దేశాలనుంచి వచ్చిన దౌత్యవేత్తలతో సిఎం జగన్ కలవిడి పలుకరిస్తూ తిరుగుతూ రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలను వివరించారు.ఈ సమ్మిట్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం సిఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని ఏప్రిల్ రెండవ వారం నాటికి విశాఖకు మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం.కార్యనిర్వహక రాజధాని కోసం ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగిస్తూ.సీఎం మజిలీ కార్యాలయంగా ప్రభుత్వ అతిధి గృహాన్ని మార్చే అవకాశం ఉంది.



మంగళవారం పార్లమెంటులోకి వచ్చిన రాష్ట్రపతి ముర్ము సెల్యూట్ చేస్తున్న దృశ్యం

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

>> అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి విచ్చేసిన విదేశీ దౌత్యవేత్తలకు, ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ వేదికపై ఎపినీ నిలబెట్టడానికి మీ సహకారం మాకు అవసరమన్నారు.ఈ విషయంలో ప్రధాన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఎపి వరసగా మూడేళ్ల నుంచి నంబర్‌వన్‌గా ఉంటోందని తెలిపారు. ఎపిలో పెట్టుబడులుకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరించారు. పారిశ్రామిక వేత్తలు ఇస్తున్న ఫీడ్ బ్యాక్ కారణంగానే తమ రాష్ట్రం ఈ ప్రగతిని సాధించిందన్నారు. రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలరీతిలో ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ వున్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోడీ 11 ఇండస్ట్రీయల్ కారిడార్‌ల ఏర్పాటుకు అనుమతినిస్తే,వాటిలో మూడు రాష్ట్రానికి రావడం శుభ పరిణామంగా తెలిపారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రీయల్ ఫర్మిట్స్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమనాశ్రయాలున్నాయన్నారు. మూడు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయన్నారు. త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరిం చారు.ఆరు పోర్టులు ఉన్నాయన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు.ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్లు రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్ధిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయాలరోడ్లును బాగుచేయడానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచారన్నారు. మిగిలిన చోట్ల కుడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే పిలవాలన్నారు.క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకోవాలన్నారు.వాటిపై దృష్టి రోడ్లును అభివృద్ధి చేయాలన్నారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ షీలానగర్-సబ్బవరం,అనకాపల్లి నుంచి ఆనందపురం రోడ్డులో ప్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం,భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇండస్ట్రియల్,ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టరు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్‌టైల్స్, సిమెంట్ క్లస్టరు, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా,ఆటో మొబైల్ క్లస్టర్స్ ఉన్నాయన్నారు.ఏపీకి 974 కిలో మీటర్లు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు.పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్టమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు.రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు.భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఓడరేవులు ఉన్నాయన్నారు.వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణా జరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా,ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు, ఓడరేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిర్వాహణను అప్పగిస్తామన్నారు.ఈ ఓడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆధాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు.పోటీ పద్దతిలో వాటి నిర్వాహణను బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందన్నారు.సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు.వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కుతుందన్నారు.రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు,.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార బ్రర్లు నిర్మిస్తోందన్నారు.టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్ధిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్ధిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్ధిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తమ రాష్ట్రం గురించి ఈ సన్నాహక సదస్సులో కియో మోటార్సు ఎండి, సీఈవో యామా ఊచీ, క్యాడబరీ ఇండియా(యూఎస్ఎ), దీపక్ ఎవర్టన్‌టీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ (ఇటలీ), రోషన్ గుణవర్ధన, అపాచీ అండ్ హిల్‌టాప్ గ్రూప్(తైవాన్), డైరెక్టర్ సెర్జియోలీ,సెయిన్ గోబియన్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్(ఫ్రాన్స్), తరపున బి.సంతానం ఈ సదస్సులో మాటా్లడారు.వీరంతా మంచి టెస్టిమోనీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.మార్చి 3.4 తేదిలో విశాఖలో జరిగే అంతరా్జతీయ పారిశ్రామిక సదస్సుకు అందరు రావాలని ఆయన సదస్సు వచ్చిన దౌత్యవేత్తలను కోరారు.వారితో పాటుగా మిగిలిన దేశాల వారిని సదస్సుకు తీసుకుని రావాలని కోరారు.ఏపీ ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమలశాఖా మంత్రి గడివాడ అమర్నాథ్.ఎంపీ మిధున్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక సీఎస్ పూనం మాల కొండయ్య,అధికారులు కృష్ణమోహన్‌రెడ్డి ,చిదానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.వివిధ దేశాల నుంచి వచ్చిన దౌత్యవేత్తలందరు విశాఖ గ్లోబెల్ సమ్మిట్‌కు సహకారం అందిస్తామన్నారు.

# ఉద్యోగవర్గాలకు ఊరట?

>> నిరుద్యోగిత రేటు 16 నెలల గరిష్టానికి చేరింది. 8.3శాతం నమోదయింది. ఇకగ్రామీణ ఉపాధి హామీకి ఈ ఏడాది 900 కోట్ల డాలర్లను కేటాయించవచ్చని అంచనా. పంటలబీమాతోపాటు గ్రామీణ రోడ్ల మౌలికవసతులు, తక్కువ ఖర్చుతోకూడిన గృహనిర్మాణాలు ఇపుడు ఎక్కువ కేంద్రీకృతం అవుతున్నాయి. ఇక ఉత్పత్తిరంగపరంగా చూస్తే భారత్ ప్రపంచ సరఫరా చెయిన్‌కు హబ్‌గా నిలిచేయోచనతోనే దేశాన్ని ప్రపంచ ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చే లక్ష్యంతోఉంది. ఇందుకోసం బడ్జెట్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను మరింతగాపెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఐదు నుంచి 7.5 లక్షలవరకూ పదిశాతం, 7.5 నుంచి 10 లక్షలవరకూ 15శాతం, పదినుంచి 12.50 లక్షలవరకూ 20శాతం, 12.5 నుంచి 15 లక్షలవరకూ 25శాతం చొప్పున పన్నురాయితీలున్నాయి. అలాగే వేతన జీవులకు పన్నులపరంగా ఇచ్చే ఊరటపైనే ఉద్యోగరంగం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని పనున్నరాయితీలు మరింతగా ఉపయోగపడేలా ఉండాలని ఈ రంగం నిపుణులు కోరుతున్నారు.

# అందరి దృష్టి భారత్‌పైనే

>> దని, నరేంద్రమోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి భారతీయుడిలోను ఆత్మవిశ్వాసం రెట్టింపయిందని అన్నారు. బడ్జెట్ సమావేశాలకుముందు ఉభయసభల్లో ప్రసంగించిన రాష్ట్రపతి మాట్లాడుతూ భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని, భయాలు లేని, నిర్ణాయాత్మక క్రియాశీల ప్రగతి కాంక్షలతోకూడిన ప్రభుత్వం నడుస్తోందని అందరినీ గౌరవించే సాంప్రదాయం ఉందనిరాష్ట్రపతి పేర్కొన్నారు. రెండుపర్యాయాలు స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నుకున్న భారతీయులు బహుదా ప్రశంసనీయులని పేర్కొన్నారు. మెరుపుదాడుల నుంచి ఉగ్రవాదంపై ఉక్కుపాదం వరకూ కూడా ప్రభుత్వం ఎంతో సాహసంతో కొనసాగించిందని, అలాగే ఎల్‌ఒసిలనుంచి వాస్తవాధీనరేఖ, 370వ అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ వంటినిర్ణయాలు ఎంతో సాహసంతో కూడుకున్నవని ఈ చర్యలే దేశంలో నిర్ణయాత్మక ప్రభుత్వం నడుస్తోందన్న నమ్మకాన్ని ప్రజల్లో పెంచాయన్నారు. కొవిడ్19 మహమ్మారిని కూడా ఎంతో సమర్థవంతంగా ప్రభుత్వం ఎదుర్కొన్నదన్నారు. కేదార్‌నాథ్ పునర్నిర్మాణం, కాశీవిశ్వనాధ్ కారిడార్ నిర్మాణం, మహాకాల్‌ప్రాజెక్టు వంటివి పూర్తయ్యాయని, ఏకకాలంలో వైద్యకళాశాలలు కూడాప్రతి జిల్లాలోను ఇపుడు ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రతి ప్రభుత్వ పథకంలోను మహిళలకు ప్రాధాన్యం పెరిగిందని బేటీ బచావో, బేటీ పఢావో పథకం ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలో మొట్టమొదటిసారి పురుషులకంటే మహిళలే ఎక్కువ మంది ఉన్నారని, వైద్యఆరోగ్యపరంగా మహిళలు కూడా ఎంతో మెరుగయ్యారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:31/01/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 284165
2nd Prize Rs.7000/- 30017
3rd Prize Rs.3500/-
00527 15956 26193 29403 31365
35913 48956 77903 84953 90317
4th Prize Rs.200/-
0526 2587 3717 3839 4562 4768 5406
6719 7539 7763
5th Prize Rs.100/-
2335 2380 4544 5338 5355 7659 7676
7911 9635 9972
6th Prize Rs.50/-
0145 1628 3400 4998 5816 7172 8864
0180 1644 3682 5034 5884 7223 8952
0270 1730 4099 5057 5923 7480 9007
0564 1873 4109 5061 5989 7519 9013
0721 1882 4161 5105 6110 7791 9029
0915 1900 4310 5106 6371 7810 9152
0968 2063 4433 5121 6392 7968 9457
1088 2319 4459 5200 6437 7971 9495
1149 2361 4572 5281 6445 8088 9840
1203 2428 4671 5403 6478 8093 9893
1223 2510 4689 5415 6566 8097
1251 2624 4801 5454 6585 8124
1490 2720 4841 5460 6787 8394
1533 3043 4866 5544 6845 8415
1604 3075 4948 5720 6977 8681

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 129976
2nd Prize Rs.7000/- 89963
3rd Prize Rs.3500/-
14112 32286 38955 46442 55511
60920 65506 67569 68459 73821
4th Prize Rs.200/-
1071 1891 3262 6640 6659 7247 7399
7929 9032 9722
5th Prize Rs.100/-
1237 2319 2876 3974 4972 5768 6608
6846 9292 9465
6th Prize Rs.50/-
0001 1525 3204 4895 6393 7424 8895
0086 1608 3279 4905 6444 7636 9009
0270 1726 3365 4957 6515 7690 9078
0430 1748 3435 4986 6585 7702 9202
0507 1978 3498 5310 6784 7905 9379
0594 2071 3700 5463 6813 8071 9407
0692 2108 3781 5564 6817 8216 9521
0961 2134 3941 5594 6967 8254 9614
0999 2461 4214 5722 6969 8339 9711
1022 2466 4298 5787 6979 8346 9967
1038 2699 4352 5882 7106 8464
1050 2736 4454 5958 7157 8507
1090 2782 4458 5963 7175 8592
1138 2907 4519 6026 7242 8669
1291 2911 4664 6349 7358 8797

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:31/01/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 449689
2nd Prize Rs.7000/- 48025
3rd Prize Rs.3500/-
05328 05584 20714 21060 22571
28328 34323 35117 60489 81472
4th Prize Rs.200/-
0271 2549 2832 3243 3467 3710 6251
8275 8308 8624
5th Prize Rs.100/-
1764 2619 3169 3764 4165 5850 7838
7844 9338 9955
6th Prize Rs.50/-
0054 1132 3135 4296 5421 7334 8952
0157 1147 3279 4453 5624 7549 9121
0161 1261 3330 4563 5712 7616 9399
0254 1685 3445 4627 5782 7730 9429
0287 1703 3449 4830 5867 7747 9546
0296 1742 3471 4879 6185 7758 9633
0416 2023 3636 4905 6275 7777 9677
0466 2083 3698 4983 6363 7820 9726
0509 2149 3719 5076 6415 7870 9765
0658 2378 3778 5232 6509 7881 9933
0704 2556 3790 5235 6526 8468
0883 2604 3838 5250 6879 8553
1073 2620 4047 5360 6928 8759
1117 2853 4077 5373 6952 8781
1127 2987 4258 5392 7167 8843

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 765342
2nd Prize Rs.7000/- 89225
3rd Prize Rs.3500/-
15644 34796 37623 38274 40361
47800 66921 73917 88408 95038
4th Prize Rs.200/-
1772 2335 2869 5906 6642 8053 8236
8287 8581 9362
5th Prize Rs.100/-
0463 1275 3028 4261 5963 6636 7216
8841 9257 9708
6th Prize Rs.50/-
0079 1615 3274 4345 5847 7167 8760
0186 1966 3300 4424 5856 7369 8799
0468 2011 3447 4674 6012 7654 9013
0601 2118 3553 4991 6013 7795 9365
0621 2184 3559 5149 6095 7827 9586
0653 2195 3593 5282 6305 7847 9666
0786 2605 3695 5436 6353 7951 9698
0858 2713 3739 5477 6442 8056 9724
0932 2764 3834 5483 6716 8197 9748
1183 2901 3861 5513 6738 8224 9793
1248 2930 4091 5557 6756 8431
1270 2993 4216 5563 6887 8559
1442 3018 4220 5704 6891 8565
1529 3154 4289 5717 6943 8607
1557 3176 4305 5737 7108 8613

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:31/01/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 348237
2nd Prize Rs.7000/- 03669
3rd Prize Rs.3500/-
27585 33790 39882 42206 59353
70439 70607 76074 77860 89498
4th Prize Rs.200/-
0178 1538 2721 4720 5533 6585 7348
8195 9122 9975
5th Prize Rs.100/-
0031 0529 1078 4035 4694 5252 5387
6368 6401 6919
6th Prize Rs.50/-
0028 1416 3337 5105 6530 7688 9018
0073 1475 3362 5173 6632 7772 9054
0076 1495 3381 5247 6649 7845 9272
0088 1594 3417 5392 6777 7921 9344
0377 1839 3642 5431 6906 8191 9348
0651 2081 3654 5525 6940 8207 9369
0737 2220 3794 5757 6942 8208 9383
0846 2243 4112 5780 6958 8312 9437
0877 2565 4117 5791 6987 8540 9752
0900 2674 4128 5869 7314 8571 9872
0919 2698 4320 5961 7364 8668
1056 2723 4376 5990 7434 8710
1231 3148 4463 6274 7490 8794
1233 3167 4566 6280 7529 8852
1350 3185 5042 6425 7632 9009

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 629781
2nd Prize Rs.7000/- 32336
3rd Prize Rs.3500/-
06342 08286 17765 29325 40157
64425 69025 71094 72046 94721
4th Prize Rs.200/-
2247 2943 3440 4666 4728 5714 5849
6333 7898 9140
5th Prize Rs.100/-
1498 1668 2147 3295 3458 3463 3478
4266 8926 9802
6th Prize Rs.50/-
0007 2043 3852 5212 7153 8439 9493
0078 2122 3937 5742 7155 8460 9503
0156 2191 4049 5848 7286 8541 9602
0228 2371 4185 5922 7309 8545 9652
0270 2630 4190 5988 7333 8603 9655
0897 2660 4268 6094 7458 8714 9666
1029 2686 4349 6106 7588 8721 9694
1143 2710 4657 6169 7936 8748 9753
1159 2768 4758 6207 7948 8802 9791
1499 3007 4782 6274 8016 8873 9972
1544 3103 4793 6478 8138 8942
1641 3194 4862 6543 8252 9221
1756 3467 4895 6931 8253 9241
1760 3472 4965 6991 8342 9398
1862 3697 5116 7049 8408 9408

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:31/01/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 459729
2nd Prize Rs.7000/- 68314
3rd Prize Rs.3500/-
00006 02036 07803 11377 24386
36496 49853 49893 81672 94821
4th Prize Rs.200/-
5125 5564 6155 6376 7343 7534 7632
8424 9779 9886
5th Prize Rs.100/-
1107 1201 1711 2216 2875 4333 5671
7455 9599 9743
6th Prize Rs.50/-
0028 1673 2525 3629 4841 6303 8676
0340 1706 2604 3661 4913 6310 8753
0464 1714 2639 3670 5052 6544 8810
0590 1856 2704 3680 5057 7487 8867
0794 1923 2730 3710 5077 7815 9053
0922 1932 2773 3961 5087 7944 9145
1040 2312 2879 4033 5216 7981 9620
1086 2331 2895 4062 5275 8082 9642
1138 2334 3021 4140 5299 8127 9667
1238 2346 3166 4293 5360 8272 9668
1313 2360 3236 4407 5364 8349
1374 2399 3335 4446 5545 8486
1378 2511 3435 4625 5760 8535
1451 2514 3509 4630 6185 8560
1498 2520 3517 4760 6251 8574

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 847410
2nd Prize Rs.7000/- 84284
3rd Prize Rs.3500/-
06851 17874 20493 25375 41410
66309 68664 79477 88280 92935
4th Prize Rs.200/-
0521 0946 3143 3952 6009 6574 6982
8888 9090 9659
5th Prize Rs.100/-
0057 0709 0805 1517 5029 6924 8196
8236 8987 9755
6th Prize Rs.50/-
0306 2201 4012 5168 6519 8450 9645
0333 2327 4045 5198 6820 8507 9727
0674 2655 4343 5218 7045 8610 9766
0684 2898 4388 5220 7122 8697 9779
0738 3285 4487 5356 7372 8706 9836
0806 3374 4507 5461 7555 8873 9891
0834 3496 4612 5638 7571 8976 9910
0953 3624 4629 5758 7627 9064 9937
0954 3652 4665 5879 7760 9065 9938
1070 3681 4681 5923 7872 9122 9941
1197 3683 4887 6026 7897 9175
1723 3809 4897 6098 7950 9194
1726 3844 5084 6120 8000 9287
2047 3847 5086 6314 8139 9361
2132 3958 5109 6444 8259 9564

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:31/01/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 937114
2nd Prize Rs.7000/- 67944
3rd Prize Rs.3500/-
08685 08878 10292 20790 38583
38782 49604 55767 87222 91497
4th Prize Rs.200/-
2016 2726 4196 5994 7412 7756 8316
8866 9077 9553
5th Prize Rs.100/-
0129 0654 0728 2238 3371 3984 6175
6198 8720 9362
6th Prize Rs.50/-
0342 1445 2939 4779 5897 7432 8978
0588 1448 3216 4806 5909 7515 9004
0600 1537 3274 5125 5921 7642 9008
0667 1561 3332 5241 5928 7681 9235
0753 1630 3375 5298 6028 7813 9292
0763 1644 3380 5377 6218 7986 9361
0882 2132 3528 5587 6276 8047 9401
0903 2141 3559 5635 6350 8130 9484
0923 2335 3672 5683 6376 8159 9614
0961 2453 3886 5707 6500 8221 9858
0975 2456 3890 5719 6620 8426
1128 2479 4390 5737 6877 8437
1179 2655 4410 5763 6955 8502
1250 2712 4489 5770 7167 8849
1298 2727 4697 5873 7229 8941

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 146625
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
00785 14662 19219 19256 31428
41489 72730 77399 97964 99726
4th Prize Rs.200/-
0673 2098 2959 3214 4643 4904 6239
8875 9435 9627
5th Prize Rs.100/-
1177 1702 2633 3442 6098 6795 7069
8326 9504 9806
6th Prize Rs.50/-
0207 2104 3142 4816 6900 7837 8899
0690 2231 3145 4923 6950 7856 8985
0742 2257 3385 5481 7062 7902 9315
0834 2380 3752 5544 7112 8061 9405
0887 2382 3868 5558 7171 8103 9437
0972 2468 3951 5594 7352 8197 9538
1044 2600 3979 5827 7360 8284 9583
1187 2686 4016 6012 7362 8312 9698
1244 2698 4017 6058 7382 8425 9702
1400 2791 4363 6152 7410 8433 9735
1408 2880 4550 6180 7433 8512
1692 2906 4640 6272 7556 8560
1882 3008 4664 6639 7627 8618
1962 3033 4723 6646 7670 8659
1992 3072 4724 6787 7833 8761

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:31/01/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 546521
2nd Prize Rs.7000/- 92418
3rd Prize Rs.3500/-
13441 13953 24331 35122 46207
57335 68621 79447 81714 92811
4th Prize Rs.200/-
0924 1625 1888 1899 2551 3420 3570
7163 7513 8401
5th Prize Rs.100/-
1431 1726 2726 3792 3904 4199 5054
6758 6928 7036
6th Prize Rs.50/-
0135 1530 3049 4480 6667 8269 9270
0208 1615 3215 4656 6781 8478 9429
0432 1651 3337 4836 6806 8482 9446
0819 1749 3361 4890 6946 8487 9497
0847 1979 3391 5146 7054 8511 9565
0927 2114 3799 5529 7149 8561 9839
0987 2197 3802 5643 7241 8596 9858
1032 2220 3836 5657 7244 8611 9860
1037 2428 3877 5710 7286 8666 9864
1057 2524 4135 5917 7339 8681 9977
1077 2550 4143 5928 7368 8804
1108 2633 4254 6157 7422 8877
1159 2784 4269 6171 7523 8937
1332 2880 4309 6571 7884 9114
1470 3014 4317 6627 8129 9153

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 523267
2nd Prize Rs.7000/- 89280
3rd Prize Rs.3500/-
12651 23810 34614 34956 45810
56638 67828 78403 89774 91181
4th Prize Rs.200/-
0039 0120 1069 3779 3832 3909 4245
5484 6521 7345
5th Prize Rs.100/-
0517 0667 0972 1565 2250 4409 4749
5438 8073 8086
6th Prize Rs.50/-
0330 1862 3772 5268 6228 7556 9310
0354 1936 3997 5277 6310 7704 9311
0533 2139 4072 5316 6380 7935 9335
0572 2294 4218 5344 6416 8259 9565
0853 2363 4233 5506 6456 8260 9706
0919 2456 4246 5516 6639 8293 9736
1034 2457 4629 5531 6702 8332 9839
1058 2479 4712 5534 6771 8549 9896
1091 2503 4773 5546 6829 8755 9917
1122 2850 4877 5708 6983 8849 9965
1324 3012 4988 5710 7091 8928
1383 3432 5021 5740 7155 8958
1466 3516 5145 5871 7165 8970
1501 3527 5160 5922 7424 8973
1525 3695 5242 6145 7501 9000

# నా ఫోను ట్యాప్..

>> ప్రస్థానంలో రాజకీయంగా కుటుంబపరంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అన్నీ చూస్తున్నాని, ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ప్రజలు ఎలా నిర్ణయిస్తారో చూడాలన్నారు. వైఎస్సార్సీకి సంబంధించి వెంకటగిరి నియోజకవర్గం బలమైనదని, అలాంటి దాంట్లో వైసీపీలో మూడు వర్గాలు తయారయ్యాయన్నారు. గత ఎన్నికల్లో జగన్‌కు భారీ మెజారిటీ ఇచ్చారని, ప్రభుత్వ పనితీరుపై భిన్నాభిప్రాయాలు వస్తున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలకే ఇలా రావడం ప్రభుత్వ తీరుపై అద్ధం పడుతుందని తెలిపారు. గతంలో తెదేపా పాలన, ఇప్పటి వైకాపా పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులను రాజ్యాంగ విధుల నుంచి దూరం చేయడం విచాకరమన్నారు. ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో ఉన్నాయని, మూడో ప్రత్యామ్నాయం లేకుండా పోయిందన్నారు. ప్రాంతీయ పార్టీల వలన ప్రజలకు మేలు జరుగుతుందా లేదా అనే విషయాన్ని మేధావులు, విజ్ఞులు, రాజకీయ విశ్లేషకులు ఆలోచించాలని తెలిపారు. మూడో ప్రత్యామ్నాయం ఉంటే బాగుంటుందన్నారు.

# కదులుతున్న డొంక..

>> చూస్తుండేవారని ప్రచారంలో ఉంది. ఇతనితో పాటు ఇతని కుమారుడు నవీన్‌కుమార్ ముఖ్యమంత్రి కుటుంబంలోని లోటస్ పాండ్ వ్యవహారాలు చూసుకొంటూ ఇటీవల తాడేపల్లెలో ఉంటూ అక్కడ ఈ వ్యవహారాలు, వారి సొంత పనులు, విధులు నిర్వర్తిస్తున్నట్లు సిబిఐ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హత్య జరిగిన రోజు అవినాష్‌రెడ్డి నవీన్‌కుమార్ సిఎంఒ కార్యాలయంలో అత్యంత ముఖ్య వ్యక్తికి ఫోన్ చేసి గంటల పాటు ఏ విషయాలను అక్కడున్న వ్యక్తులతో మాట్లాడి ఉండవచ్చు అన్న కోణంలో సిబిఐ ఆ దిశగా విచారణచేపట్టారు. అంతేగాక శరవేగంగా నవీన్‌కుమార్, సీఎంవో కార్యాలయంలో పనిచేసే వ్యక్తికి విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. వీరిరువురిని విచారిస్తే కేసులో విచారణ మరింత ముందుకు సాగే అవకాశంతో పాటు కేసు ఓ కొలిక్కి వచ్చి తుది దశకు చేరుకుంటుందని సీబీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# ఉద్యోగ సంఘాలకు ఊరట

## తీర్పు వెలువడేదాకా చర్యలొద్దన్న హైకోర్టు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు హైకోర్టులో ఊరట లభించిందివ.రాష్ట్రం ప్రభుత్వం వేతనాలు,పెన్షనుల విడుదల జాప్యం,1వ తారీఖున అవి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ హరిచందన్‌ను ఆశ్రయించిన వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఈ కేసులో తీర్పును రిజర్వుచేసింది.గవర్నర్ ఉద్యోగులు ప్రభుత్వంపై సమస్యలపై ఫిర్యాదు చేయడం రోసా నిబంధనలకు విరుద్ధమని, దీనిపైవివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆ సంఘం నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారించింది.ఈ కేసులులో ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# యూకో బ్యాంకుకు టోకరా

>> బ్యాంక్‌లో నకిలీ బంగారం తనఖా పెట్టి 60 గోల్డ్ లోన్లు రూపేణా రూ.2,45,84,000 లను పొంది బ్యాంక్‌ను మోసం చేసినట్లు గుర్తించామని,ఈ కేసుకు సంబంధించి బ్యాంక్ అధికారుల పాత్రపై కూడా ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కేసు నమోదుకు ముందే అప్రయిజర్ శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకోవడానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేసి,పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిపారు.ప్రజాధనంనకు సంబంధించిన విషయం కావున కేసును త్వరితగతిన చేధించడం కోసం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీనివాస్ నేతృత్వంలో కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మొత్తంగా 30 మంది పేర్లపై 60 దఫాలుగా 8 కేజీల 316 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నట్లుగా గుర్తించామన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన తాడోజు శ్రీనివాసరావుకు సహకరించిన అతని బంధువులు కాకినాడకు చెందిన కొత్తల రాంబాబు,కొండేపూడి కొండరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.వారిని విచారించి కొన్ని వివరాలను రాబట్టడం జరిగిందని,వారిని రిమాండ్ నిమిత్తం సంబంధిత కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ముద్దాయిలను పోలీస్ కస్టడీకి ఇవ్వలసిందిగా గౌరవ కోర్టు వారిని కోరుచూ ఫిటీషన్ ఫైల్ చేయడం జరుగుతుందన్నారు.కోర్టువారి ఆదేశాలు వచ్చిన తర్వాత వారిని పోలీస్ కస్టడీకి తీసుకుని మరింత సమగ్రంగా ధర్యాప్తు చేస్తామన్నారు.ఈ కేసులో బ్యాంక్ అధికారులు, ఇతరుల ప్రమేయంపై కూడా పూర్తి స్థాయి ధర్యాప్తు కొనసాగుతుందన్నారు.ఈ కేసు ధర్యాప్తులో చురుకైన పాత్రవహించిన కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్,ఇతర అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్,కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్‌లు పాల్గొన్నారు.

# 7 శాతం

>> ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి సాధిస్తోందని ఆర్థిక సర్వే తెలిపింది. కరోనా మహమ్మారి సమయంలో స్తంభించిన ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకున్నదని ఆర్థిక సర్వే పేర్కొంది.

## వారం - వర్జ్యం

1-2-2023 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
ఏకాదశి మ.03-23; మృగశిర తె.04-27
వర్జ్యం ఉ.08-41 ల 10-24
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** చిరు వ్యాపారులకు లాభం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. చర్చలు వాయిదా.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**కన్య:** చిరకాల కోరిక తీరుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. కుటుంబంలో మనస్పర్ధలు.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత బాకీలు తీరుస్తారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

01-02Pg3exHMNWJQET:Layout 1 2/1/23 12:20 AM Page 1



## తిరుమలలో డ్రోన్ చిత్రీకరణ మరవకముందే

# మాడవీధుల్లో వాహనం చక్కర్లు !

### ఆగమానికి విరుద్ధమంటున్న భక్తులు

### మాడవీధుల్లోకి వాహనం రాలేదంటున్న టిటిడి




**తిరుమల,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం, పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల కొండపై డ్రోన్ కెమెరా ఆలయపైభాగం చిత్రీకరించిన ఘటన మరచిపోకముందే తాజాగా మంగళవారం మధ్యాహ్నం ఓ కారు ఏకంగా నిషేధిత ఆలయ మాఢవీధుల్లో చక్కర్లు కొట్టడం వివాదాస్పదంగా మారింది. సాధారణంగా వైఖానస ఆగమం ప్రకారం ఆలయ మాఢవీధుల్లో వాహనాలు రావడానికి అనుమతిలేదు. అలాంటిది ఓ కారు ప్రభుత్వ వాహనం ఆపై సిఎంఓ స్టిక్కర్‌తో ఉన్నది ఏకంగా ఆలయ ఉత్తరమాఢవీధిలోకి రావడం ఆందోళన కలిగించింది. ఈవాహనం తిరుమలలోని రాంభగీచా అతిథిగృహాల చెక్‌పోస్టును దాటుకుని ఆలయం సమీపంలోని వాహనమండపం వద్ద నుంచి ఉత్తరమాఢవీధిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంగా పలువురు మీడియాకు తెలపడంతో వెలుగుచూసింది. మాఢవీధుల్లో వాహనాలు తిరిగేందుకు వీలులేదు. పైగా స్వామివారికి సంబంధించిన కైంకర్యాలకోసం నెయ్యిట్యాంకర్ కూడా పుష్కరిణి వద్దకు వస్తుంది. రాంభగీచా అతిథిగృహాల వద్ద చెక్‌పోస్టునుదాటుకున్న భక్తుల వాహనాలు మొదటి పార్కింగ్, ఆ తరువాత విఐపి వాహనాల పార్కింగ్ వరకు అనుమతిఉంటుంది. ఇక్కడకు రెండు తనిఖీ పాయింట్లు ఉన్నాయి. మూడవది వైభవోత్సవ మండపం వద్ద గేట్ ఉంది. ఇక్కడ టిటిడి సెక్యూరిటీ సిబ్బందిఉంటారు. వీరందరినీ కాదని ప్రభుత్వ వాహనం అని, సిఎంఓ అని ఉన్న స్టిక్కర్ కారు ఏకంగా ఉత్తరమాఢవీధిలోకి రావడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఈ సంఘటన టిటిడి భద్రత డొల్లతనాన్ని మరోసారి ప్రస్ఫుటం చేస్తుందనేది విమర్శలు.

**సిఎంఓ స్టిక్కర్ వాహనం మాఢవీధుల్లోకి రాలేదు**

జరిగిన తప్పిదాన్ని, పొరబాటును కప్పిపుచ్చుకునేందుకు టిటిడి వర్గాలు స్పందించాయి. అసలు సిఎంఓ అనే స్టిక్కర్ ఉన్న వాహనం ఆలయ మాడ వీధుల్లోకి ప్రవేశించలేదని, ప్రముఖుల వాహనాలను మాత్రం వాహనమండపం పక్కన ఉన్న సెక్యూరిటీ గేట్‌వద్దకు మాత్రమే అనుమతినిస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని భక్తుల కోసం బ్యాటరీ వాహనాలు తిరుగుతుంటాయి. అంతేతప్ప మాఢవీధుల్లోకి వాహనం రాలేదని టిటిడి వివరణ ఇచ్చింది.



## భక్తులకు అందుబాటులో లడ్డు కౌంటర్లు

### సుపథ మండపం మొత్తం దుకాణాలు: వ్యాపార కేంద్రంగా మారిన ఆలయం

**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపడుతున్న మార్పులు చేర్పులు సంస్కరణలు కొన్ని భక్తులకు అనుకూలంగా ఉండగా ఆలయ దక్షిణ గోపురం ముందు స్థుపద మండపంను వ్యాపార కేంద్రంగా మార్చేసారు. ఇక్కడ విఐపిలు,భక్తులు వెళ్లాలంటే కూడా ఇబ్బంది కరంగా మారింది. అయితే భవిష్యత్తుపై గురి కల్గిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి పరిపాలన, నిత్యాన్న ప్రసాదాల మండపాలు ప్రస్తుతం కన్నప్ప కొండపై నిర్మించిన స్వామి అమ్మవార్ల విగ్రహాల కిందకు మారిస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**భక్తులకు అందుబాటులో లడ్డు కౌంటర్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాలు భక్తులకు అందుబాటులో ఉండటానికి అధికారులు చొరవ చూపుతున్నారు. భక్తుల సమస్యలపై అవగాహన ఉన్న ఇఓ వికె సాగర్‌బాబు కొన్ని సంస్కరణలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా బిక్షాల గాలిగోపురం నుంచి లోపలకువస్తే రంగుల గోపురంముందు సప్త గోకులం వద్ద ప్రసాదాల కౌంటర్ ఉండేది. అయితే ఈ కౌంటర్ భక్తులకు కనబడకుండా ప్రైవేటు దుకాణాలు మూసివేసాయి.

ఈ సమస్యను గుర్తించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఇఓ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించారు. ఇఇ మురళీధర్‌రెడ్డి కొత్త కౌంటర్‌ను భక్తులకు అందుబాటులో ఉండేటట్లు కొత్తగా కౌంటర్‌ను ఏర్పాటు చేసారు.ఈ కౌంటర్ భక్తులు నడిచి వెళ్ళె మార్గంలోనే కనబడుతుంది. ఇక ఇక్కడ లడ్డు,పెద్ద లడ్డు, పులిహోర,జిలేబి అందుబాటులో ఉంటుంది.

**వ్యాపార కేంద్రంగా మారిన స్థుపద మండపం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే విఐపిల కోసం ఏడాది క్రితం వరకు స్థుపద మండపం నుంచి తీసుకెళ్లె వారు. అయితే ఏడాదిగా స్థుపద మండపం వ్యాపార కకేంద్రంగా మారింది. ఇక్కడే ప్రైవేటు దుకాణాలు, ఇక్కడే దేవస్థానం ధూపం, సాంబ్రాణి వత్తుల కౌంటర్లు, పుస్తకాల కౌంటర్లు, స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేసారు. మరో మండపం ముందు నిత్యాన్న ప్రసాదం మండపం ఉంది. ఇక్కడకు స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకునే భక్తులు బయటికి వస్తారు. ఇక్కడే గోశాలలో గోవులకు భక్తులు ఆహారం పెట్టె ఏర్పాటు చేసారు. ఇలా రక రకాల విక్రయశాలలు ఏర్పాటు చేసారు. పాలకులు ఇక్కడ ధార్మికత కన్నా తమ అనుచరులకు ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యంగా దుకాణాలను ఏర్పాటు చేయటంతో భక్తులకుఇబ్బందిగా మారింది. ఇప్పటికే ఉన్న దుకాణాలు కౌంటర్ చాలక కొత్తగా ప్రాధమిక ఆరోగ్య సెంటర్‌ను కూడా ఇక్కడే ఏర్పాటుకు సిద్దం చేస్తున్నారు. గతంలో ఆలయంలో ఆధాత్మిక చింతనతో ఏర్పాట్లు చేసే వారు.కానీ ప్రస్తుతం ఆధ్యాత్మికతకన్నా వ్యాపార కేంద్రంగా మార్చారు.

## 43 లక్షల కుటుంబాలకు

# ఉపాధిహామీ

### రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వివి కిరణ్

**రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకూ 43 లక్షల కుటుంబాలకు 19కోట్ల 36 లక్షల ఉపాధిహామీ పని దినాలను కల్పించి రూ.7వేల కోట్లు వేతనాలను వేతనదారులకు అందించడం జరిగిందని రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి పంచాయతీలో చిన్నయ్య పాలెం..దోనెలపాలెం రహదారికి ఇరుప్రక్కల నాటిన వనాలను పరిశీలిఇంచారు. రేవటిపాలెంలో ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి పరిశీలించారు. జెడ్డంగి గ్రామంలో జీడిమామిడి వనాలు వద్ద జరిగిన కందక పనులు చూసారు.రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో అన్ని పంచాయతీలకు చెందిన ఏడు రిజిష్టర్లు, జాబ్‌కార్డులను తనిఖీలు చేసారు. రాజవొమ్మంగిల్లో సం. జరిగిన ఉపాధి హామీ పనులు, చిన్నయ్యపాలెం.. దోనెలపాలెం గ్రామాల మధ్య సిసి రహదారికి ఇర్పుక్కల ఎవిన్యూప్లాంటేషన్‌ను తనిఖీ చేసారు. అనంతరం కిరణ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను ఏడాదికి ఒకేసారి మంజూరు చేయడం లేదన్నారు. ఉపాధిహామీ పనుల ప్రాంతాల నుండి ప్రతీ రోజూ రెండుసార్లు మస్తర్లు ఆన్‌లైన్‌లో వేయడంలో జరుగుతున్న శాంకేతిక సమస్య వలన వేతనాలు ఆగిపోయే పరిస్థితి జరుగుతుందని అడుగగా వాస్తవమే కాని ఆప్రాంతాల్లో పనిచేసే సిగ్నల్ కంపెనీల్లోకి మార్చే పద్ధతిని ఆలోచించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి హామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్, రాష్ట్ర ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కె.సుధీర్, యంపిడిఓ కోసు బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో చెట్టుపై నుంచి పడి

# గార్డెనర్ మృతి

**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల కొండపై పచ్చనిమామిడి ఆకులతో అలంకరించేందుకు అవసరమైనమామిడి ఆకులకోసం చెట్టు ఎక్కిన ఓ గార్డెనర్ ప్రమాదవశాత్తు క్రిందపడి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. టిటిడి తిరుమలలో గార్డెనర్‌గా వెంకటేశులు విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం అతను విధినిర్వహణలో గార్డెన్‌లోని మామిడిచెట్లు ఎక్కి మామిడి ఆకులు కోస్తుండగా ప్రమాదవశాత్తు పట్టుతప్పి క్రింద పడ్డాడు. వెంటనే అతను ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని తిరుమల అశ్వనీకి తరలించారు.

# సిఎం జగన్ విశాఖ రాజధాని ప్రకటన వెనుక అనేక కారణాలు

### వివేకా హత్య కేసులో సిబిఐ వేగం పెంచడంతో ఉన్నపళంగా సిఎం ప్రకటన

### అవినాష్‌రెడ్డి సెల్‌ఫోన్లో ఎవరెవరితో మాట్లాడారో అనే అంశం కీలకం

### ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్



**అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నఫలంగా విశాఖే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ చేసిన ప్రకటన వెనకాల అనేక రాజకీయ కారణాలు కనబడుతున్నాయని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజధాని ప్రకటనకు ఈరోజు, ఈ సమయం ఎంచుకోవడానికి ప్రధాన కారణం సుప్రీం కోర్టు ఒక వైపు హైదరాబాద్‌లో వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ చేపట్టాలని మార్చడం, సీబీఐ శరవేగంగా కదలడం, సీబీఐ అధికారులు కడపకు రావడం, అవినాష్‌రెడ్డి విచారణ ప్రారంభించడం, ఆయన హత్య జరిగిన రోజు ఎవరెవరితో సెల్‌ఫోన్‌లో మాట్లాడారు అన్న విషయమై ఆరా తీయడమేనన్నారు. అవినాష్‌రెడ్డి కాల్‌డేటా వివరాలు కీలకంగా మారడం, ఇవన్నీ వెలుగులోకి వస్తే తమ పునాదులు కదులుతాయన్న ఆలోచనతోటి వెలుగులోకి రాకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రకటన చేశారన్నారు. ఈ ప్రకటన చేయడానికిగల కారణాలను ఒకసారి వెనక్కువెళ్లి చూస్తే ఎపి హైకోర్టు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని స్పష్టమైన తీర్పునిచ్చిందన్నారు. దీనిపై రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళితే అది పెండింగ్‌లోనే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉందని ఇదికచ్చితంగా కోర్టుదిక్కరణగానే భావించాల్సి ఉంటుందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# తారకరత్నకు డయాలసిస్

### త్వరగా కోలుకోవాలని చిరంజీవి ట్వీట్

**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త :** సినీనటుడు నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురై బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే. మంగళవారం తారకరత్నకు క్రియోటోన్లు లెవెల్స్ అధికమైన నేపథ్యంలో డయాలసిస్ చికిత్సను నిర్వహించినట్లు తెలిసింది. తారకరత్న ఐసియులో వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారు. కాగా సిటి స్కాన్ రిపోర్టు వివరాలకు ఇంకా నారాయణ హృదయాలయ వైద్యులు వెల్లడించలేదు. నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్ వైద్య బృందం ఎప్పటికప్పుడు తారకరత్నకు వైద్యసేవలు అందిస్తున్నారు. మంగళవారం సాయంత్రంవరకు వైద్యులు ఎలాంటి హెల్త్ బులెటిన్ విడుదల చేయలేదు. తారకరత్న భార్య అలేఖ్యరెడ్డి ఆస్పత్రిలోనే ఉంటూ తారకరత్న ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారు. కాగా సినీ నటుడు తారతరత్న త్వరగా కోలుకోవాలని మెగా స్టార్ చిరంజీవి ట్వీట్‌చేశారు. తారకరత్న త్వరగా కోలుకుంటున్నారనే మాట తనకు ఎంతో ఉపశమనాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## అమ్మాభగవాన్ దర్శనం కోసం

# బారులు తీరిన భక్తులు

### ఏకం ఆలయంలో అమ్మాభగవాన్ దర్శనం



**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సుమారు 40 కిలో మీటర్ల దూరంలో తమిళనాడు సరిహద్దుల్లో నిర్మించిన పాలరాతి ప్యాలెస్ ఏకం మంగళవారం దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో బారులు తీరారు. వారం రోజులుగా ఉత్తర భారత దేశంలోని న్యూఢిల్లీ,కాశి నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. రోజుకు సుమారు 500 బస్సుల్లో అమ్మాభగవాన్ భక్తులు వచ్చారు. మంగళవారం తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు, విఐపిలు తండోపతండాలుగా కదలి వచ్చారు.

**శ్రీకాళహస్తిలో కిటకిట . . .**

అమ్మాభగవాన్ దర్శనం కోసం వస్తున్న భక్తులు మొదటి రోజు రాత్రే శ్రీకాళహస్తికి చేరుకుంటున్నారు. ఇక్కడ నుంచి కొందరు భక్తులు తాము వచ్చిన బస్సుల్లోనే ఏకం ఆలయానికి చేరుకుంటున్నారు. రైళ్లు, బస్సుల్లో వచ్చిన భక్తులు శ్రీకాళహస్తి నుంచి ఆటోల్లో వెళుతున్నారు. వారం రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులతో కిట కిట లాడుతుంది.

అంతేకాక వ్యాపారాలు జోరందుకున్నాయి. ఉదయం సూర్యోదయానికి ముందే శ్రీకాళహస్తిలో భక్తుల కోలా హలం చోటు చేసుకుంది. దాంతో ఆటోల డ్రైవర్లకు భలే మంచి బేరం అన్నట్లు మారింది ఒక్కొక్క ఆటోలో పది మంది చొప్పున వెయ్యి రూపాయలు డ్రాపింగ్‌కు తీసుకుంటున్నారు. అయితే రోడ్లు బాగా లేనందువల్ల ప్రయాణం దుర్లభంగా మారింది. ఇక ఆర్‌టిసి శ్రీకాళహస్తి, సత్యవేడు డిపోల నిర్వాహకులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు.

# తిరుమలకు విద్యుత్ బస్సులొచ్చాయ్!



## ప్రత్యేక బస్‌స్టేషన్ ఏదీ?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం కొండల్లోని ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీజల్‌తో నడిచే ఆర్టీసి బస్సుల స్థానంలో విద్యుత్‌తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ ప్రవేశపెట్టింది. మూడునెలల క్రిందట నూతనంగా విద్యుత్‌తో నడిచే సామర్థ్యం కలిగిన పది బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బస్సుల్లో ప్రయాణం సుఖవంతంగా,సాఫీగా ఉండటంతో భక్తులు కూడా రోజువారీగా తిరుపతి-తిరుమల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. తొలిదశలో తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసిబస్టాండ్ మీదుగా తిరుమల రాంభగీచా బస్టాండ్, ప్రధాన బాలాజీ బస్టాండు వరకు నడుపుతున్నారు. ఈ బస్సులను పార్కుచేయడానికి ప్రత్యేకంగా బస్‌స్టేషన్ లేకపోవడంతో డీజిల్‌తో నడిచే బస్సులతో ముందువెనుక ఆపుతున్నారు. దీనివల్ల సాధారణ బస్సుల మధ్య ఎలక్ట్రిక్‌తో నడిచే బస్సులు ముందుకు వెళ్లే అవకాశం లేకపోతోంది. భక్తుల నుంచి స్పందన లభిస్తుండటంతో రెండవదశలో తిరుపతి,తిరుమల డిపోలకు మరో 10బస్సులు రానున్నాయి. అయితే ఈ బస్సులకు ఛార్జింగ్ పాయింట్లు ప్రస్తుతం అలిపిరి డిపోలోనే సౌకర్యంఉంది. తిరుమలకొండపై విద్యుత్ బస్సుల కోసం ప్రత్యేకంగా బస్‌స్టేషన్ సిద్దం చేసేందుకు టిటిడి యాజమాన్యం కూడా తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం గత ఏడాది ఏప్రిల్‌లో కేటాయించింది. ఈ స్థలంలో సువిశాల బస్‌స్టేషన్‌తో బాటు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు కావలసి ఉంది. ఇప్పటివరకు ఆ దిశగా ఆర్టీసి యాజమాన్యం అభివృద్ధి పనులకు అడుగులు వేయలేదు. గతనెలలో ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు తిరుమల పర్యటనకు విచ్చేశారు. విద్యుత్ బస్సుల ప్రయాణం, అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలకు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు మౌళిక వసతులు కల్పించడం ముఖ్యమని ఆర్టీసి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. తిరుమల తిరుపతి మధ్య విద్యుత్ బస్సులు మరిన్ని వచ్చేస్తున్నా బస్‌స్టేషన్ ఎప్పటికనే వాదనలు ఆర్టీసిలో వినిపిస్తున్నాయి. త్వరలోనే టిటిడి కూడా తిరుమలలో భక్తుల సౌలభ్యం కోసం కొండపై ఉచితంగా నడుపుతున్న ఉచిత బస్సులు(ధర్మరథాలు)కూడా విద్యుత్‌తో నడిచే బస్సులు తీసుకువచ్చే దిశగా అడుగులేస్తోంది. ఇందుకు దాత కూడా ముందుకు వచ్చి, ధర్మరథాలు 10బస్సులు ఎలక్ట్రిక్‌తో నడిచేవి విరాళంగాఅందించేందుకు ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో తిరుమలలో పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలు మాత్రమే తిరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## మహార్షుల అడుగుజాడల్లో నడవాలి

## మెట్లోత్సవంలో సుగుణేంద్రతీర్థస్వామి



**తిరుమల, జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** మహర్షులు సూచించిన మార్గంలో భజనమండళ్ళ సభ్యులు నడిచి శ్రీవారి వైభవాన్ని, ధర్మప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని ఉడిపి పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి ఉద్ఘాటించారు. బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటివారు తిరుమల కొండను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆదేవదేవుని కృపకు పాత్రులు కావాలనే తలంపుతో టిటిడి మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం మంగళవారం వేకువజామున అలిపిరి పాదాలమండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తిరుమలకు చేరుకున్నారు.

మెట్లపూజ చేస్తూ భజనమండళ్ళ కళాకారులు తిరుమలకు రావడంతో గోవింద నామంతో తిరుమల మారుమోగింది. డిపిపి ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య,ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి 3,500మంది కళాకారులు తిరుమల గిరులను అధిరోహించారు.

# కుప్పం మున్సిపల్ సమావేశంలో రచ్చ..రచ్చ

### చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సమక్షంలోనే రిజిస్టర్ చించేసిన కౌన్సిలర్ మునిరాజు

### వైఎస్సార్సీ కౌన్సిలర్లే ప్రతిపక్ష సభ్యుల పాత్ర.. షోకాజ్ నోటీసులు!




**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త :** కుప్పం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం రచ్చరచ్చగా సాగింది. అయితే ఇక్కడ రచ్చ జరిగింది అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల మధ్య కాదు. ఏకంగా అధికార పార్టీ కౌన్సిలర్లే ప్రతిపక్ష పాత్ర పోషించారు. ఓ కౌన్సిలర్ ఏకంగా సమావేశపు హాజరు రిజిస్టర్‌ను సాక్షాత్తూ చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్ సమక్షంలోనే చించేసి గందరగోళం సృష్టించారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం కుప్పం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశానికి చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి, బిల్లుల చెల్లింపులకు సంబంధించి అజెండా రూపొందించారు. కాగా గత అనుభవాల దృష్ట్యా పాత్రికేయులను సమావేశంలోకి అనుమతించలేదు. ఇదిలా ఉండగా సమావేశం ఆరంభంలోనే కొంతమంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పనులు జరగడం లేదని సమావేశంలో ప్రస్తావించిన సమస్యలకు పరిష్కారం లభించడం లేదని కమీషనర్ రవిరెడ్డిని ప్రశ్నించారని సమాచారం. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కేటాయించిన 66 కోట్లతో పలు వార్డుల్లో పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం వైఎస్సార్సీ సభ్యులు మున్సిపాలిటీకి వచ్చే జనరల్ ఫండ్ (సాధారణ పన్నుల రుసుం) వ్యవహారంగా కమీషనర్ రవిరెడ్డితో వాగ్వివాదంకు దిగారని సమాచారం.

ఏడాది కాలం పూర్తయినా తమ వార్డుల్లో పనులు జరగడం లేదని అధికార వైఎస్సార్సీ సభ్యులే సమావేశంలో పేర్కొన్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూడా దీనిపై స్పందించాలని కొంతమంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు సమావేశంలో వారిని కోరినట్లు సమాచారం. అయితే తమ వార్డుల్లో తమకు అభివృద్ధి పనులు జరగాలని వారు పేర్కొన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో వైఎస్సార్సీకి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ మునిరాజు సమావేశపు హాజరు రిజిస్టర్‌ను చించి కిందపడేసినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఇలా ప్రవర్తించడం సబబు కాదని పేర్కొన్నారు. దీంతో మున్సిపల్ సమావేశం గందరగోళంగా మారింది. ఇదిలా ఉండగా సమావేశంలో రిజిస్టరు చించేసిన కౌన్సిలర్ మునిరాజుకు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

కాగా రెండు రోజుల క్రితమై అధికార పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారని సమాచారం. ఏది ఏమైనా కుప్పం మున్సిపల్ సమావేశంలో మరోసారి అధికారపార్టీలోని వర్గవిబేధాలు బహిర్గతం కావడం గమనార్హం. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మునిస్వామి, హాఫీజ్ పాల్గొన్నారు.

1-2Pg4 :Layout 1 2/1/23 12:22 AM Page 1



వార్త

*తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్నా దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.*

-చాణక్యుడు

# ఆరాటమే కానీ పోరాటమేది?

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతనుపట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలని పాలకులుసహా అందరూ అందరికి తెలిసిందే. ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగాతెలుసు. కానీ ఈ రక్కసినిపూర్తిగా పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా ఈపిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఇది తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంతోసహా ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈ యేడాది జనవరి నుంచి తెలుగురాష్ట్రాలలో క్వింటాళ్ల కొద్దీగంజాయి పట్టుబడింది. వందలాది ఎకరాల్లో సాగుచేస్తున్న విషయం కూడా వెలుగులోకి వచ్చింది. మరొకపక్క నగరాల శివార్లలో మత్తుపదార్థాల తయారీకి కర్మాగారాలు ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తు తయారీ వ్యాపారం ఇప్పటికిప్పుడు ఆరంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం ఎనిమిది వందల టన్నులకు మించిపోయిందని, మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక (వరల్డ్ డ్రగ్ రిపోర్టు) వెల్లడించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కాకేంద్రాలు, మరికొన్ని వ్యాయామ శాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన దుష్టసంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. మరొకపక్క దేశ వ్యాప్తంగా అధికారులను ఎంతో మందిని అరెస్టు చేశారు. మరెందరినో జైళ్లకుపంపారు. అయినా ఇది ఏమాత్రం ఆగడం లేదు. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ వంటి మాదకద్రవ్యాలు అంచనాకు అందని విధంగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. గతంలో హైదరాబాద్‌లో కూడా పెద్దఎత్తున ఈ రాకెట్ బయటపడింది. ఎవరెవరు వినియోగిస్తున్నారు? మరెవరు సరఫరా చేస్తున్నారు? తదితర విషయాలు కూడా పోలీసులకు అందింది. ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలి పెట్టేది లేదని అప్పటి పాలకులు పెద్దపెద్ద ప్రకటనలే చేశారు. అప్పట్లో చాలామంది రాజకీయనాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగు చూడలేదనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు నైజీరియన్లు పట్టుబడుతున్నారు. కేసులను నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి అదేవ్యాపారంలో మునిగి తేలుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా ఆ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ మళ్లీపట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. పట్టుబడిన కేసుల్లో పదిశాతం మంది కూడా శిక్షలు పడకపోవడం ఈ వ్యాపారానికి ఊతమిస్తున్నాయి. ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న లోపాలకారణంగానే శిక్షలనుంచి తప్పించుకుంటున్నారనే ఆరోపణలుఉన్నాయి. ఫలితంగా ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారు. గత నెలలో హైదరాబాద్ పోలీసులకు చాక్లెట్లలో మత్తుమందు కలిపి అమ్ముతున్న ముఠా పట్టుబడింది. ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడానికి రకరకాల కారణాలున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లో పకడ్బందీగా చర్యలుచేపట్టి నిరోధించినా పొరుగురాష్ట్రాల నుంచి ఆ మాటకొస్తే ఇతర దేశాల నుంచి తరలివచ్చే అవకాశాలున్నాయి. రకరకాల మార్గాల్లో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో రూపాలతో నిర్దిష్టప్రదేశాలకు చేరవేస్తున్నారు. వినియోగదారులకు అందిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. సిగరెట్లలో కూడా ఏకంగా మత్తుపదార్థాలు నింపి అమ్మే కార్యక్రమం నిరాటంకంగానే జరుగుతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో రేవ్‌పార్టీలో పట్టుబడిన యువతీయువకుల్లో కొందరు ఈ మత్తులో జోగుతున్నట్లు వెలుగుచూసింది. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గంజాయిసాగు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని ప్రయోగశాలల్లో నిషేధ మాదకద్రవ్యాల తయారీ గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు చెప్తున్నారు. ముఖ్యంగా అంతర్‌రాష్ట్ర ముఠాలు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడులతో మత్తుపదార్థాలను సరిహద్దులు దాటిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందనే విషయం పోలీసులనిఘాలో వెలుగుచూసింది. ఈవ్యాపారాన్ని, వాడకాన్ని ఏ రూపంలో ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. పాలకులు ఆ కోణంలో అడుగులు వేస్తున్నా మాటల్లో ఉన్న ఆరాటం మత్తుపై పోరాటంలో కన్పించడం లేదు.

# ఉత్తరాంధ్రపై వివక్ష ఇంకెన్నాళ్లు?

***రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయి స్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభి వృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి.***



కొణతాల రామకృష్ణ

పోరాటాల పోరుగడ్డగా ఉత్తరాంధ్రకు పేరుంది. నక్సలైట్ ఉద్యమం కూడా ఈ ప్రాంతం నుండే ప్రారంభమైంది. కానీ ఆపోరాటాలకు ఫలితంగా ఇంతవరకూ సంపూర్ణ న్యాయమైతే జరగలేదు. వి.వి.గిరి, ఆచార్య ఎన్జీ రంగా, గౌతు లచ్చన్న, పివిజి రాజు, తెన్నేటి విశ్వనాథం, ఎన్టీరామారావు లాంటి ఉద్దండులను చట్టసభలకు పంపిన చరిత్ర ఉత్తరాంధ్రది. కానీ కనీసం ఇక్కడి ఉద్దానంలో కిడ్నీసమస్యల్ని పరిష్కరించుకోలేని నిస్సహాయత కూడా ఈ నేలదే. ఉత్తరాంధ్రలో ఏ పార్టీగెలిస్తే, రాష్ట్రంలోఅదే పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం రాజకీయాల్లో ఉంది. కానీ దశాబ్దాలుగా ఇక్కడ గెలిచి అధికారం దక్కించుకున్న పార్టీలన్నీ ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నాయి. ఉత్తరాంధ్ర సముద్ర తీరం, ప్రకృతి వరం, సహజవనరులకు ఆలవాలం! ఇక్కడ వెలసిన కార్పొరేట్ కంపెనీలు వాటికి భూములు దోచిపెట్టిన నాయకులు దర్జాగా జీవిస్తుంటారు. కానీ ఈ మట్టిలో పుట్టిన సగటు ఉత్తరాంధ్ర బిడ్డ జీవితంలో ఏమార్పు ఉండదు. ఇక్కడ పేరుకు అతిపెద్ద సముద్రతీరం ఉంటుంది. కానీ, సముద్రంలో పొట్టపోసుకునే మత్స్యకారుల జీవితాల్లో వెలుగుండదు. ఇక్కడ సారవంతమైన భూమి ఉంటుంది. ఈ భూమికి సాగునీరు అందించగల 16 జీవనదులు పారుతుంటాయి. కానీ 16లక్షల ఎకరాలకు యేటా రెండు పంటలుపండే సాగునీటి సౌకర్యమే ఉండదు. ఉత్తరాంధ్రలో ఉన్నవేల కోట్ల రూపాయలవిలువైన ఆస్తులను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి మొత్తంరాష్ట్రాన్నే పోషించగలరు. కానీ ఈ ప్రాంతప్రజలు మాత్రం చదువుకోసం, ఉపాధి కోసం వలస బాటపడుతుంటారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధిలేమికి, అన్యాయానికి ప్రధాన కారణం ఈ ప్రాంతం నుండి స్థానికేతరులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం. వారు ప్రతీఅంశంలో పెత్తనం చేయడం. ఉత్తరాంధ్ర ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ పొలికేకల మధ్య తన ఆత్మఘోష వినిపించడంలోనూ వెనుకబడిపోయింది. ఎన్నోఏళ్లుగా నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో జరుగుతున్న అన్యాయం, ఉత్తరాంధ్ర బిడ్డలకే అర్థమయ్యే బాధ. మన ప్రాంతం పట్ల సాగుతున్న పక్షపాత పాలన, వనరుల విధ్వంసం, అభివృద్ధిరాహిత్యాన్ని అడ్డుకోవడానికి కనీసం ఒక్క అడుగు ముందుకెయ్యాల్సిన బాధ్యత ఉత్తరాంధ్ర బిడ్డలుగా అందరిపైనాఉంది. ముఖ్యంగా యువతరంపై ఈ బాధ్యత ఉంది. బహుదా, మహేంద్ర తనయ, వంశధార, నాగావళి, పెద్దగెడ్డ, కందివలసగెడ్డ, చంపావతి, జంఝావతి, సీలేరు, శబరి, గోస్తని, నర్వ గెడ్డ, శారత, వరాహ, తాండవ వంటి జీవనదులు ప్రవహించే అరుదైన ప్రాంతం ఉత్తరాంధ్ర. కానీ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం కేవలం 46.3శాతం గ్రామీణులకే తాగునీటి సౌకర్యం ఉంది. ఇది జాతీయ సగటు 68.8 శాతానికి చాలా దూరంలో ఉండటం ఈ ప్రాంతపు దౌర్భాగ్యం. సముద్ర తీరాన్ని కాలుష్యకారక పరిశ్రమలతో కలుషితం చేస్తున్నారు. కలుషిత నీరు తాగలేక, తమసొంత గ్రామాల నుంచి తరలించాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద నది అయిన వంశధారపైరెండో దశ నిర్మాణం ఇంతవరకూ పూర్తి చేయలేదు. ఇక సాగునీటి విషయంలో ఎవరిఊహకు అందనంతగా ఈ ప్రాంతం వెనుకబడిఉంది. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం కావాలంటే 207 టిఎంసిల సాగునీరు అవసరమవుతుంది. ఈ నీటికిఅక్కడి నదుల కింద ప్రాజెక్టుల్ని ప్రణాళిక ప్రకారం పూర్తిచేస్తే కల సాకారమవ్వడం అసాధ్యమేంకాదు. కానీ పెండింగ్ ప్రాజెక్టులవల్ల ఉత్తరాంధ్రకు 100 టిఎంసిల నీళ్లే అందుతున్నాయి. దీంతో 30లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండే అవకాశం ఉన్నా ఉపయోగించుకోలేకపోతున్నాం. ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు, 1200గ్రామాలకు తాగునీరు కల్పించే ఉత్తరాంధ్ర సుజల ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఉత్తరాంధ్ర రిజర్వు ఫారెస్టులో బాక్సైట్, లాటరైట్ తవ్వుకొని తీసుకెళ్లడం చేతనవుతుంది. కానీ ఉత్తరాంధ్ర ప్రజల కడుపు నింపడం మాత్రం ప్రభుత్వాలకు చేతకావడం లేదు. ఇక్కడి నుంచి వచ్చే ఆదాయాన్ని తరలించుకుపోవడానికి రకరకాల




మాస్టర్ ప్లాన్స్ వేయడం ప్రభుత్వాలు తెలుసు కానీ, దానిలో న్యాయంగా రావాల్సిన నిధులను తిరిగి ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయడానికి మాత్రం చెయ్యిరాదు. శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరం ఉంది. అపారమైన మత్స్య సంపద ఉత్పత్తి అయ్యే భావనపాడు దగ్గర ఫిషింగ్‌హార్బర్ నిర్మించమని మత్స్యకారులు వేడుకుంటున్నారు. వారి గోడు పట్టించుకోకుండా ప్రభుత్వాలు మత్స్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో మత్స్యకారులు విధిలేక గుజరాత్ వలసపోతున్నారు. రోడ్లు, రవాణా కమ్యూనికేషన్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పెద్ద పరిశ్రమలేమీ ఉత్తరాంధ్రకు రావడం లేదు. ఇక్కడున్న కొన్నిపరిశ్రమలు కూడా చిన్నవి కావడంతో ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయి. రాష్ట్ర విభజన ద్వారా హక్కుగా రావాల్సిన ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అందలేదు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకలవాంఛ విశాఖ డివిజన్‌తో కూడిన రైల్వేజోన్ ఏర్పాటుతోపాటు, విశాఖ రైల్వే స్టేషన్‌కు అనుబంధంగా ఎన్ఎడి జంక్షన్ బిహెచ్‌పివి మధ్యశాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మాణం చేసి ఉత్తరాంధ్ర ప్రజల చిరకల వాంఛను తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. పదేళ్లయినా విద్యాసంస్థలు నిర్మాణం పూర్తికాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, వారు చేయాల్సిన పనులపై నిలదీయడంలో ఈ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఘోరంగా విఫలమయ్యారు. విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు' అని ప్రాణత్యాగాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి., విశాఖస్టీల్ ప్లాంట్‌నుప్రభుత్వరంగంలోనే నడపడంతోపాటు క్యాపిటివ్‌మైన్స్ కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. డిసిఐ, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని ఉపసంహరించే విధంగా చర్యలు చేపట్టాలి. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలి. ఆదివాసుల అభివృద్ధికోసం 2012లో వంద మంది ఎమ్మెల్యేలతో కూడిన సమావేశం తీర్మానించిన అరకులోయ డిక్లరేషన్ అమలు చేయాలి. ఆదివాసుల భూముల్ని తిరిగి వారికి అప్పగించి, వారి అస్తిత్వాన్ని కాపాడాలి. ప్రస్తుతం ఏజెన్సీప్రాంతాల్లో మైనింగ్ విచ్చలవిడిగా జరుగుతుంది. కోట్లరూపాయల ప్రజాధనాన్ని మైనింగ్ మాఫియా దోచుకుంటుంది. లాటరైట్ పేరిట బాక్సైట్ తవ్వకాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి, గిరిజనుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యక్రమాలు ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. ఉత్తరాంధ్ర మరో భోపాల్‌గా మారకుండా రక్షించాలి. విద్యావైద్యసదుపాయాల విషయాల్లోనూ ఉత్తరాంధ్ర ఎంతగానో వెనుకబడిఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర అక్షరాస్యత 67.5శాతం. ఇది జాతీయ సగటు 74.04శాతంకంటే తక్కువ. ప్రాథమి, ఉన్నత విద్యస్థాయిలో 42 శాతం మంది ఈ ప్రాంతంలో డ్రాపౌట్ అవుతున్నారు. చదువుకోవాలంటే కూడా ఇక్కడివారు వలసపోవాల్సిన పరిస్థితులు ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఈ ప్రాంతంలోనే ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 90శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లోనే ఇలాంటి పరిస్థితి ఉందంటే ఇక ఇక్కడ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యాబోధన ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం ఉత్తరాంధ్రలో 8.9 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారు. ఇది కూడా జాతీయ సగటు 6.1శాతం కంటే చాలా ఎక్కువ. ఉత్తరాంధ్రలో 29.3శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్నారు. ఇది జాతీయసగటు 25.7 శాతంతో పోలిస్తే అధికమే. ఉత్తరాంధ్ర అభివృద్ధిచెందాలంటే కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ వెంటనే ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం భిక్షవేసినట్టు సంవత్సరానికి 50 కోట్లు చొప్పున కేటాయించింది. ఈ నిధులుకూడా వారుమంజూరు చేయడంలేదు. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యం. రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయిస్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి. ఈ సంవత్సరం జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతం అభివృద్ధి ఎంత ఖర్చు చేశారు, ఎంత కేటాయించారు తదితర అంశాలపై ఒక శ్వేతపత్రాన్ని ప్రభుత్వం విడుదల చేసి దీనిపైన సమగ్రమైన చర్చ అసెంబ్లీలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. పార్టీలకు అతీతంగా సమిష్టి కృషి చేస్తేనే ఈ లక్ష్యసాధనకు ఒకదారి ఏర్పడి ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది. ●


(రచయిత: మాజీ పార్లమెంట్‌సభ్యులు)

> భాష ఎలక్ట్రిక్ బల్బ్‌లోని ఫిలమెంట్‌లాగా ప్రజ్వలిస్తుంది. కానీ మౌనం తీగలో ప్రవహించే విద్యుత్ ప్రవాహం వంటిది.



రమణమహర్షి

> కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైంది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

# ప్రజావాక్కు



### మనుషులలో మార్పు రావాలి

మనసును నిర్మలంగా ఉంచుకోవడం, వీలయినంత వరకూ ఇతరులలో మంచిని చూడటం, శక్తి మేరకు ఇతరులకు సహాయం చేయడం, ఎదుటివారిని నొప్పించకుండా నడుచుకోవడం మంచి వ్యక్తుల ముఖ్య లక్షణాలు. కాని, నేడు సమాజంలో మనుషుల మధ్యఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అనుబంధాలు మచ్చుకైనా కనపడటంలేదు. బతకడానికి తిండి, బట్టఎంత అవసరమో మనసు సంతోషంగాఉండాలంటే పరస్పర పలకరింపులు అంత అవసరం. ఇరుగుపొరుగుల రాకపోకలు, స్నేహితుల మధ్య బంధాలుకల్మషరహితంగా అంతులేని ఆనందాన్ని కలిగిస్తాయి. మనుషుల మధ్యమాటలు ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని కలిగిస్తాయి. ప్రస్తుతం ఎవరిపనుల్లో వాళ్లు బిజీఅయిపోయి ఇంటా, బయటా పలకరింపులు కరవయ్యాయి. ఎదురుపడితే ఎవరు ముందు మాట్లాడాలి? అనే అహంకారం సమాజానికి మంచిది కాదు. జీవితం శిధిలాయాల్లో గబ్బిలంలా కాకుండా ఉదయించే సూర్యుడిలా బయటపడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మౌలిక వసతులు కల్పించాలి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన జరగాలి. నేటికీ చాలా వరకు గ్రామాలకు సరైనరోడ్ల మార్గం లేక, మట్టిరోడ్లు దర్శనం ఇస్తున్నాయి. కొన్నిగ్రామాలకు బి.టి రోడ్లు ఉన్నప్పటికీ, కొన్ని బిటి రోడ్లు వర్షాకాలంలో పడిన వర్షాలకు ధ్వంసం కావడం జరిగినది. అలాంటి బిటి రోడ్లను మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉంది. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను కూడా బాగు చేయాలి. దేశానికి వెన్నుముక అయిన గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాల్సిన అవశ్యకతఉంది. అందుకు తగ్గట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సంక్షేమ బడ్జెట్ రావాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి 2023-34 వార్షిక బడ్జెట్ రూపకల్పనలో ఎస్సీ, ఎస్టీ బిసి మహిళ వికలాంగులు కూలీలు నిరుద్యోగులు పేదరిక నిర్మూలన వంటి అంశాలపై ఎక్కువ దృష్టిసాధించి బడ్జెట్ రూపకల్పన ఉండాలి. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన పురాతనమైన సంక్షేమ పథకాలను కొన్నింటిని రద్దు చేసి వాటి స్థానంలో నూతన సంక్షేమపథకాలను ప్రవేశపెట్టాలి. ఉపాధికల్పన, గృహ నిర్మాణం, వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### మితిమీరుతున్న పోలీసుల జులుం!

రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల దురుసు ప్రవర్తన మితిమీరిపోవడం సామాన్యులు తట్టుకోలేక ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న దుర్ఘటనలు పత్రికల్లోవస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లోబాధ్యులైన పోలీసులపై గట్టి చర్యలు తీసుకోకుండా తూతూమంత్రంగా విచారణ జరిపించి చేతులు దులుపుకోవడం పరిపాటి అయింది. చాలాసందర్భాల్లో అధికార పార్టీ నేతల ఒత్తిడి కూడా కారణంగా చెబుతున్నారు. పోలీసులు ప్రజల మానవ, ప్రజాస్వామ్యహక్కులను గౌరవించాలి, కాపాడాలి. రానున్న కాలంలో వచ్చేప్రభుత్వం తిరిగివిచారణ జరిపిస్తే పోలీసులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గక చట్టపరంగా విధులు నిర్వహించాలి. సామాన్యులుపోలీసుస్టేషన్‌కు రావాలంటేనేభయపడేదుస్థితి పోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పొత్తుల విషయంలో రోజుకో మాట!

రాష్ట్రరాజకీయాల ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేస్తానంటున్న జనసేనాని పొత్తులవిషయంలో రోజుకొక విధంగా మాట మారుస్తున్నారు. వైసిపిను ఓడించడం కోసం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూస్తానంటున్న ఆయన మొదటి నుండి బిజెపితో పొత్తు ఉంటుందన్నారు. తర్వాత రెండు పర్యాయాలు ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట టిడిపితో దోస్తీ అన్నారు. మోడీ విశాఖ పర్యటన తర్వాత బిజెపితోనే ఉంటామంటున్నారు. తాజాగా ఎవ్వరితో పొత్తుఅనేవిషయంలో ఇంకా తేల్చుకోలేదని, ఎన్నికల షెడ్యూల్ తర్వాతేపొత్తు విషయంలో ఆలోచిస్తామన్నారు. నీరు, నిప్పులా ఉన్న బిజెపి, టిడిపిల దగ్గర చేసే ప్రయత్నాలు మరొకవంక చేస్తున్నారు. పూటకొక విధానం, రోజుకొక ప్రకటనలతో ప్రజలనే కాక సొంత పార్టీకేడర్‌ను కూడా గందర గోళంలోకి ఆయన నెట్టేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నేతలకు మాట మీద నియంత్రణ, నిలకడ ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్య పరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి.

-ఎస్.రామారావు, నెల్లూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భాషా పండితులతో వెట్టిచాకిరి!

యాడవరం చంద్రకాంత్ గౌడ్

ద్వితీయ శ్రేణి భాషా పండితులుగా నియామకమైనటువంటి వారు ఎలాంటి పదోన్నతులు పొందకుండా అలానే విరమణ చేస్తున్నారు. అదే ఎస్జిటి ఉద్యోగం పొందిన వారు అతి తొందరలోనే స్కూల్ అసిస్టెంట్‌గా, ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్లు పొంది పదవీ విరమణ చేస్తున్నారు. ఈ విధంగా సమానమైన కేడర్‌కు రెండు రకాల రూల్స్ ఉండడం భాషా పండితులకు శాపమైంది. ఇది పండితులు అవమానకరంగా భావించి, పండితులకు వెంటనే స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరణ చేయాలని దశలవారీగా ఉద్యమాలు చేసింది. డిగ్రీ స్థాయిలో తెలుగును ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఒక ఏడాది పండిత శిక్షణను భాషలలో చేసిన వారిని విస్మరించి కేవలం పదోన్నతుల కోసం పిజీ తెలుగుచేసిన యస్‌జిటి వారిని స్కూల్ అసిస్టెంట్లుగా నియమించడంచాలా బాధాకరం. మాతృభాష బోధకులుగా భాషా పండితులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పుడు తీరుతాయో, సరైన గౌరవం కోసం పండితుల లోకం వేయికళ్లతో ఎదురుచూస్తోంది. సెకండరీ గ్రేడ్ హోదాతో స్కూల్ అసిస్టెంట్‌స్థాయి బోధన చేస్తున్న పండితులకు కేవలం నెలకు 150 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది వారిని అవమానించడమే. విద్యాహక్కుచట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో భాషలు, ఆప్షనల్ సబ్జెక్టులకు తప్పనిసరిగా స్కూల్ అసిస్టెంట్‌లే ఉండాలి. ప్రాథమిక స్థాయిలో ఎస్‌జిటి కేడర్ ఉండాలని చెప్పింది. అందుకు విరుద్ధంగా కేవలం భాషల విషయంలో గ్రేడు టు భాషా పండితులతో పైస్థాయి తరగతులకు బోధన చేయిస్తూ సెకండరీ గ్రేడ్‌స్థాయి హోదాను, జీతాన్ని ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరుసగా 2017, 2019, 2021లో భాషాపండితుల పట్ల సవతి ప్రేమతో పండిత పోస్టులను ఉన్నతీకరిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటనలు చేయించి ఓట్లు దండుకొని తీరా సమస్యలను మళ్లీ మొదటికి తీసుకురావడం సర్వసాధారణమైంది. భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అర్హత లేదు. సెకండరీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ఆప్షనల్ సబ్జెక్టులుగా ప్రమోషన్‌పొందే అవకాశం ఉంది. ఇది చాలదన్నట్టు పిజిలో భాషలు చేసి స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతులు తీసుకుంటూ గ్రేట్ టు భాషా పండితులకు అవరోధంగా నిలిచారు. ఇది భాషాపండితుల ఎదుగుదలకు ప్రధానమైన అడ్డంకిగా మారింది. భాషాపండితుల మేరకు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2021లో భాషలు భాషేతర్లకు ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ జీవో 2,3 విడుదల చేసింది. దీనిప్రకారం భాషలు చదివినవారు ఇతర సబ్జెక్టుల్లోకి ఇతరులు భాషల సబ్జెక్టుల్లోకి రాకూడదనేది ప్రధానమైన అంశం. దీనిని సెకండరీ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం భాషా పండితుల పదోన్నతులు ఆగిపోవడం జరిగింది. వారి ఆశలు అడియాశలైనవి. ఎన్నో పోరాటాల ద్వారా, మంత్రులను అధికారులను కలిసి భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలనే లక్ష్యంతో విన్నపాలను విన్నవించుకున్న పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నిర్వహించిన ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి లక్షల జనం ముందు మాతృభాషను బోధించే భాషా పండితులను పక్షం రోజుల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఇది భాషాపండితులకు ఎనలేని సంతోషాన్నికలుగచేసింది. దేవుడువరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయకపోవడం ఫలితంగా భాషా పండితుల ఆశలు అడియాశలైనవి. ఎన్నికల ముందు హడావుడి చేస్తూ ఏదో ఒకజీవో తీసుకురావడం, అది ఆచరణ సాధ్యం కాకపోవడం, కోర్టులకువెళ్లడం పండితులను తీవ్రమైన నైరాశ్యంలోకి నెట్టివేసింది. ఇకనైనా ఉద్యోగసంఘాలు భాషా పండితులను స్కూల్‌అసిస్టెంట్లుగా గుర్తించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడిచేసి ముఖ్యమంత్రి హామీనెరవేరేలా కృషిచేయాలి. త్వరలో రాబోయే బదలీలు ప్రమోషన్ల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు కల్పించాలనీ, లేనిపక్షంలో పదవ తరగతికి బోధన ఆపివేస్తామని పండితులు నిశ్చయించుకున్నారు. కాబట్టి అధికారులు చిత్తశుద్ధితో భాష పండితుల సమస్యను తీర్చాలి. ●

# స్మగ్లింగ్ నిరోధంలో తీర రక్షణ దళం పాత్ర



రామకిష్టయ్య సంగన భట్ల

భారత తీర రక్షణదళం1977 ఫిబ్రవరి 1వ తేదీ ఉనికిలోకి వచ్చింది. భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1960లో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖవారికి తీరగస్తీకి నౌకాదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలియం సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికా దళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానికదళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపనకోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్రసేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళంభాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం స్మగ్లింగ్ నిరోధక, చట్టంఅమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందినసిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్రనాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలోని సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరు లో భారత మంత్రివర్గంఖుస్రో ఫరాముర్జ్‌రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీకమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను




పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసుదళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్టఅమలు, రక్షణ సేవ, అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జులై 1975న రక్షణ మంత్రిత్వశాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫారసును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికిచెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్‌ఆఫ్‌ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరులసంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ప్రపంచంలోని ఇతర కోస్ట్ గార్డ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికిఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబైదాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టరేట్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరంగురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్‌శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టఅమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ●

# విమానంలో సిబ్బందిని కొట్టి వీరంగం సృష్టించిన మహిళ!



ముంబయి, జనవరి 31: విమానంలో ప్రయాణికుల అసభ్య చేష్టలు ఇటీవల తరచూ వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా విస్తారా విమానంలో ఇటలీకి చెందిన ఓ 45 ఏళ్ల మహిళ వీరంగం సృష్టించింది. సిబ్బందిపై దాడి చేయడమేగాక విమానంలో అర్థనగ్నంగా తిరుగుతూ తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించింది. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. అబుదబీ నుంచి ముంబయి వచ్చిన విస్తారా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎకానమీ క్లాస్ టికెట్ తీసుకున్న ఆ మహిళ తాను బిజినెస్‌క్లాసులోనే కూర్చుంటానని పట్టుబట్టింది. అందుకు సిబ్బంది అంగీకరించకపోవడంతో వారితో వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడింది. అంతటితో ఆగకుండా విమానంలో అర్థనగ్నంగా అటు ఇటూ తిరిగింది. ఎన్నిసార్లు హెచ్చరించినా ఆమె వినిపించుకోకపోవడంతో కెప్టెన్ వార్నింగ్ కార్డ్ జారీ చేశాడు. అనంతరం సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకుని ముంబయి ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత ఆమెను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ముంబయి పోలీసులు ఆ ప్రయాణికురాలిని అరెస్టు చేశారు. ప్రయాణికురాలి అసభ్య, హింసాత్మక ప్రవర్తన కారణంగా ఆమెను అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఘటన గురించి ఎయిర్‌పోర్టులో భద్రతా సిబ్బందికి సమాచారమిచ్చాం. వారు తగిన చర్యలు తీసుకున్నారు అని విస్తారా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల విమాన ప్రయాణికుల వికృత చేష్టల ఘటనలు తరచూ వార్తల్లో వినిపిస్తున్నాయి. ఆ మధ్య ఎయిరిండియా విమానాల్లో మూత్ర విసర్జన ఘటనలు చేసుకోగా, ఇటీవల గగనతలంలో కొందరు ప్రయాణికులు విమానం ఎమర్జెన్సీ తలుపులు తెరిచేందుకు ప్రయత్నించడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు ఉపక్రమించింది. మూత్ర విసర్జన ఘటనల్లో ఎయిరిండియాకు జరిమానా విధించింది.

# బడ్జెట్ సమావేశాలకు ముందే ప్రపంచం నుంచి సానుకూల సందేశాలు!



న్యూఢిల్లీ, జనవరి 31: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ముందు ప్రధాని నరేంద్రమోడీ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశాలు ప్రారంభానికి ముందే విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు అందాయని ప్రధాని అన్నారు. ఈ రోజు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచే ఆర్థిక ప్రపంచంలోని విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు వెలువడ్డాయి. కొత్త ఉత్సాహానికి నాంది పలికాయి. ఆర్థిక అనిశ్చితుల వేళ ప్రపంచం మొత్తం భారత్ బడ్జెట్ వైపు చూస్తోంది. మంగళవారం మొదటిసారి రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ తొలి ప్రసంగం రాజ్యాంగానికి ప్రత్యేకించి మహిళలకు గర్వకారణం. సభ సజావుగా జరిగేందుకు సభ్యులంతా సహకరించాలి. విపక్షాలు తమ అభిప్రాయాల్ని సభలో వ్యక్తపరచాలి. అందరి ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని భావిస్తున్నా. ఇండియా ఫస్ట్, సిటిజన్ ఫస్ట్‌ల ముందుకు తీసుకువెళతాం అని పార్లమెంట్‌కు చేరుకున్న అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు.

గత యేడాది జులై 25న రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ద్రౌపదీ ముర్ము లోక్‌సభ, రాజ్యసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించడం ఇదే తొలిసారి.

# మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు ఇంకా సిద్ధం కాలేదు: రెడ్‌క్రాస్ ఆందోళన

జెనీవా, జనవరి 31: తదుపరి మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధంగా లేవని రెడ్‌క్రాస్ ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో ఏకకాలంలో ఆరోగ్య సంక్షోభం, వాతావరణ విపత్తులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. కరోనా వల్ల తీవ్ర పరిణామాల్ని ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ..అన్ని దేశాలూ బలమైన సంసిద్ధ వ్యవస్థల్ని ఏర్పాటు చేసుకోవడంలో అశ్రద్ధ చూపాయని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్‌క్రాస్ (ఐఎఫ్ఆర్‌సి) సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. కొవిడ్..19ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రజా ఆరోగ్య అత్యవసరస్థితిగా ప్రకటించి మూడేళ్లయిన సందర్భంగా భవిష్యత్‌లో సంభవించే అలాంటి విషాదాలను తగ్గించడానికి రెండు నివేదికనలను రెడ్‌క్రాస్ సిఫారసు చేసింది. తదుపరి ఆరోగ్య సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొనేలా ఇప్పుడే సిద్ధమయ్యేందుకు కరోనా మహమ్మారి ఒక మేల్కొలుపు కావాలి అని ఐఎఫ్ఆర్‌సి సెక్రటరీ జనరల్ జగన్ చాపాగైన్ సూచించారు. ఈ క్రమంలో విశ్వాస పెంపుదల, సమానత్వ చర్యలు, స్థానిక ఆరోగ్య నెట్‌వర్క్‌లను నిర్మించడం చాలా ముఖ్యమని ఐఎఫ్ఆర్‌సి పేర్కొన్నది.

ఆరోగ్య, సామాజిక, ఆర్థిక లోపాలను పరిష్కరించాలని సిఫారసు చేసింది. ప్రపంచ దేశాలు 2025 నాటికి దేశీయ ఆరోగ్య రంగానికి కేటాయింపులను స్థూల దేశీయో త్పత్తిలో ఒక శాతానికి పెంచాలని, గ్లోబల్ హెల్త్ ఫైనాన్స్‌ను యేడాదికి కనీసం 15 బిలియన్ డాలర్ల పెంచాలని సూచించింది. కేవలం ఒకటి మాత్రమే కాకుండా వివిధ రకాల విపత్తులను ఏకకాలంలో ఎదుర్కొనేందుకు దేశాలు సం సిద్ధంగా ఉండాలని పేర్కొంది.



# కీలకంగా చైనా రక్షణ బడ్జెట్

న్యూఢిల్లీ,జనవరి 31: ఇటీవలి కాలంలో చైనా చొరబాట్లు భారీగా పెరిగాయి. దీనికి తోడు దాయాది పాక్ ఉగ్రవాదాన్ని దేశంపైకి ఉసిగొల్పుతూ భారత వృద్ధిఇ అడ్డుకోవడానికి ప్రయత్నాలు మానుకోవడం లేదు. ఈ క్రమంలో సైన్యంపై భారత వ్యయాలు చాలా కీలకంగా మారాయి. సైన్యం ఆధునీకీకరణ, కీలక ప్రదేశాల్లో మౌలిక వసతులు, ఆధునిక రక్షణ వ్యవస్థలు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో మనం చైనా, పాకిస్థాన్‌లతో పోలిస్తే ఎక్కడ ఉన్నామనేది చాలా కీలకంగా మారింది. ఆధునిక భారత్ మోడీ ప్రభుత్వం హయాంలో మిలిటరీని శక్తివంతంగా మార్చే ప్రయత్నం వేగం పుంజుకుంది. భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఎంత విద్వేషంగా ఉన్నా మన భద్రతకు అతిపెద్ద సవాలు పాకిస్థాన్ కాదు, చైనా అన్నది భారత్ గ్రహించింది. పాక్ ఉద్దేశాలు దారుణంగా ఉన్నప్పటికీ ఆయుధాల వ్యూహాత్మక తయారీ, రక్షణ బడ్జెట్ వంటి విషయాల్లో మన ముందు ఎక్కడా నిలబడలేదు. అందుకే చైనాపై భారత్ గురి చాలా కీలకమైంది. 2021లో పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 11.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇదే కాలంలో భారత్ రక్షణ బడ్జెట్ 76.6 బిలియన్ డాలర్లుగా ఉండడం విశేషం. అంటే ఇది పాక్ వెచ్చిస్తున్న దాని కంటే దాదాపు 7 రెట్లు అధికం. అయితే చైనాతో గణాంకాలను పోల్చినప్పుడు ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. రక్షణ బడ్జెట్ కేటాయింపుల విషయంలో అమెరికా మొదటిస్థానంలో ఉండగా, రెండవ స్థానంలో చైనా, మూడవ స్థానంలో భారత్ నిలిచాయి. భారత్ తన రక్షణ బడ్జెట్ క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగటం ప్రాముఖ్యతను చూపుతోంది. ప్రస్తుతం భారత్ వెచ్చిస్తున్న మొత్తం రోణకు సరిపోతుందా అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి. భారత ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ కోసం రూ.5.25 లక్షల కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్‌ను ఉంచింది. ఇది ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో దాదాపు 13.3 శాతంగా ఉంది. 2020లో భారత్ రక్షణకోసం 72.94 బిలియన్ డాలర్లు అంటే జిడిపిలో 2.9శాతానికి సమానమైన మొత్తాన్ని ఖర్చు చేసింది. ప్రపంచ బ్యాంకు వివరాల ప్రకారం 2021లో చైనా సైనిక వ్యయం 239.35 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారత్ వెచ్చిస్తున్న మొత్తం కంటే దాదాపుగా నాలుగు రెట్లు అధికమైనది. గడచిన దశాబ్దకాలంగా చైనా-భారత్ చేస్తున్న రక్షణ వ్యయాల మధ్య వ్యత్యాసం భారీగా పెరుగుతూ వచ్చింది. 2010లో భారత్ సైనిక వ్యయం 46.09 బిలియన్ డాలర్లుగా ఉండగా, చైనా ఇదే సమయంలో రక్షణ రంగం కోసం 105.22 బిలియన్ డాలర్లను ఖర్చుచేసింది. ఈ క్రమంలో భారత్ కంటే వేగంగా చైనా తన రక్షణ వ్యయాన్ని వేగంగా పెంచుకుంటూ పోతోంది. ప్రపంచ పెద్దన్న అమెరికాను తలదన్నే స్థాయిలో తన సైన్యాన్ని నిలపాలనేది చైనా అసలు వ్యూహంగా కనిపిస్తోంది.


# పుతిన్ నాపై క్షిపణి దాడిచేస్తానన్నాడు
## బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్



లండన్, జనవరి 31: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతన్ తనపై క్షిపణిని ప్రయోగిస్తానని బెదరించారని, ఉక్రెయిన్‌పై రష్యాదళాల దండయాత్రకు ముందే ఈ హెచ్చరికలుచేసారని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ పేర్కొన్నారు. ఒక ఫోన్‌కాల్‌తో తనకు ఈ హెచ్చరిక అందిందని, గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీ ఉక్రెయిన్‌పై దండయాత్రకు ముందే ఈ హెచ్చరిక వచ్చిందని బోరిస్ జాన్సన్‌ప్రకటించిన ఈకథనాన్ని బిబిసి డాక్యుమెంటరీ ప్రసారంచేసింది. జాన్సన్ మరికొందరు పాశ్చాత్యదేశాల నాయకులు క్యీవ్‌పై ఆందోళన వ్యక్తంచేస్తూ వెంటనే ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించి రష్యా దాడిని ప్రతిఘటించే ప్రయత్నాలుచేసినందుకే తనపై క్షిపణి దాడిని హెచ్చరించారని బోరిస్ వెల్లడించారు. నేను మిమ్మల్ని బాధించను, అయితే క్షిపణితో దాడిజరుగుతుంది, అది కేవలం ఒకే ఒక్కనిమిషం చాలు అని పేర్కొన్నట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీకి పాశ్చాత్యదేశాల నేతల్లో మద్దతుపలికిన మొట్టమొదటి వ్యక్తి బ్రిటన్ ప్రధాని. యుద్ధానికి ముందు ఉక్రెయిన్ నాటోలో చేరేందుకు అవకాశాలు లేవని కూడా రష్యా అధ్యక్షుడికి నచ్చచెప్పామని యుద్ధం అంటూ జరిగితే నాటో మరింతగా విస్తరిస్తుందని, రష్యా సరిహద్దులకు నాటో విస్తరిస్తుందని కూడా చెప్పానన్నారు. నాకు తెలిసినంతవరకూ సమీపభవిష్యత్తులో నాటోలో ఉక్రెయిన్ చేరే అవకాశాలు లేవని స్పష్టంచేస్తే పుతిన్ ఆశ్చర్యం వ్యక్తంచేసాడన్నారు.

# భారత్‌లో గతేడాది 165 మందికి మరణశిక్షలు

న్యూఢిల్లీ, జనవరి 31: దేశవ్యాప్తంగా ట్రయల్‌కోర్టులు 2022లో 165 మందికి మరణశిక్షలు విధించాయి. దీంతో గతేడాది చివరినాటికి మరణశిక్షను ఎదుర్కొంటున్న మొత్తం ఖైదీల సంఖ్య 539కి చేరింది. 2000 తర్వాత ఒక్క ఏడాదిలో ఇంతమందికి మరణశిక్షలు విధించడం ఇదే తొలిసారి. డెత్ పెనాల్టీ ఇన్ ఇండియా, యాన్యువల్ స్టాటిస్టిక్స్ రిపోర్టు 2022 పేరుతో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోని ప్రాజెక్టు 39ఎ ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం గతేడాది గుజరాత్‌లో అత్య ధికంగా 51 మందికి మరణశిక్షలు పడ్డాయి. అందులోనూ ఒక బాంబు పేలుడు కేసులో అహ్మదాబాద్ కోర్టు 38 మందికి ఉరిశిక్ష విధించింది. 2016 తర్వాత ఒక్క కేసులో ఇంతమందికి మరణ దండన విధించడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఉరిశిక్ష పడ్డ 539 మంది ఖైదీల్లో అత్యధికులు ఉత్తరప్రదేశ్‌లో ఉండగా, తర్వాతి స్థానాల్లో గుజరాత్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, కేరళ, రాజస్థాన్,బీహార్, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, అస్సాం, పంజాబ్ ఉన్నాయి. 2022లో 2022లో కోర్టులు 57 హత్యకేసులు, 47 హత్య, లైంగిక నేరాల్లో, 39 ఉగ్రవాద నేరాల్లో, 8 కిడ్నాపింగ్, మర్డర్ కేసుల్లో, 5 చిన్నారులపై అత్యాచార కేసుల్లో మరణ శిక్షలు విధించాయి. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. గత యేడాది ట్రయల్ కోర్టులు మరణశిక్ష విధించిన కేసుల్లో 51.28 శాతం లైంగిక నేరాలకు సంబంధించినవే. 2015 తర్వాత మరణశిక్షలు పడ్డవారి సంఖ్య 40 శాతం పెరిగింది. అప్పిలేట్ కోర్టులు ఈ కేసులను వేగంగా పరిష్కరించక పోవడం వల్ల మరణశిక్ష పడ్డ వారి సంఖ్య నానాటికీ పెరుగుతూ వస్తోంది. 2022లో హైకోర్టులు 68, సుప్రీంకోర్టు 11 కేసులను మాత్రమే పరిష్కరించాయి. హైకోర్టులు విచారించిన 68 కేసుల్లో 101 మంది ఉండగా, అందులో ముగ్గురికి మరణశిక్ష ఖరారైంది. 48 మంది మరణశిక్ష యావజ్జీవశిక్షగా మారింది. 43 మంది నిరపరాధులుగా విడుదలయ్యారు. ఆరు కేసులను మళ్లీ విచారించమని ట్రయల్ కోర్టుకు పంపారు. ఒక దోపిడీ, హత్యకేసులో మాత్రం ట్రయల్‌కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను బాంబే హైకోర్టు మరణశిక్షగా మార్చింది. హైకోర్టులు ఇలా శిక్ష పెంచడం 2016 తర్వాత ఇది రెండోసారి. సుప్రీంకోర్టు విచారించిన 11 కేసుల్లో 15 మంది నిందితులు ఉండగా అందులో అయిదు గురు నిర్దోషులుగా విడుదలయ్యారు. 8 మంది మరణశిక్షను యావజ్జీవశిక్షగా మార్చింది. ఇద్దరి మరణశిక్షను ఖరారు చేసింది. దర్యాప్తు సరిగా లేకపోవడం, పోలీసులు, ప్రాసిక్యూషన్, ట్రయల్ కోర్టు లు నిబంధనలను సరిగా అనుసరిం చక పోవడం కారణంగా అయిదుగురికి దోషవిముక్తి కల్పించింది.



# రష్యా దాడుల్లో ఐదుగురు మృతి

కీవ్, జనవరి 31: రష్యా జరిపిన తాజా దాడిలో తమ దేశానికి చెందిన ఐదుగురు పౌరులు మరణించారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఓ మహిళ ఉన్నారని, 13మంది గాయపడ్డారని తెలిపారు. ఈశాన్యప్రాంత నగరం ఖేర్సన్‌పై రష్యా దాడులకు పాల్పడుతోందని వారు తెలిపారు. ఖేర్సన్‌పై జరిగిన తాజా దాడుల్లో కొన్ని నివాస భవనాలు, ఓ ఆస్పత్రి, ఓ పాఠశాల, బస్‌స్టేషన్, బ్యాంక్, పోస్టాఫీస్ ధ్వంసమయ్యాయని వివరించారు. మరోవైపు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో రష్యా,ఉక్రెయిన్ దళాల మధ్య పోరాటం జరుగుతోంది.

## పుతిన్‌నే ఎక్కువగా నమ్ముతా!
# ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్, జనవరి 31: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దేశ ఇంటెలిజెన్సీ గురించే సంచలన వ్యాఖ్యలుచేశారు. తన దేశ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల కంటే కూడా రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌నే విశ్వసిస్తా అంటూ ట్రంప్ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా యుఎస్‌లోని రిపబ్లికన్లు, డెమోక్రటిన్ సభ్యులు విస్మయానికి గురయ్యారు. యుఎస్ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల గురించి, వారి పనితం గురించి తక్కువ చేసి మాట్లాడడాన్ని మిగతా నాయకులంతా తీవ్రంగా ఖండించారు. పైగా రష్యా అధ్యక్షుడి గురించి ప్రస్తావించడం వారికి మరింత ఆగ్రహం తెప్పించింది. ఈ మేరకు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో తన నమ్మకాలు మారయంటూ, సిఐఎ, నాసా, ఎఫ్‌బిఐ వంటి సైబర్ సెక్యూరిటీతో సహా గూఢచార సంస్థలను తక్కువ చేస్తూ రాసుకొచ్చారు. పైగా ఇలాంటి స్థితిలో తాను రష్యా అధ్యక్షుడినే ఎక్కువగా నమ్ముతానంటూ పోస్ట్ పెట్టారు. 2018లో అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో ఉండగా కూడా పుతిన్‌కి మద్దతుగా మాట్లాడుతూ నెగిటివ్ ఇంప్రెషన్‌ని కొని తెచ్చుకున్నారు. ఈ విషయమై ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ, పదవిని కోల్పోయినప్పుడూ పలు విమర్శలు ఎదుర్కొన్నారు కూడా. అదీకాకుండా 2016 యుఎస్ ఎన్నికల్లో రష్యా అధ్యక్షుడు ప్రమేయం ఉన్నట్లు ఇంటిలిన్సీ నిర్ధారించడాన్ని కూడా ట్రంప్ అంగీకరించడంతో విమర్శల పాలయ్యాడు.దీని ఫలితంగా రష్యా ప్రమేయానికి సంబంధించి యుఎస్ న్యాయశాఖకు చెందిన ప్రత్యక న్యాయవాది రాబర్ట్ ముల్లర్ నేతృత్వంలో అతని అంతర్గత సభ్యులను సంవత్సరాల తరబడి విచారించింది. ఇది ఒక రకంగా ట్రంప్ రాజకీయ జీవితాన్ని నష్టపరిచేందుకు దారితీసింది. చివరికి అధ్యక్షుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడమే కాకుండా సంబంధం లేని వ్యక్తులు కూడా ఈ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇటీవలే ఆయన తాను అధ్యక్షుడిగా ఉంటే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆరోపించేవాడిని అంటే పోస్ట్ పెట్టి వార్తలో నిలిచారు.



# ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న మాయదారి కరోనా

## 67.51కోట్లకు పెరిగిన కరోనాకేసులు
## 67.61 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, జనవరి 31: ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి ఇప్పటికీ హల్‌చల్‌చేస్తూనే ఉంది. చిన్నదేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.51 కోట్ల మందికి కరోనాసోకి 67.61 లక్షలమందిచనిపోయారు. మరో 42,136 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.74కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా సోకి 24.47 కోట్ల మందిసతమతం అవుతుంటే వారిలో 20.05 లక్షలమంది చనిపోయారు. రికవరీలపరంగా 24.04 కోట్లమంది కోలుకోగా మరో 23.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.33 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.96 లక్షలమందిచనిపోయారు. మంరో 11.82 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. మరో 8730 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 15.29 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,233 మందికి విషమించింది. రికవరీలు 6.58 కోట్లకుపైగా నమోదు కాగా మరో 5.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనా సోకి వారిలో 2,58,499 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లమందికిపైగ ఆనమోదుకాగా మరో 4,55,800 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.

ఇక 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి వాటిలో 25,232 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.37 కోట్లకు పైగా ఉంటే మరో 1,44,280 మంది మృత్యువుతో పోరాటం చేస్తు న్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈ దేశాల నుంచి నివేదికలువెళ్లాయి.

# వీల్‌చెయిర్ కోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్న ఖుష్బు సుందర్

చెన్నై, జనవరి 31: చలనచిత్రరంగంనుంచి రాజకీయాల్లోకి వచ్చిన నటీమణి ఖుష్బుసుందర్ ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తంచేసారు. చెన్నై ఎయిర్‌పోర్టులో మోకాలికి జరిగిన శస్త్రచికిత్సతో ఇబ్బందిపడుతున్న తాను వీల్‌ఛైర్‌కోసం 30 నిమిషాలపాటు వేచి ఉండాల్సి వచ్చిందని ఆమె వాపోయారు. ఎయిర్‌ఇండియా సిబ్బంది వద్ద కనీసం వీల్‌చెయిర్‌కూడా లేదని, మోకాలి గాయంతో ఉన్న ప్రయాణీకులను తీసుకెళ్లేందుకు వీల్‌చెయిర్ వ్యవస్థ మీకు లేదా అని ప్రశ్నించారు. 30 నిమిషాలపాటు చెన్నై ఎయిర్‌పోర్టులో వేచి ఉండాల్సి వచ్చిందని, ఎంతో నొప్పి బాధను భరిస్తూ మరొక సంస్థనుంచి తాను వీల్‌చెయిర్‌ను రప్పించుకుని వెళ్లాల్సి వచ్చిందని ఇకనుంచిఅయినా సేవలను మెరుగుపరచాలని ఖుష్బు సుందర్ పేర్కొన్నారు. ఎయిర్‌ఇండియా ఖుష్బుకు జరిగిన అసౌకర్యంపై క్షమాపణలు చెప్పింది. మా చెన్నై ఎయిర్‌పోర్టు టీమ్‌తో వెంటనే సంప్రదించి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎయిర్ ఇండియా ఖుష్బు సుందర్ ట్వీట్‌కు స్పందించింది. గత ఏడాదే మూడు అంతర్జాతీయ విమాన సంస్థల్లో ప్రయాణీకుల అనుచిత ప్రవర్తనలు జరిగిన సంఘటనలు మరువకముందే ఎయిర్ ఇండియాకు మరో ట్వీట్ కొంత చిక్కులు తెచ్చింది. 52 ఏళ్ల సుందర్ కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో 2020లో చేరారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 65
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,784

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,784కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,289 మంది కోలుకోగా 1755 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,133కి చేరగా,79,88,648 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,688కి చేరింది.అందులో 67,56,922మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,881 చేరింది.అందులో 40,32,433మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,655కి చేరింది.అందులో 35,56,560 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ట్రాన్స్‌జెండర్‌ను వివాహమాడిన పంజాబ్ యువకుడికి వేధింపులు

చండీగఢ్, జనవరి 31: ట్రాన్స్‌జెండర్‌ను వివాహం చేసుకున్న ఓ యువకుడిని బంధువులు వేధిస్తున్న ఘటన పంజాబ్‌లో వెలుగు చూసింది. అమృత్‌సర్‌కు చెందిన అర్జున్, రవి ఒకేచోట పని చేస్తూ దగ్గరయ్యారు. వారిద్దరి మధ్యా విడదీయలేని స్నేహం..ప్రేమగా మారింది. దాంతో, ఒకరితో ఒకరు కలిసి జీవించాలని నిర్ణయించు కున్నారు. అందుకు అనుగుణంగా రవి తనకు లింగ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. అనంతరం తన పేరును మీన్ రియాగా మార్చుకున్నారు. ఇరువురూ గతేడాది వివాహం చేసుకున్నారు. ఒక పాపను దత్తత తీసుకొని ఆనందంగా గడుపుతున్నారు. అయితే, తమ కుమారుడు అమ్మాయిగా మారడాన్ని రియా కుటుంబం జీర్ణించుకోలేకపోయింది. దాంతో, అర్జున్‌పై బెదిరింపులకు పాల్పడటం ప్రారంభించారు. ఈ ఏడాది జనవరి 14న భోగీ సందర్భంగా తమ ఇంటికి వచ్చి తనను అసభ్య పదజాలంతో తిట్టారని అర్జున్ తెలిపారు. తనపై భౌతిక దాడికి కూడా పాల్పడ్డారని ఆయన వాపోయారు. తనపై వేధింపులు ఆపకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వారిని హెచ్చరించానని అర్జున్ తెలిపారు. మరోవైపు రియా కుటుంబసభ్యులు ఇప్పటికే(గతేడాది మార్చిలో) అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడు రవికి అర్జున్ లింగమార్పిడి చేయించారని వారు తమ ఫిర్యాదులో పేర్కొ న్నారు. కాగా, తాను రియాలేని జీవితాన్ని ఊహించలేనని అర్జున్ అంటున్నారు. ఆమె తనకు దేవుడిచ్చిన వరమని అర్జున్ అన్నారు.



# అత్యాచారం కేసులో ఆశారాంకు మరోసారి జీవితఖైదు

గాంధీనగర్, జనవరి 31: ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో అత్యాచార కేసులో దోషిగా తేలారు. ఈ కేసులో ఆయనకు జీవితఖైదు విధిస్తూ గుజరాత్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. కాగా ఇప్పటికే ఆయన మరో రేప్ కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు పదేళ్లక్రితం నాటి అత్యాచారం కేసులో గాంధీనగర్ కోర్టు ఆశారాంను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. 2013లో గుజరాత్ మోతేరాలోని ఆశారం బాపూ ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య ఆశారాం తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుదీర్ఘ విచారణ చేపట్టిన గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆశారాంను దోషిగా తేల్చుతూ నిన్న తీర్పు వెలువరించింది. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఆశారం బాపూ భార్య సహా మిగిలిన ఆరుగురు నిందితులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. నేడు ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా గతంలో జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ జీవితఖైదు పడటంతో 2018 నుంచి జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై యడియూరప్ప కీలక వ్యాఖ్యలు

బెంగళూరు, జనవరి 31: త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మాజీ సిఎం, బిజెపి నేత బిఎస్ యడియూరప్ప కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తన వయసు 80 యేళ్లని ఇక ఎన్నికల్లో పోటీ చేయబోనని చెప్పారు. బెళగావిలో జరిగిన ఓ కార్యక్రమలో ఆయన ఈ మేరకు ప్రకటనచేశారు. అయితే తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని యడియూరప్ప స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బిజెపిని మరోసారి అధికారంలోకి తెస్తానని పేర్కొన్నారు. అలాగే తనకు జాతీయ రాజకీయాల పట్ల ఆసక్తి లేదని, కర్ణాటకకే పరిమితం అవుతానని యడ్డీ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ తనను కేంద్రానికి రమ్మని అప్పుడే అడిగారని, కానీ తాను మాత్రం సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. తన ఇద్దరు కుమారులు రాఘవేంద్ర, విజయేంద్ర కూడా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రాష్ట్ర నలుమూలలు తిరిగి బిజెపిని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని యడ్డీ వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని యడియూరప్ప ధీమా వ్యక్తంచేశారు. గలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. రెండు సార్లు సర్వే చేసిన తర్వాత గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. ఈ యేడాది ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మేఘాలయ, మిజోరాం, నాగల్యాంగ్, త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో ఏప్రిల్ లేదా మేలో ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.



## కిల్కారి మొబైల్ అకాడమీపై శిక్షణ కార్యక్రమం



పీఎం పాలెం, జనవరి 31 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నందు పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న ఆశా కార్యకర్తలకు కిల్కారి మొబైల్ అకాడమీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ కిల్కారి మొబైల్ అకాడమీ ద్వారా గర్భవతులకు వారి మొబైల్ నెంబర్ డా.అనిత ద్వారా వైద్య సేవలు గురించి సమాచారం అందించారు. మాతా శిశు సంరక్షణ చర్యలు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ, శిశు ఆరోగ్య సేవల గురించి సమాచారం, సలహాలు, సూచనలు రీ రికార్డు వాయిస్ మెసేజ్ రూపంలో డా.అనిత తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సత్యవతి, కె.ధర్మేంద్ర, మణికుమారి, బి.నాగభూషణం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వీరవరం ఆశ్రమ పాఠశాల విద్యార్థి

అడ్డతీగల,జనవరి31,ప్రభాతవార్త



కర్నూలు జిల్లాలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్ జిల్లాల రాష్ట్ర ఎస్జిఎఫ్ఐ అండర్-17 వాలీబాల్ విభాగం నందు అడ్డతీగల మండలం వీరవరం ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మడకం ఉదయ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మఠం ఆనందబాబు తెలిపారు. అంతర్ జిల్లా స్థాయిలో ఎంపికైన 15 మంది ఆటగాళ్లలో ఐదో ఆటగాడిగా ఎంపిక అవడంతో అడ్డతీగల మండలానికి, అల్లూరి జిల్లాకి మంచి పేరు తెచ్చాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బోనం రవికుమార్‌ను అభినందించి పాఠశాల నుండి మరింత మంది జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థి మడకం ఉదయ్‌ను అడ్డతీగల మండల సహాయ గిరిజన సంక్షేమ అధికారిని ఎం.హాసిని అభినందించారు.

## దుప్పులపాలెంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

అడ్డతీగల,జనవరి31, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం దుప్పులపాలెం పిహెచ్‌సీ పరిధిలో దుప్పులపాలెం గ్రామంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని డా.స్పందన ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ముందుగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులను హాస్టల్ విద్యార్థులను పరిశీలించి వ్యాధి పట్ల తగు జాగ్రత్తలను, నివారణ చర్యలను సూచించారు. స్పర్శ లేని మచ్చలను గుర్తించి వాటికి నివారణ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.కుష్టి వ్యాధిపై ప్రజలు ఎటువంటి అపోహలు పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దుప్పుల పాలెం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా.స్పందన, డా.షమ, సిహెచ్‌ఓ పోసమ్మ, హెచ్‌వి బి. పద్మ, ఎమ్మెల్ హెచ్‌పి అనూష, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## గల్లంతయిన విద్యార్థి మృతదేహం లభ్యం

ఎస్.రాయవరం జనవరి 31 ప్రభాతవార్త

ఈ నెల 29వతేదీ ఆదివారం రేవుపోలవరం తీరంలో గల్లంతయిన విద్యార్థి మృతదేహం లభ్యమైనట్లు బంధువులు తెలిపారు. మంగళవారం ఉదయం 8గం.కి తొండంగి మండలం వేమవరం సముద్ర తీరంలో గుర్తించిన మెరైన్ పోలీసులు తొండంగి పోలీసులకు సమాచారమందించారు. ఈ నెల 29న నర్సీపట్నం అయ్యన్న కాలనీకి చెందిన తొమ్మిదిమంది విద్యార్థులు రేవుపోలవరం బీచ్‌కు వచ్చారు. సముద్రంలో స్నానానికై దిగిన వారిలో కొమ్మోజు రేవంత్(15) అలల ఉధృతికి గల్లంతయ్యాడు. వెంటనే రంగంలోకి దిగిన మెరైన్ పోలీసు రెవెన్యూ శాఖలు గజఈతగాళ్ళతో గాలించినప్పటికీ ఫలితం లేకపో యింది. మంగళవారం ఉదయం తొండంగి మండలం వేమవరం వద్ద రేవంత్ మృతదేహాన్ని మత్స్యకారు లు గుర్తించి మెరైన్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు మృతదేహాన్ని స్వాధీనపరచుకుని స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు. స్థానికపోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం రేవంత్ మృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని ఎస్.రాయవరం పోలీసుల సమక్షంలో కుటుంబసభ్యులకు అప్పగించారు.

## మృతదేహాల అప్పగింత



నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం నామవరం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతులు బొట్టా కృష్ణ, పక్కుర్తి చంటి మృతి చెందారు. ఈ ప్రమాదంలో గొర్ల లక్ష్మీనారాయణ, పక్కుర్తి శ్రీను, కొర్రా శ్రీను గాయపడిన విషయం తెలిసిందే.ఈ ఐదుగురు రోడ్డుపక్కన నిలబడి మాట్లాడుతుండగా ట్యాంకర్ లారీ వీరిపైకి దూసుకుపోవడంతో కృష్ణ, చంటి అక్కడికక్కడే మరణించారు. ఈ మృతదేహాలను మంగళవారం నక్కపల్లి ఆస్పత్రి మార్చురీ వద్ద పోస్ట్ మార్టమ్ నిర్వహించారు. పాయకరావుపేట సీఐ అప్పలరాజు, ఎస్ఐ జోగారావు నక్కపల్లి ఆస్పత్రికి వచ్చారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాలను అప్పగించారు. మృతుల కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలివచ్చారు.

## మా సమస్య పరిష్కరించండి : ఎండిఓకు వినతి



నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు బద్ది వీధిలో ఏడేళ్ల నుంచి వున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్, డీపీవో ఆదేశాలిచ్చినా, ఇప్పటివరకు సర్వే జరగలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీడీవో సీతా రామరాజు, ఈవో ఆర్‌డీ వెంకట నారాయణకు వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ బొల్లం చంద్రరావు, ఎంపీటీసీ తోట మణి సత్తిబాబు, సహా పలువురు ఫిర్యాదు చేశారు. డీపీవో ఆదేశాల మేరకు సర్వే చేయాలని కోరారు. ఎండిఓను కలిసిన వారిలో గొర్లె రమణ, వెలగా సూరిబాబు, దాడిశెట్టి రమణ, కొమ్మిరెడ్డి రాజు, పొడగట్ల బాబ్జీ, శివాజీ పాల్గొన్నారు.

## పెద్ద వీధిలో సర్వే ప్రారంభం



నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని చిన దొడ్డిగల్లు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న పెద్ద వీధిలో రోటర్ ద్వారా సర్వేను అధికారులు ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా కళ్యాణ మండపం నుండి వెలగ కన్నారావు ఇంటివరకు ఉన్న ఇంటి యజమానులు వాళ్ల యొక్క జిరాయితీ ఇంటినుండి గ్రామ కంఠం అక్రమంగా ఆక్రమించారని ఈ సర్వే ద్వారా అధికారులు గుర్తించారు. గుర్తించిన పాయింట్లు వల్ల ప్రజలకు మురుగు కాలువలు లేదా ఇంకుడు గుంతలు నిర్మించే అవకాశం లేకుండా పోయిందని ఇప్పుడు ఆక్రమణ దారులకు వాళ్ల ఇల్లు ధ్రువపత్రాలు నకళ్ళు, ప్లాన్ అప్రోవెల్ నకళ్ళు గ్రామ పంచాయితీకి ఇవ్వాలని నోటీసులు ద్వారా పంపించి, వెంటనే ఆక్రమణ భవన నిర్మాణ స్థల యజమానులు స్పందించకపోతే లా ఆర్డర్ సమస్య లేకుండా పోలీసు వారి సహాయంతో తొలగించాలని అఖిలపక్షం సమక్షంలో నిర్ణయించారు. ఇందులో మండల సర్వేయిర్ మూర్తి, సచివాలయ సర్వేయిర్, పంచాయితీ కార్యదర్శి, వైస్ ఎం.పీ.పి, సర్పంచ్, అఖిలపక్ష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## భర్తప్రాణాలు తీసిన సెల్ఫోన్ గొడవ

హుకుంపేట, జనవరి 31 ప్రభాతవార్త

హుకుంపేట ఎస్సై బి.సతీష్ అందించిన వివరాల ప్రకారం హుకుం పేట మండలం కొట్నాపల్లి పంచాయితీ కొత్తవలస గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆ గ్రామంలో తీవ్ర దుఃఖ సాగరంలో నిలిచింది. కొత్తవలస గ్రామానికి చెందిన గెమ్మెలి శివరాం భార్య అన్నపూర్ణ తమకు జన్మించిన పాపకి సంవత్సరం నిండడంతో జన్మదిన వేడుకలు నిర్వహించి ఆనందంగా గడుపుతున్న సమయంలో శివరాం సెల్ఫోన్ భార్య అడగగా ఆ విషయమై ఒకరినొకరు నిందించుకుంటూ గొడవ పడ్డారు. ప్రతిదానికి నన్ను అనుమానించడం తగదని ఎందుకు బ్రతుకంటూ అదే గ్రామంలో గల మంచినీటి బావిలో శివరాం దూకేశాడు. అయితే భర్త దూకేసిన వెంటనే భార్య అన్నపూర్ణ కూడా నూతిలో దూకింది. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు ఇద్దరినీ పైకి తీశారు. తీవ్ర గాయాలు పాలైన శివరాం అక్కడికక్కడే మరణించగా స్వల్ప గాయాలతో ఆమె బయటపడింది. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై కేసును నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## రసాభసాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అధ్యక్షతన మం గళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం రసాభసాగా జరిగింది. ఎజెండా చదివిన అనంతరం 26వ వార్డు టిడిపి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేయడంలో పారదర్శకత లోపించిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చిన సందర్భంలో సుమారు రూ.12లక్షలు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని, కేవలం మంచినీరు, మజ్జిగ ప్యాకె ట్లకు, ఇతరాత్ర ఖర్చులకు అంత ఖర్చు ఎలా అవుతుందని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు నిధులు లేవని చెబుతున్న పాలకవర్గం సీఎం పర్యటనకు జిల్లా కలెక్టర్ను అడిగి నిధులు మంజూరు చేయవచ్చు కాదా అని ప్రశ్నించారు. 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభ త్వం 40 ఏళ్లలో చేయని అభివృద్ధి తాము వచ్చిన మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఫ్లెక్సీలను టార్గెట్ చేస్తూ చిన్నచిన్న వ్యాపార స్తులను వేధిస్తున్నారని, వైసిపి నాయకులకు చెందిన ఫ్లెక్సీల ఎందుకు తీయడం లేదని ప్రశ్నించారు. 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఊరి చివర మార్చిన మార్కెట్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని ఇందిరా మార్కెట్ ప్రాంతానికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కౌన్సిలర్ రామకృష్ణ మాట్లాడుతూ కోవిడ్ తర్వాత మండల పరిషత్తు, మున్సిపాలిటీ మధ్య ఇందిరా మార్కెట్‌పై నెలకొన్న వివాదం త్వరలో పరిష్కరించి మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కోటి వ్యయంతో 13 అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. మున్సిపల్ కమిషనర్. కనకారావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న గృహాలకు ఉచిత ఇసుక సప్లై.. పడిగాపులు కాస్తున్నా లబ్ధిదారులు

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త

జగనన్న గృహాల లబ్ధిదారులకు మొండి చెయ్యి నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామం వద్ద ప్రభుత్వం అందజేస్తున్న ఇసుక ర్యాంపులో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల జగనన్న ఇళ్ల కాలనీ లబ్ధిదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. ప్రభుత్వం జగనన్న గృహాలకు ఇసుక సప్లై ఉచితంగా ఉంటుందని ప్రకటనల నేపథ్యంలో లబ్ధిదారులు ఇసుక ర్యాంపు దగ్గరికి వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తున్న ఇసుక ఇవ్వటం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు దృష్టి పెట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## మైనింగ్ దోపిడిని అరికట్టాలి : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త



మైనింగ్ దోపిడిని అరికట్టాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మైనింగ్‌కు సంబంధించిన కేసులు కూడా ఢిల్లీలో పెండింగ్లో ఉన్నాయన్నారు. దీనిపై హైకోర్టులో కూడా కేసు పెండింగ్లో ఉందన్నారు. అయినప్పటికీ ఈస్ట్ గోదావరి జిల్లా, అనకాపల్లి జిల్లా అధికారులు స్పందించకపోవడం వల్ల కొన్ని కోట్ల విలువైన ఖనిజ సంపద కొంత మంది పెద్దల ఆధ్వర్యంలో దోచుకుపోతున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం సరుగుడు పంచాయితీ సుందరకోట సమీపంలో పన్నెండున్నర ఎకరాల మైనింగ్ దోపిడి జరుగుతుందన్నారు. ఇదంతా టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఆశీస్సులతో అక్కడ ఉన్న కొంత మంది పెద్దలు దోపిడి చేస్తున్నారన్నారు. సందీప్ రెడ్డి అనే వ్యక్తి సుబ్బారెడ్డి ఆశీస్సులతో దగ్గరుండి మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. హైవీ పొక్లెయిన్తో సుందరకోట వెళ్లి మైనింగ్ తవ్వకాలకు ప్రయత్నాలు చేస్తే గ్రామస్థులందరూ అడ్డుకున్నారన్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. ఇంత దర్జాగా దోపిడి జరుగుతుంటే పట్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఖనిజ సంపద కొంత మంది దొంగలు దోచుకుపోతున్నారన్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈస్ట్ గోదావరి, అనకాపల్లి ఏరియాల్లోని ఉన్న ఎమ్మెల్యేల ఆశీస్సులతో దోపిడి జరుగుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు, డిజిపి, అనకాపల్లి జిల్లా ఎస్పీ, ఫారెస్ట్ కాన్సర్వేటర్, డిఎఫ్ఎ, మైనింగ్ డిలు చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రజా సంపదను కొల్లగొడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు : సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంపదను కొల్లగొట్టి అనవసరమైన పథకాలకు వినియోగించి అధిక ధరలతో పేదవాడు రోడ్డుని పడేసే విధంగా పరిపాలన సాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మంగళవారం నర్సీపట్నం బలిఘట్టం మాదాలమ్మ ఆలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ మేడిశెట్టి రమణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి జిల్లా హాజరైన వెంకటరమణ మాట్లాడుతూ నిరుద్యోగులకు పరిశ్రమలు లేకుండా నడ్డి విరిసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో 9 మంది సభ్యులతో నూతనంగా నర్సీపట్నం టౌన్ కార్యదర్శిగా జి.గురుబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, సీనియర్ నాయకులు శ్రీరంగ రాంబాబు, జిల్లా సమితి సభ్యులు జి. రాధాకృష్ణ, నల్లబెల్లి శ్రీరామమూర్తి, సిపిఐ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఖేలో ఇండియా పోటీలలో వెలుతున్న యర్రా తేజస్విని

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త



ఫిబ్రవరి 1 నుండి 5వ తేదీ వరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా భోపాల్ మధ్య ప్రదేశ్లో జరగనున్న ఖేలో ఇండియా యూత్ బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీం తరపున సీనియర్ బాక్సర్ యర్రా తేజస్విని 75 కేజీల విభాగంలో యూత్ విమెన్ కేటగిరిలో ఆడుతున్నారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. విమెన్ బాక్సర్ మెడల్ తీసుకు రావాలని నింజాస్ అకాడెమి డైరెక్టర్స్ అభినందించారు. తండ్రి ప్రకాశ్, బాబాయ్ శేఖర్ వూషూ కోచ్ ప్రోత్సాహంతో ఇప్పటికే మూడు సార్లు నేషనల్‌కు వెళ్లేందుకు ప్రోత్సహిస్తున్నారు. ఇందులో మెడల్స్ సాధించిన వారికి లక్షలకు పైగా క్యాష్ అవార్డ్స్ పాటు ప్రభుత్వ ఉద్యోగం కూడా వస్తుందని ద్రోణాచార్య అవార్డు, ఏపి బాక్సింగ్ చైర్మన్ ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. అకాడెమీ డైరెక్టర్స్ వెలగా నారాయణ రావు, జగన్నాథం, పారుపల్లి శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ సుమ, అడిగర్ల సతీష్, బోళెం శివ అభినందించారు.

## గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు

నర్సీపట్నం జనవరి 31 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండా రమాదేవి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సహకారంతో నర్సీపట్నం శాఖా గ్రంథాలయానికి 1262 పుస్తకాలు సరఫరా చేశారని గ్రంథాలయాధికారి పి.దమయంతి తెలిపారు. వీటిలో తెలుగు 1072, ఇంగ్లీషు 141, హిందీ 49 ఉన్నాయని పేర్కొన్నారు. చదువరులు, యువకులు, విద్యార్థుల సమక్షంలో కొత్త పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. పాఠకులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా బారసాల వేడుకలు



భీమునిపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

భీమిలి మండలం, మజ్జివలస సర్పంచ్ సీనియర్ నాయకులు తుపాకుల అప్పలరాజు మనవడు (కుమార్తె కుమారుడి) బారసాల కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, భీమిలి మండలం వైసిపి నాయకులు గాడు వెంటప్పుడు, గాడు వెంకటనారాయణ, జి.ఎల్లయ్య, గాడు శ్రీను, గాడు తాటినాయుడు, బోని బంగారు నాయుడు, మద్దిల వెంకటరమణ, బి.ఆర్.కె. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్ళు మోసపూరిత ప్రకటనలు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



ఒకపక్క రాజధాని రైతులు కోర్టులో వేసిన కేసులు, మరోపక్క రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టులు వేస్తున్న మొట్టికాయలు చాలవు అన్నట్లు రెండు నెలల్లో విశాఖపట్నంను పాలనా రాజధానిగా చేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎలా ప్రకటిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి మూడుముక్కల రాజధానిగా ప్రకటనలు చేస్తూ యావత్ రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేస్తున్న జగన్ రెడ్డి ఇంకా ఆ భ్రమలు నుండి బయటకు రాలేదని ఎద్దేవా చేశారు. విశాఖపట్నాన్ని రాజధానిని చేస్తున్నామని, పెట్టుబడుదారులు విశాఖలో పెట్టుబడులు పెట్టుటకు రావాలని ఆహ్వానించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రాజధానుల విషయమై హై కోర్టు, సుప్రీంకోర్టులో కేసులు నడుస్తుండగా రాజధానిని మార్చగలరా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని గంటా నూకరాజు ప్రశ్నించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని బాబాయ్ వివేకనంద రెడ్డి హత్య కేసులో సిబిఐ పిలిచి దర్యాప్తును ముమ్మరం చేయడంతో ఉలిక్కిపడ్డ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల మైండ్ సెట్ ను మార్చడానికే త్వరలో విశాఖకు పరిపాలన రాజధానిని మారుస్తున్నామని దొంగ ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. కోర్టులను పక్కదోవ పట్టించి, రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై న్యాయస్థానాలు కలుగచేసుకొని సుమోటాగా కేసును నమోదు చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

## ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వృక్ష ఫౌండేషన్ ప్రోత్సాహం

ఆనందపురం, జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండలంలోని వెల్లంకి వృక్ష ఫౌండేషన్ ప్రతినిధులు ప్రోత్సహించి బహుమతులు అందజేశారు. ఈనెల 28 నుండి 30 తేదీలలో ప్రకాశం జిల్లా దొన కొండ లో 66వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి చెల్లి బోయిన రవి మొదటి స్థానంలోనూ, మాదాబత్తుల దుర్గాభవాని, బాదాబత్తుల భవాని లకు రున్నేర్స్‌గా మెడల్స్ లభించింది. అండర్ 14 విభాగంలో హ్యాండ్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా కదిరిలో జరిగిన పోటీలలో తాతపూడి కుసుమ పాల్గొనే విజయం సాధించారు. వీరికి సహాయ సహకారాలు అందించిన వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు కాకర సురేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## బోనిలో పొలంబడి పరిశీలన

ఆనందపురం, జనవరి 31, ప్రభాతవార్త

బోని గ్రామ పంచాయితీలో మేలైన యాజమాన్య పద్ధతులను పొలంబడి కార్యక్రమంలో గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు డి.లక్ష్మణబాబు పరిశీలించారు. ముఖ్యంగా ఎంపిక చేసిన 122 మంది రైతులు, 250 ఎకరాల విస్తీర్ణంలో వరి పంటలో ఆచరిస్తున్న మేలైన యాజమాన్య పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పొలంబడిలో నేర్చుకుంటున్న పర్యావరణ పరిశీలన, పంట సస్యరక్షణలో రైతుల నిర్ణయాధికారాన్ని పరిశీలించారు. బోని గ్రామంలో ఏర్పాటు చేసిన పొలంబడులలో రైతులతో కలిసి సందర్శించి వారు పాటిస్తున్న పద్ధతుల గురించి తెలుసుకుని రైతులకు అధికారులకు పొలంబడి నిర్వహణపై సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, లక్ష్మణబాబు, ఏ.డి.ఎ, వ్యవసాయ కమిషనరేట్, సి.హెచ్.సుబ్రమణ్యం, జిల్లా వనరుల కేంద్రం బి.విజయ్ ప్రసాద్, వ్యవసాయ అధికారి నాయక్ స్థానిక సర్పంచ్ బోని అప్పల కొండ, బోని సన్యాసినాయుడు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్, యలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, స్థానిక వి.ఏ.ఏ.లు వి.హెచ్.ఏ.లు పాల్గొన్నారు.

## కరోనా పరిహారం కోసం దరఖాస్తు చేసుకోండి



మాడుగుల జనవరి 31 ప్రభాతవార్త

కరోనా కష్టకాలంలో మృత్యువాతకు గురై నేటికీ ప్రభుత్వం అందించే రూ.50 వేలు పరిహారం పొందని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మాడుగుల తహశీల్దార్ పివి రత్నం విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిహారం కోసం దరఖాస్తు చేసుకోదలచిన వారు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యత్వపత్రం, జత చేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పురుగుల మందు తాగి ఆర్మీ ఉద్యోగి ఆత్మహత్య

ఆనందపురం, జనవరి 31 ప్రభాతవార్త

ఆనందపురం 31 మండలంలోని లోడగలవానిపాలెం పంచాయితీ నెళ్తేరు గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి బంక సురేష్(28) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంక్ సురేష్ పంజాబ్‌లో ఆర్మీ ఉద్యోగ విధులు నిర్వహిస్తూ సంక్రాంతి పండుగ నిమిత్తం నేలతేరు వచ్చాడు. భార్య సంధ్య ఏడాది పాప తన్వి ఉన్నారు. సురేష్ మంగళవారం నిద్రలేసి బయటకు వెళ్తానని భార్యతో చెప్పి వెళ్లాడు. టిఫిన్‌కి భార్య సంధ్య ఫోన్ చేస్తే సురేష్ ఫోన్ తీయకపోవడంతో స్నేహితుల ద్వారా వాకాబు చేయక ఈగలవానీపాలెం సమీపంలోని ఎర్ర బంధచెరువు పక్కన ఎల్లకిల పడి మృతి చెంది ఉండటానికి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు పక్కన పురుగుల మందు డబ్బా ఉన్నట్లు గుర్తించారు. సురేష ఇటీవల కొంత భూమి కొనుగోలు గృహ నిర్మాణం చేయడం వలన అప్పులు ఉండడం వల్ల మన స్థాపన గురై మృతి చింతాడ చెందాడా లేదా మరి ఏదైనా కారణాల వల్ల, మృతి చెంది ఉండవచ్చునేమోనని భార్య సంధ్య ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ తరలించి కేసును ఏఎస్ఐ సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న ఇల్లు లబ్ధిదారులకు రూ.5లక్షలు ఇవ్వాలి : సిపిఐ డిమాండ్

చోడవరం, జనవరి 31 ప్రభాతవార్త



చోడవరం మండలంలో వైఎస్సార్ జగన్ అన్న కాలనీలో ఇల్లు నిర్మాణం చేసేవాళ్ళకు రూ.లక్ష 80 వేలు చావట్లేదని ఆ డబ్బులతో పునాదులు కూడా నిర్మాణం చేపట్టడానికి చాలలేదని కనీసం లబ్ధిదారులకు రూ.5లక్షల ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తూ జగనన్న కాలనీలో లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం చేపట్టి 6న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపడతామని అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమాలక్ష్మి కాకరకాంతం చీర దేముడు ఎర్రవరం వరలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## దళితవాడల పౌరహక్కుల సమావేశం

యలమంచిలి, జనవరి 31 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పద్మరాజుపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతి నెల చివరి తేదీలో నిర్వహిస్తున్న దళితవాడల పౌరహక్కుల సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ బోధపు గోవింద్, సర్పంచ్ గొన్న బత్తుల శివ, ఎమ్మార్వో రాణి అమ్మాజీ పాల్గొన్నారు. ఎంపీపీ బోధపు గోవిందు మాట్లాడుతూ దళిత వాడలో గ్రామస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే మీ దగ్గరికి ప్రభుత్వ అధికారులందరూ వచ్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని అందువలన దళితవాడలోని ఉన్న ప్రజలు కుల వివక్ష, ఇతర ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారులకు తెలియజేయాలని వారు వాటిని ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపిస్తారని ఆ సమస్యను పరిష్కరించడానికి వీలు ఉంటుందని తెలియజేశారు. తాను గతంలో ఈ సమావేశంలో పాల్గొన్నప్పుడు రెండు ప్రధాన సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని అందులో ఒకటి కమ్యూనిటీ హాల్ మరొకటి స్మశాన వాటిక గురించి తనకు తెలియజేశారని వాటిని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు దృష్టికి తీసుకువెళ్లాలని త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. సర్పంచ్ రాజు, యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర, యలమంచిలి ఎంపీడీవో, రూరల్ పోలీసులు, ఉన్నత అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతంగా జరగాలి

జి.మాడుగుల, జనవరి 31 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. కుప్పం యువగళం పేరు మీద పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆది ఓర్వలేక వైసీపీ నాయకులు నారా లోకేష్ బాబుపై బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. నేను సీఎం అయితే ప్రతి యువతకు తోడుగా ఏటా జాబ్స్ క్యాలెండర్ విడుదల చేస్తామని జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరు మీద ప్రజలకు మోసం చేస్తున్నారని పాడేరు నియోజకవర్గం యువత దరుపున యువగళం పేరు మీద పాదయాత్ర జరుగుతుందని టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమెలి చిట్టిబాబు, మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. మండల ఉపాధ్యక్షులు పాటి బింబాబు, మండల ఆర్గనైజేషన్ కమిటీ పిన్నయ్య గెమ్మెలి పంచాయతీ పార్టీ అధ్యక్షులు మాతే లక్ష్మణ్ రావు, పాలమామిడి పంచాయితీ ఎంపీటీసీ అప్పారావు వంతల పంచాయితీ సూపర్ సర్పంచ్ కొండ బాబు వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి ఎంపీటీసీ జి.మాడుగుల ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చిన్న కొండబాబు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు మాజీ వైస్‌ఎంపీపీ సన్యాసినాయుడు లువ్వాసింగి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

### పీవో రోణంగి గోపాలకృష్ణపై గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ ఆరోపణ



చింతపల్లి జనవరి 31ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారంచడం చేతకావటం లేక, నిరసనలు తెలియజేస్తున్న వారిపై అక్రమ అరెస్టులు చేయిస్తే ఎవరు భయపడరని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ అన్నారు. మంగళ వారం ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా చింతపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల మరణాలపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని, ఆశ్రమ హాస్టల్స్ లో హెల్త్ వర్కర్లను నియమించాలని, డిగ్రీ, ఇంటర్ విద్యార్థుల అడ్మిషన్, ట్యూషన్ ఫీజులు ఐటిడిఏ చెల్లించాలని, గిరిజన విద్యార్థి, ప్రజా సమస్యలపై ఐటిడిఏ సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, న్యాయబద్ధమైన కోర్కెలను ఆమోదించాలని విద్యార్థి, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులను పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. వాస్తవంగా గిరిజన ఉద్యోగులను వేధిస్తూ గిరిజనులను గ్రీవెన్స్‌లో హేళన చేస్తున్న గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకిగోపాలకృష్ణను ప్రభుత్వం సరెండర్ చేయాలని ధనుంజయ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏజెన్సీలోని 47 వేల మంది కాఫీ రైతుల సొమ్మును ఐటిఐ డిఏపిఓ ఏ ఉద్దేశంతో చెల్లింపులో జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వాస్తవంగా పిఓ రోణంకి గోపాలకృష్ణపై అన్ని వర్గాల గిరిజనులందరూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. అందుకోసం ఇప్పటికైనా అటు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఐటీడీఏ పీవో తన తీరును మార్చుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే మంచిదని లేనిపక్షంలో పిఓ తీరుపై ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ చింతపల్లి డివిజన్ కార్యదర్శి పాంగి జీవన్ కుమార్, కార్తీక్ గిరిజన సంఘం నాయకులు కిల్లో సింహాచలం, మజ్జి రాంబాబు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నివారణకు చర్యలు: పెదబరడ సర్పంచ్ గోపాల్

చింతపల్లి జనవరి 31 ప్రభాతవార్త



పెదబరడ సచివాలయం పరిధిలో మురుగునీరు పోయేందుకు మురుగు కాలువల పేరుకుపోయిన పూడికను తొలగించడం జరిగిందని ఆ పంచాయితీ సర్పంచ్ సమిడి గోపాల్ తెలిపారు. మంగళవారం ఆ సచివాలయం గ్రేడ్-5 కార్యదర్శి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లు గ్రామస్తులతో కలిసి మురుగు కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువల్లో చెత్త, పూడిక నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోకు సన్మానం

గూడెంకొత్తవీధి జనవరి 31 ప్రభాతవార్త

గూడెంకొత్తవిది మండలంలో ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న ఎంపీ డీవో ఉమామహేశ్వరరావుని మండలంలో వైసిపి నాయకులు, అధికారులు దుశ్శలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపైఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ప్రాంత అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని అది గుర్తించిన కలెక్టర్ ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందించడం శుభపరిణామమని అన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూ మండల అభి వృద్ధికి సహకరించిన ప్రతి అధికారికి మంచి గుర్తింపు లభిస్తుందని అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన పైలా

మాడుగులో జనవరి 31 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం దండి సురవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన టిడిపి కార్యకర్త ఏడువాక కొండబాబును మాడుగుల నియోజవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల మృతి చెందిన పిఎసిఎస్ మాజీ సభ్యులు చిరుత పరదేశి కుటుంబాన్ని పైలా ప్రసాదరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. రూ.5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పైలా నాయుడు, పైలా యువసేన సభ్యులు గత్రెడ్డి కొండలరావు, కే కోటపాడు, చీడికాడ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బాది తాతారావు, ఎంపీటీసీ దారపు పెద్దనాయుడు, ఎక్స్ సర్పంచ్ వేపాడ నాగేశ్వరరావు, ఎక్స్ స్కూల్ కమిటీ చైర్మన్ కోన అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ వేపాడ భూలోక, వార్డ్ మెంబర్ వేపాడ అప్పారావు, తునివాల్స కొట్యాడ చిన్ననాయుడు, గండం సత్యారావు, దండ సురవరం పైలా యువసేన సభ్యులు పాల్గొన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 1 ఫిబ్రవరి 2023


# ఘనంగా శ్రీశారదాపీఠం వార్షిక మహోత్సవాలు

## ముగింపు కార్యక్రమానికి ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మంగళవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠం వార్షిక మహోత్సవాల్లో పాల్గొన్నారు. రాజశ్యామలా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రాజశ్యామలా అమ్మవారి దర్శనం కోసం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించడం ఇది రెండోసారని గవర్నరు గుర్తు చేసుకున్నారు. అమ్మవారి మిగతా11లో



# నవ్యభారతావని నిర్మాతలను తీర్చిదిద్దే బాధ్యత విశ్వవిద్యాలయాలు స్వీకరించాలి

## -పటిష్టమైన ఉన్నత విద్యవ్యవస్థతో దేశ అభ్యున్నతి సాధ్యం
## -సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సదస్సులో గవర్నర బిశ్వభూషన్ హరిచందన్



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

నవ్యభారతావని నిర్మాతలను తీర్చిదిద్దే బాధ్యతను విశ్వవిద్యాలయాలు స్వీకరించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. మంగళవారం బీచ్‌రోడ్డులో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సౌజన్యంతో ఏయూ నిర్వహిస్తున్న సౌత్ జోన్ వైస్ ఛాన్సలర్ మీట్ 2023 రీసెర్చ్ అండ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రాన్స్ఫర్మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ఉపకులపతులను ఉద్దేశించి మాట్లాడుతూ నాలెడ్జ్ సూపర్ పవర్‌గా లీడర్‌గా నేడు భారత్ నిలస్తుందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా విద్య రంగం వృద్ధి ఉపాధి అవకాశాలు పెంపు మెరుగైన వైద్య సేవలు దేశంలో పెరుగుతున్నాయిని అన్నారు. భారత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టం కలిగ ఉందని నాస్కామ్ స్పష్టం చేసిందన్నారు.నూతన విద్య విధానంలో భాగంగా పరిశోధనలకు ప్రాధాన్యత పెంపుదల చేయడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి ర్యాంకింగ్‌లలో అత్యుత్తమ స్థానంలో భారతీయ విశ్వవిద్యాలయాలు స్థానం సాధించాలని సూచించారు. విద్యార్ధులలో పరిశోధన మిగతా11లో

# పాలనా రాజధాని ఎంతెంత దూరం

## - సీఎం ప్రకటనతో మరో అడుగు ముందుకు- ఉగాదిలోపే గృహప్రవేశం - తరలివస్తే మౌలిక సౌకర్యాల కల్పనకు మల్లగుల్లాలే
## - ఐటీ సెజ్ భవనాలే దిక్కు - విశాఖలో రాజకీయ లబ్ధికీ ప్రయత్నం - ముఖ్యమంత్రి ప్రకటన కోర్టు ధిక్కారమే ప్రతిపక్షాలు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా చేయాలని ప్రయత్నిస్తున్న వైసీపీ ప్రభుత్వం తరపున స్వయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం వ్యూహాత్మక ప్రకటన చేయడంతో ఆ దిశగా మరో అడుగు ముందుకు పడినట్టయ్యింది. విశాఖను రాజధాని చేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యమని మూడేళ్లగా చెబుతున్నా, న్యాయపరమైన అడ్డంకుల కారణంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు వెనక్కి తగ్గాల్సి వస్తోంది. శాసన సభలో బిల్లును సైతం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. కోర్టు చిక్కులుపూర్తిగా తొలగిపోనప్పటికీ ఈ ఏడాది ఏప్రిల్ లోపు విశాఖ నుంచి పాలన మొదలు కాబోతుందని మంత్రులు బొత్స సత్యనారాయణ,గుడివాడ అమర్నాథ్ వంటి వారు పదేపదే ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. రాజధానిపై మంత్రులు, పార్టీ ముఖ్య నేతల వ్యాఖ్యలు ఒక ఎత్తు కాగా తాజాగా ముఖ్యమంత్రే ఢిల్లీలో ప్రకటించడం క్షణాల్లో దాన్ని పార్టీ వర్గాలు వైరల్ చేయడం ఒక వ్యూహం ప్రకారమే చేసినట్టు కనిపిస్తోంది. ఉగాదికి ముందే విశాఖలో నివాసానికి సీఎం సతీసమేతంగా గృహప్రవేశం చేయనున్నారని ఇప్పటికే జోరుగా ప్రచారం సాగుతుందని మార్చి 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించారని పార్టీ శ్రేణులు తెలియజేశారు. అయితే కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ని సీబీఐ ప్రశ్నించిన అనంతరం వేగంగా మారిన సమీకరణాల్లో ఈ



ముహూర్తం వాయిదా పడిందని వ్యతిరేక ప్రచారం మొదలవడంతో దాన్ని తిప్పికొట్టడం కోసం ప్రణాళిక ప్రకారమే గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సదస్సు కోస ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడే పరిపాలనా రాజధానిగా విశాఖను అభివర్ధిస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తాను కూడా రాబోయే నెలల్లో అక్కడకు తరలి వెళ్లనున్నానని ప్రకటించారు. మౌలిక సదుపాయాల మాటేమిటి అయితే రాజధానికి కావాల్సిన హంగులు, ఆర్భాటాలు ఏమీ లేకుండానే విశాఖలో పాలన మొదలుపెడతారా అనేది ఇప్పుడు అందర్నీ వేధిస్తున్న ప్రశ్న. విశాఖలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ రాజధానికి అవసరాలు తీర్చే స్థాయిలో లేవు. దీనికోసం ప్రత్యేకంగా భవన నిర్మాణాలు కూడా ఏమి జరగలేదు. ఐటీ సెజ్‌లో ఖాళీగా ఉన్న భవనాలను రాజధాని అవసరాల కోసం వాడుకుంటామని టీటీడీ చైర్మన్,పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి చెప్పారు. మిలినియం టవర్స్ సహా ఐటీ సెజ్‌లో ఇంతకుముందు అనుకున్న భవనాలను వివిధ కార్యాలయాల కోసం వాడనున్నారనేది ఆయన మాటల బట్టి తెలుస్తోంది కొన్ని ప్రైవేటు భవనాలను కూడా దీని కోసం పరిశీలిస్తున్నారు. ఇప్పటికిప్పుడు రాజధాని తరలితే ఏమేరకు సదుపాయాలు ఉన్నాయనేది తెలుసుకోవడానికి తాడేపల్లి లోని సీఎం కార్యాలయానికి విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునను పలుమార్లు పలిపించుకుని సీఎంవో వర్గాలు చర్చించాయి. ఒకేసారి తరలి వచ్చినట్లైతే సౌకర్యాలు సరిపడవు కాబట్టి దశలవారీగా ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాలు తరలించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం రాజకీయంగా బలోపేతమవడమూ లక్ష్యమే దాదాపుగా ఎన్నికల సంవత్సరంలో తరలించడానికి రాజకీయ కారణం కూడా ఉందని మిగతా11లో

# జీవీఎంసీ గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా

## - పూర్ణామార్కెట్, ముడసర్లోవ పార్క్ స్థలాలను వైసీపీ నాయకుల పరం కాకుండా కాపాడుకుంటాం
## : టీడీపీ పార్టీ నాయకులు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్ణామార్కెట్‌ను పీపీపీ పద్ధతి ద్వారా అభివృద్ధి చేయుటకు కౌన్సిల్ సమావేశంలో అజెండాగా పెట్టడం జరిగిందని అనానరు. దీనివలన ఎన్నో ఏళ్ళుగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులు నష్టపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అదేవిధంగా 283 ఎకరాల ముడసర్లోవ పార్క్ స్థలాన్ని పీపీపీ పద్ధతి కానీ ఇది ఏ-2 విజయసాయిరెడ్డికి ధారాదత్తం చేసేందుకవ అని, ఏ-2 విజయసాయిరెడ్డికి ఎప్పటినుంచో మురసర్లోవ పార్క్ స్థలంపై కన్నుడిందని ఇందులో భాగంగా 15 కోట్ల





రూపాయలతో ముడసర్లోవ పార్క్ స్థలం చుట్టూ జీవీఎంసీ గోడ నిర్మిస్తుంది అని ఇప్పుడు కుట్ర భయటపడిందని అన్నారు ప్రజలు ఆస్తులను కాపాడేందుకు ఈ ధర్నాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, గీతం అధినేత ఎం శ్రీభరత్, టిడిపి దక్షిన నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి, భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు చిక్కల విజయ్, రాష్ట్ర పార్టీ నాయకులు లోడగల కృష్ణ, పుచ్చవిజయ్‌కుమార్, ఆరేటి మహేష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంటా అప్పలకొండ, నూకరాజు, మద్దిల మిగతా11లో

# గోశాలలో నూతనంగా షెడ్ నిర్మాణం ప్రారంభించిన టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

## న్యాయపరంగా రెండు నెలల్లో పంచగ్రామాల భూసమస్య పరిష్కరిస్తాం





సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరాహాలక్ష్మి నృసింహస్వామి వారి నృసింహావనం గోశాలలో నూతనంగా నిర్మించిన షెడ్ మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ గోవులను సంరక్షించడం అందరి బాధ్యత అని ఆలయం దేవుని దర్శించిన తరువాత గో దర్శనం చేసుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్టే మిగతా11లో

# ఏప్రిల్ లోపే విశాఖ నుంచి పాలన

## -అనేక ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయి
## -ఏపీ ప్రభుత్వ గెస్ట్‌హౌస్ నుంచైనా సీఎం పాలన సాగించొచ్చు
## : టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వెల్లడి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



విశాఖలో సీఎం ఎక్కడుంటారన్నది సమస్య కాదు అని వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ లోపు రాజధాని తరలింపు ఉంటుందన్నారు. అనేక భవనాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. విశాఖ నుంచే పరిపాలన జరుతుందని స్పష్టీకరించారు. ఏపీ రాజధాని విశాఖేనని సీఎం జగన్ ఇవాళ ఢిల్లీలో తమ వైఖరిని బలంగా చాటారు. వైసీపీ నేతలు కూడా ఈ అంశంలో మరింత స్పష్టత నిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ లోపు విశాఖకు రాజధాని తరలింపు ఉంటుందని వెల్లడించారు. రాజధాని మార్పు పై తాము విశాఖ గర్జన సభలోనే స్పష్టం చేశామని తెలిపారు. ఏ ప్రిల్ లోపు న్యాయపరమైన సమస్యలు ఓ కొలిక్కి వస్తాయని భావిస్తున్నామని విశాఖ నుంచే పరిపాలన జరుగుతుందని చెప్పారు. విశాఖ ముఖ్యమంత్రి వస్తే ఎక్కడుంటారన్నది సమస్య కాదని అనేక ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. భీమిలి రోడ్డులో ఖాళీగా ఉన్న ఐటీ కంపెనీలను ప్రభుత్వ భవనాలగా ఉపయోగించుకుంటామని తెలిపారు. సెక్రటేరియట్‌గా వినియోగించుకోదగిన భవనాలు కూడా అక్కడ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పైగా వుడాకు సంబంధించిన భవనాలు కూడా ఉన్నాయని వివరించారు.

# విశాఖ విమానాశ్రయంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఘన స్వాగతం

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

ఒకరోజు పర్యటలో భాగంగా రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మంగళవారం ఉదయం 10.40 నిమిషాలకు విశాఖపట్నం విమానాశ్రయంకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డిసిపి ఆనంద్‌రెడ్డి, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ 10.50 నిమిషాలకు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగే కార్యక్రమానికి బయల్దేరి వెళ్ళారు.



# వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పేడాడ



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఏప్రిల్ నెల నుంచి విశాఖ పరిపాల రాజధానిగా పరిపాలన సాగిస్తుమన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం మిగతా11లో

# ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా రమేష్ ప్రసాద్ కొనసాగింపు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రమేష్‌ప్రసాద్ పదవీకాలాన్ని మరొక ఏడాది పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రమేష్‌ప్రసాద్ 2020లో ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జనవరి 2024 వరకు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఆపరేషన్స్ డైరెక్టర్‌గా రమేష్‌ప్రసాద్ పదవీకాలం పొడిగించడంతో సంస్థ అధికారులు, ఉద్యోగులు, వివిధ యూనియన్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# జిఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

## -కంపెనీ రియాక్టర్ పేలడంతో ప్రమాదం - ఇద్దరు మృతి, ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో గల జీఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ కంపెనీ రియాక్టర్ పేలడంతో ఇద్దరు మృతి చెందగా ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగగానే భయంతో కార్మికులంతా పరుగులు తీశారు. పెద్దఎత్తున మండల రావడంతో వీటిని అదపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కర్మాగారంలో ఉన్న కార్మికులను బయటకు పంపిస్తున్నారు. కార్మికులు ప్రమాదంపై ఆందోళన చెందడంతో పలువురు అస్వస్థత గురయ్యారు. ప్రమాదానికి గల మిగతా11లో



# మహిళా పోలీసులు ఆరోగ్యంతో ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది





అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ వారి సతీమణి డాక్టర్ శ్వేత మహిళా పోలీసులు ఆరోగ్యంపై అవగామణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మిగతా11లో

## నేల మీద నుంచి... బల్లెక్కిన చదువులు

### ఉపాధ్యాయుల చొరవతో పిల్లల్లో ఆనందం

పాయకరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త

వార్త ప్రభావం



స్థానిక కొత్త హరిజనవాడలోని కొంతమంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులుచొరవతో నేలచదువుల నుంచి విముక్తి లభించింది. జనవరి 28వ తేదీన కొత్తహరిజనవాడ పాఠశాలలో విద్యార్థులు నేలచదువులు అనే శీర్షికన ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ ఉన్నతాధికారి నుంచి ఎలాంటి స్పందన లేదు సరికదా ఈ సమస్యను విద్యాశాఖ అధికారులు అస్సలు పట్టించుకోలేదు. కానీ కొత్తహరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాతవార్తలో వచ్చిన వార్తా కథనంపై స్పందించి సోమవారం నుంచి విద్యార్థులు చదువుకునేందుకు బల్లలు ఏర్పాటుచేశారు. నేల మీదనుంచి విద్యార్థులు బల్లల మీదకూర్చుని విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులు కష్టాలను అర్థం చేసుకుని ఇప్పటికైనా ఉపాధ్యాయులు చొరవ చూపడంపై నేలమీద కూర్చుని విద్యను అభ్యశించే విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు విజయభాను చొరవతో విద్యార్థులు బల్లల మీద కూర్చుని చదువుకునే అవకాశం ఏర్పడింది. విద్యార్థుల విషయంలో విజయభాను తీసుకున్న చొరవ అభినందనీయబల్లల మీదకూర్చుని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు

## మ్యాథ్స్‌టాలెంట్ టెస్టులో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో శ్రీప్రకాష్ విద్యార్థులు అనకాపల్లి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచారు. అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ మాథ్స్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో గతేడాది నవంబర్ నెలలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టునందు శ్రీప్రకాష్ విద్యార్థులు 8వ తరగతికి చెందిన సిహెచ్ సాయిహేమంత్, 6వ తరగతి విద్యార్థిని ఎన్‌లాస్య అనకాపల్లి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను విద్యాసంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి, హెచ్‌ఎం డివిశ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## పిఎల్‌పురం విఆర్వో భాస్కరనాయుడు సస్పెండ్

### - జిల్లాకలెక్టర్ రవి ఉత్తర్వులు - వివాహిత మహిళా లైంగిక వేధింపు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న విఆర్వో

పాయకరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త



పిఎల్‌పురం గ్రామంలోని సాయిలక్ష్మి అనే వివాహిత మహిళను లైంగికంగా వేదించిపిఎల్‌పురం విఆర్వో భాస్కరనాయుడును సస్పెండ్‌చేస్తూ జిల్లాకలెక్టర్ రవిఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులను పాయకరావుపేట తహశీల్దార్‌కు మంగళవారం అందాయి. గతరెండు నెలలుగా పిఎల్‌పురం విఆర్వో భాస్కరనాయుడు తనను లైంగికంగవేధిస్తున్నారని సాయిలక్ష్మి అనే వివాహిత మహిళ తహశీల్దార్ అలాగే పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన రెవెన్యూ అధికారులజిల్లాకలెక్టర్ రవి దృష్టికి లైంగిక వేధింపుల సమస్య తీసుకెళ్ళారుదీంతో స్పందించిన కలెక్టర్ విఆర్వో నాయుడ్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వివాహిత మహిళలైంగిక వేధింపు కేసులో పిఎల్‌పురం

### విఆర్వోనాయుడుపై డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ విచారణ

పాయకరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త



పిఎల్‌పురం విఆర్వో భాస్కరనాయుడు తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ పాయకరావుపేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ మంగళవారం విచారణ చేపట్టారు. పిఎల్‌పురం గ్రామంలో బాధితురాలు సాయిలక్ష్మిని కుటుంబసభ్యులను విచారించారు. ఈ సంధర్భంగా బాదితురాలు సాయిలక్ష్మి తనకు ప్రభుత్వస్థలం, పక్కాగృహం ఇవ్వాలంటే తనకు లైంగికంగా సహకరించాలవిఆర్వో వేదింపులకు గురిచేసాడని చెప్పారు. అదేవిధంగా నీకు భర్తలేడు కదా అన్నీ నేనచూసుకుంటానని నాదగ్గరికి వచ్చేయమని గత రెండునెలలుగా వేదిస్తున్నాడని విఆర్వో వేదింపులభరించలేక పోలీసులను ఆశ్రయించినట్టు బాధితురాలు సాయిలక్ష్మి, డీఎస్పీకి తెలిపారు.అదేవిధంగా గ్రామంలో పలువురిని విఆర్వో వ్యవహారశైలిపై విచారించారు. ఈ సంధర్భంగాడిఎస్పీ ప్రవీణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ బాధితురాలు సాయిలక్ష్మి ఫిర్యాదు మేరకువిచారణ నిర్వహిస్తున్నామని విచారణ ద్వారా నిజనిజాలు తెలుసుకుని అనంతరం విఆర్వోపైచర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ అప్పలరాజు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## వచ్చే ఖరీఫ్‌కు రూ.500 కోట్లు పంట రుణాల లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు

పాడేరు, జనవరి 31,ప్రభాతవార్త



వచ్చే ఖరీఫ్ కాలంలో రైతులకు రూ. 500 కోట్లు పంట రుణాలు అందించడమే లక్ష్యమని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బ్యాంకర్లు,చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహకఅభివృద్ది సంస్థ, వ్యవసాయ శాఖ,డిఆర్‌డిఎ అధికారులతో 2022-23 ఆరిక సంవత్సర రుణ ప్రణాళికలు అమలుపై మంగళవారం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.వార్షిక రుణ ప్రణాళికలు స్వల్పకాలిక వ్యవసాయ రుణం, వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రబీకి రూ/-447 కోట్లు రుణలక్ష్యంగా నిర్ణయించగా 200 కోట్లు రుణాలు ఇవ్వగాని మిగిలిన రూ. 231 కోట్లు రుణాలు అందించాలని జిల్లాలో రైతులకు సులువు అందించి ప్రోత్సాహించాలని సూచించారు.ముద్రా రుణాలు,ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం,ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ది పరిశ్రమల క్రమ బద్దీకరణ పథకం,జగనన్న జమ్మదీవెనలు పథకాలు నెం కల్పించాలని రుణాలు అందజేయాలని కలెక్టర్ అన్నారు.రైతులకు పంటలకు రుణాలు అందిస్తున్నారని భూములకు కావని బ్యాంకర్లు గుర్తించాలని అన్నారు.ఏ సంఘం సహాయక సంఘాలకు పొదుపును మించి రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు.మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ అందించాలని సూచించారు.రుణాలు మంజూరులో జాప్యం చేయకుండదన్నారు.దరఖాస్తు చేసిన వారికి అర్హత మేరకు రుణాలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.రైతులకు రూ/- 4లక్షల 60 వేల రుణాలు పంపిణీ-అటవీ హక్కు పత్రాలు పొందిన గిరిజన రైతులకు డిజిట్ల కేంద్ర సహకార బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు.ఒక్కొక్క రైతుకు 20వేల రూపాయలు చొప్పున 23 మంది రైతులకు నాలుగు లక్షల 60 వేల రూపాయల పంట రుణాలు అందించారు. రుణాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు.ప్రభుత్వ బీమా పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 18 నుండి 70 సంవత్సరాల వయస్సు కలిగిన వారు 20 రూపాయలు బీమా ప్రీమియం చెల్లిస్తే 2లక్షల బీమా పరిహారం వస్తుందని కలెక్టర్ తెలిపారు.18 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఏడాదికి 346 రూపాయలు చెల్లించి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజనా పథకంలో చేరితే 2లక్షల రూపాయలు వ్యక్తిగత బీమా పరిహారం చెల్లిస్తారని ఆయన తెలిపారు.అటల్ పెన్షన్ యోజనలో నమోదు చేసుకున్న వారికి నెలకు వెయ్యి నుండి ఐదు వేల వరకు పెన్షన్ పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాల సహాయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు.స్వయం ఉపాధి పథకాలలో ఆర్థికాభివృద్ధి సాధించాలని శిక్షణ పొంది గిరిజనులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.పిఎంఇజిపి పథకంలో వ్యవస్థాపక అభివృద్ధి పై శిక్షణ పూర్తి చేసుకున్న 38 మందికి ధృవపత్రాలను కలెక్టర్,ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. జిల్లాకు మంజూరైన సూక్ష్మ పరిశ్రమలప్రోత్సాహక కార్యక్రమం భారతీయ ఋణ పరిశ్రమల అభివృద్ది బ్యాంకు సౌజన్యంతో అమలు చేస్తున్న కార్యదరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆమోదించారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి,యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ కె.నటరాజ్,ఎపిజివిబి ఆర్ఎం దినకర్,ఎల్‌డిఎం రవితేజ్,మెప్మాపిఐ టి.శ్రీనివాసరావు,సిడ్బి సిఇఓ ఎస్.జగన్మాదరావు,డిసిసిబి సిఇఓడివిఎస్ వర్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం ఎడి నవీన్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి మురళి తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

నర్సీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. సుమారు 14 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ మేళాకు హాజరయ్యారు. నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుండి అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. సుమారు 520 మంది అభ్యర్థులు ఈ మేళాకు హాజరు కాగా వారికున్న అర్హతను బట్టి వివిధ కంపెనీలలో 102 మంది అభ్యర్థులను ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు స్థానిక రిషి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోన సతీష్ అభినందిస్తూ ఎంపిక పత్రాలను అందించారు. జాబ్‌మేళాకు అధ్యాపకుల బృందం సహాయ సహకారాలు అందించారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా దామమల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తుల ఊరేగింపు

గొలుగొండ జనవరి 31,ప్రభాతవార్త



భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ధారమకొండ శ్రీ ఉమాధారామల్లేశ్వరస్వామి ఉత్సవమూర్తుల గ్రామ సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ అల్లు సత్యనారాయణ తెలిపారు. ధారమకొండలో స్వామివారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ సందర్శనకు స్వామివారు సతీ సమేతంగా బయలుదేరుతున్నారని అన్నారు. భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి ఊరేగింపును దిగ్విజయంగా నిర్వహించుటకు సహకరించాలని కోరారు. ధారమకొండలో మేళతాళాలతో బయలుదేరి కొత్తపాలెం, గొలుగొండ, ద్వారకానగరం, జోగంపేట కూడలి మీదుగా గ్రామాల పెంట స్వామివారు భక్తులకు దర్శనం కల్పిస్తూ పాంగ్నపేట, పాతమల్లంపేట మీదుగా మరలా గుడికి చేరుకుంటారని అన్నారు. కావున భక్తులు గ్రామాల వెంట స్వాగతం పలికి హారతులు ఇవ్వాలని తెలియజేసారు. ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు అధికారులు పాల్గొంటారని అన్నారు.

## క్రీడా స్ఫూర్తి-క్రమ శిక్షణతో భవిష్యత్‌కు బంగారు బాట

### చింతూరు ఎఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి

చింతూరు జనవరి 31 ప్రభాతవార్త



యువత క్రీడా స్ఫూర్తి, క్రమ శిక్షణతో తమ భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని చింతూరు ఎఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చింతూరులో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన యువతకు పలు సూచనలు చేశారు. క్రీడలు, పోటీ పరీక్షల కోసం యువతకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చింతూరుకు చెందిన స్థానిక యువకుడు జే వెంకటరత్నం పోలీసు ఉద్యోగంలో కానిస్టేబుల్‌గా చేరి పోటీ పరీక్షల్లో పదోన్నతులు పొంది ప్రసుత్తం ఖమ్మం సమీపంలోని గార్లలో సిఐగా విధులు నిర్వహిస్తున్నాడు. మాతృ గడ్డపై మమకారంతో, తన స్నేహితుల సహకారంతో యువతను ప్రోత్సహించడం కోసం ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహించడం. వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తన గ్రామస్తులకు చేదోడు వాదోడుగా నిల్వడం, మానతవత్వాన్ని చాటుకోటవం ఆయన హాబీ.అందులో భాగంగానే జే.వెంకటరత్నం తల్లిదండ్రులు అయిన జూపల్లి లక్ష్మి-ఏసుదాసు మోమోరియల్ క్రికెట్ పోటిలనుగత 60 రోజులుగా చింతూరులో నిర్వహిస్తున్నారు. సుమారు 90 టీంలు పోటిపడగా కుమ్మూరు టీం మొదటిబహుమతి రూ॥40వేల నగదు గెలుపొందగా, ద్వితీయ బహుమతి చింతూరు బ్లూస్టార్ టీం రూ॥25వేలు గెలుపొందింది. నగదుతో పాటు మెడల్స్, షీల్స్, కప్‌లు అందించారు. ఈ కార్యక్రమములో చింతూరు ఎయస్‌పితో పాటు పోటి నిర్వహిణ ధాత సిఐ వెంకటరత్నం, చింతూరు ఎస్.ఐ.యాదగిరి, చిన్న,అక్బర్,గణేష్,నారాయణమాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో చింతూరు విద్యార్థినికి బంగారు పతకం

చింతూరు జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో చింతూరు చెందిన మధుచందన అనే విద్యార్థిని 81 కేజిల విభాగంలో బంగారు పతకం సాధించింది. క్రిష్టా జిల్లా జగ్గయ్యపేటలో జరుగుతున్న రాష్ట్రస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో చందనకు ఈ బహుమతి లభించింది. దాంతో చింతూరు వాసులు ఆమెను అభినందించారు.

## సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం

చింతూరు జనవరి 31 ప్రభాతవార్త

సిఆర్‌పిఎఫ్ డి141 బెటాలియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏడుగురాళ్ళపల్లి గ్రామంలో సివిక్‌యాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడుగురాళ్ళపల్ల. పేగ పంచాయితీల్లోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రామానికి వచ్చిన గ్రామస్తులకు దుస్తులు, తుప్పట్లు, సోలార్ లైట్లు, బకెట్లు,దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ కమలవీర్‌యాదవ్, చింతూరు ఎస్.ఐ.యాదగిరి మాట్లాడుతూ యువత చెడుమార్గాల వైపు పయనించకుండా మంచిగా చదువుకొని ఉన్నత శికరాలు అందుకోవాలని, ఎద్దైన సమస్యలు ఉంటె తమ దృష్టికి తీసుకొని వస్తె పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో సిఐఆర్‌పిఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### తొలిరోజు షిరిడీ సాయికి ప్రత్యేకపూజలు- యనమల దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలు

అన్నవరం, జనవరి 31 ప్రభాతవార్త



కాకినాడజిల్లా తొండంగిమండలం ఏవీనగరంగ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి, మహా గణపతి, సరస్వతి షిరిడీసాయిబాబా ఆలయంలో మంగళవారంనుంచి ఉత్స వాలుప్రారంభమయ్యాయి. మాజీ ఆర్థికశాఖామంత్రి యనమలరామకృష్ణుడు దంపతుల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన మంగళవారం మాఘమాసం దశమి పర్వదినసంధర్భంగా ఆలయంలో ఉన్న షిరిడీసాయి బాబా వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారుముందుగా కాకాడహారతి గణపతిపూజ పంచామృతాభిషేకం అర్చన సాయిబాబావారి సాంసత్యవ్రతాలు సరస్వతీదేవిపూజ శాస్త్రోక్తకంగా నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నహారపల్లకీసేవ ధూప్‌హారతి శేజ్‌హారతి తదుపరి అఖండహారతులు ఇచ్చారు. భక్తులకు ప్రసాదవితరచేసారు.

### యనమల ఆధ్వర్యంలో పూజలు

శ్రీవారి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు యనమలరామకృష్ణుడు దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అర్చకులుఅంకురార్పణ చేసారు. యనమల దంపతులతో దీక్షాధారణ గణపతిపూజ, ధ్వజారోహణం,మండపారాధన, 108కలశాలతో పూజ, హారతి, ధూపదీపనైవేద్య నీరాజన మంత్రపుష్పాలుసమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయఅర్చకులు శ్రీనివాస్, వెంకన్న. యనమలనాగేశ్వరరావు,పిఆర్వో అరిగెల నర్సింహమూర్తి భారీగా భక్తులు పాల్గొన్నారు

## తమ ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత

### రక్షిత్ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వరరావు

పరవాడ, జనవరి 31, ప్రభాతవార్త



తమ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ఆరోగ్యం, సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత అని రక్షిత గ్రూప్ ఫార్మాపరిశ్రమల ఛైర్మెన్ రామేశ్వరరావు అన్నారు. మంగళవారం ఫార్మాసిటిలోగల రక్షిత పరిశ్రమలో ఛైర్మెన్ రామేశ్వరరావు జన్మదినవేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షిత గ్రూప్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఇండస్ హాస్పటల్ వారిచే గుండెకు సంభందించిన అన్ని పరిక్షలు ఉద్యోగులు, కార్మికులుకు నిర్వహించగా అవసరం అయిన వారికి వైద్య చికిత్సలకు సహాయసహకారాలు అందిస్తాననని రామేశ్వరరావు తెలిపారు.ఉద్యోగస్తుల్లో కొందరికి నగదు బహుమతి కూడా అందించారు. మరికొందరికి కళ్లజోళ్లు పంపిణీ చేసారు.రక్షిత పరిశ్రమల జియం దొరబాబు, 4యూనిట్‌ల డిపార్టుమెంటు హెడ్‌లు,ఉద్యోగులు, కార్మికులు, పలు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, రామేశ్వరరావు స్నేహితులు, శ్రేయోభిలాషలు సమక్షంలో కేక్ కట్‌చేసి పుట్టునరోజు వేడుకలు జరుపుకోగా కార్యక్రమంకు హాజరైన వారందరు రామేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా రామేశ్వరరావు మాట్లాడుతూ తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని అంటు తమ సంస్థ ద్వారా తమ ఉద్యోగులు, కార్మికులుతో పాటు కష్టాల్లో ఉన్న తమ శ్రేయాభిలాసులకు సంక్షేమ ఫలాలు అందించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.

## ఘనంగా సంపత్ వినాయక స్వామి వార్షికోత్సవం

పరవాడ, జనవరి 31, ప్రభాతవార్త



భక్తులు కోరిన కోర్కెలు తీర్చె దేవ దేముడు వినాయకుడని జనసేన నాయకులు గొన్న రమాదేవి అన్నారు. మంగళవారం వాడచీపురుపల్లి శివారు పందివానిపాలెం గ్రామంలో ఉన్న సంపత్ వినాయక స్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి ఆలయంలో జనసేన నాయకులతో కలిసి పెందుర్తి నియెజకవర్గ ముఖ్య నాయకులు రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నిర్వహించిన అన్నధాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రావాడ సర్పంచ్ మెటూరి సన్యాసినాయుడు, అర్జిల్లి అప్పలరాజు, పంది రాజు,బొంది ముత్యాలు,బొంది దుర్గారావు, సమ్మంగి అప్పారావు, చింతకాయల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే గదిలో ఐదు తరగతులు విద్యాబోధన

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారి వీధి గ్రామంలో జిపియస్ స్కూల్‌లో ఒకటో తరగతి నుండి ఐదోతరగతి వరకూ ఒకే గదిలో ఉపాద్యాయులు కె.శ్రీనివాస్, కె.అర్జమ్మ విద్యాభోధనను చేస్తున్నారు. కోసూరివారివీధి, జి.శరబవరం గ్రామాలకు చెందిన 14 మంది గిరిజన విద్యార్థులు, 13 మంది గిరిజన విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్నారు. 2001 సం.లో మొదటిగా ఈగ్రామంలో పాఠశాలను ప్రారంబించారు. ప్రస్తుతం మండలంలో నాడు..నేడు మొదటి విడత 22 పాఠశాలలు, రెండో విడత 36 పాఠశాలలు మంజూరు కాగా ఈపాఠశాల పేరు లేదు. ఇప్పటికైనా నూతన పాఠశాల భవనం మంజూరు చేయించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సుమిత్‌కుమార్‌ను గిరిజనులు కోరుతున్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన పోస్టల్ ఉద్యోగికి ఘన సన్మానం

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి బ్రాంచ్ పోస్టాఫీసు అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టమాష్టర్‌గా పనిచేస్తున్న ముప్వల కృష్ణ,గంగాభవాని దంపతులను రాజవొమ్మంగి సబ్‌పోస్టాఫీసులో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పెద్దాపురం ఐపిఓ లెక్కల నాయుడు, ఉద్యోగులు ముప్వల కృష్ణ దంపతులకు శాలువాని కప్పి పూలమాలలను వేసి జ్ఞాపికలను అందించి సత్కరించారు. పోస్టల్ శాఖ తరుపున రూ.3.20 లక్షలు చెక్‌ను ఐపిఓ కృష్ణకు అందించారు. కృష్ణకు పోస్టల్ కోపరేటివ్ తరుపున రూ.50 వేలు చెక్‌ను మేల్‌వాచర్ స్వామీజీ ఇచ్చారు. 45 సం.లు పాటు పోస్టల్ శాఖలో విశిష్ట సేవలను అందించి ప్రజలు మనన్నలను పొందిన వ్యక్తి కృష్ణ అన్ని ఐపిఓ అన్నారు. అనంతరం ఐపిఓ ప్రభాతవార్తతో మాట్లాడుతూ పెద్దాపురం పోస్టల్ బ్ డివిజన్ పరిధిలో గల 100 పోస్టాఫీసుల్లో తపాలా భీమా ఆర్.పి.యల్, పి.యల్.ఐ లుకలిపి కోటి లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మేల్ వాచర్ స్వామీజీ, సబ్‌పోస్టమాష్టర్ కె.ప్రసాద్, కాకర్లపూడి సీతారామరాజు (బాబు), సుబ్బరాజు, కె.వి.రమణ, అప్పారావు, అప్పలకొండ, 40 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 43 లక్షల కుటుంబాలకు ఉపాధిహామీ కల్పన

### రాష్ట్ర ఉపాధి హామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకూ 43 లక్షల కుటుంబాలకు 19కోట్ల 36 లక్షల ఉపాధిహామీ పనిదినాలను కల్పించి రూ.7వేల కోట్లు వేతనాలను వేతనదారులకు అందించడం జరిగిందని రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి పంచాయతీలో చిన్నయ్యపాలెం..దోనెలపాలెం రహదారికి ఇరుప్రక్కల నాటిన వనాలను పరిశీలిఇంచారు. రేవటిపాలెంలో ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్ళి పరిశీలించారు. జెడ్డంగి గ్రామంలో జీడిమామిడి వనాలు వద్ద జరిగిన కందక పనులు చూసారు. జెడ్డంఇగ గ్రామశివారున మడేరు ఆనకట్ట పైబాగంలో కుడివైపు ఉన్న పుంతరహదారి పనులను కొలతలు వేయించి రికార్డులను చూడంటం జరిగింది. రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో అన్ని పంచాయతీలకు చెందిన ఏడు రిజిష్టర్లు, జాబ్‌కార్డులను తనిఖీలు చేసారు. రాజవొమ్మంగిల్లో సం. జరిగిన ఉపాధిహామీ పనులు, చిన్నయ్యపాలెం.. దోనెలపాలెం గ్రామాల మధ్య సిసి రహదారికి ఇర్పుక్కల ఎవిన్యూప్లాంటేషన్‌ను తనిఖీ చేసారు. అనంతరం కిరణ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను ఏడాదికి ఒకేసారి మంజూరు చేయడం లేదన్నారు. వేతనాల భాద్యత కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం దే అని వెల్లడించారు. ఉపాధిహామీ పనులు వద్ద టెంట్లు, ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, పనిముట్లపై అడుగగా వీటి అవశ్యకతపై గతేడాది ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామన్నారు. ఉపాధిహామీ పనుల ప్రాంతాల నుండి ప్రతీ రోజూ రెండుసార్లు మస్తర్లు ఆన్‌లైన్‌లో వేయడంలో జరుగుతున్న శాంకేతిక సమస్య వలన వేతనాలు ఆగిపోయే పరిస్థితి జరుగుతుందని అడుగగా వాస్తవమే కాని ఆప్రాంతాల్లో పనిచేసే సిగ్నల్ కంపెనీల్లోకి మార్చే పద్ధతిని ఆలోచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ పోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్, రాష్ట్ర ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కె.సుధీర్, యంపిడిఓ కోసు బాపన్నదొర, ఏపిడి బాగ్యారావు, ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏ దుర్గశ్రీను, ఫీల్డ్‌అసిస్టెంట్లు కోపూరి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా వైసీపీ

ముంచంగిపుట్టు, జనవరి 31 ప్రభాతవార్త



అగ్ని ప్రమాద బాధితులకు అండగా వైసీపీ ప్రభుత్వం ఉంటుందని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ కేంద్రంలో కొన్ని రోజుల వ్యవధిలో షార్ట్ సర్క్యూట్ మండి బాసన్న, వెంగడ సుందరరావు ఇళ్ల దగ్ధం అవ్వడం, చెట్టు ఇంటిపై పడి కొమ్ము గాసన్న ఇంటిపైకప్పు పాడవ్వడంతో ఈ విషయం అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ దృష్టికి స్థానిక వైసీపీ నేతలు తీసుకువెళ్లడంతో ఇంటి పైకప్పు రేకులను ఎమ్మెల్యే సొంత సొమ్ముతో కొని నేతలకు అందజేశారు. దీంతో మంగళవారం వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, స్థానిక సర్పంచ్ రమేష్, వైసీపీ నేతలు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి 10 రేకుల చొప్పున పంపిణీ చేశారు. బాధితులంతా ఎమ్మెల్యే సహాయాంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిరంతరం వైసీపీ ప్రభుత్వం ఉంటుందని అగ్ని ప్రమాదం వల్ల ఇళ్లు దగ్ధమైన బాధితులకు ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నేతలు తిరుపతిరావు, దామోదరం, నాగేశ్వరరావు పాల్గన్నారు.

## ఆశ్రమ విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలి

ముంచంగిపుట్టు, జనవరి 31 ప్రభాతవార్త



ఈ నెల 1న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యా సంస్థలబంద్‌ను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నర్సయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక కళ్యాణ మండపంలో మంగళవారం ప్రజా సంఘాల నేతలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐటిడిఏ పీఓ దౌర్భాగ్య స్థితిలో దిగజారి పోలీసులతో శాంతియుత దీక్షను భగ్నం చేయడం, అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ, దీనికి నిరసనగా ఆశ్రమ విద్యాసంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.డోంబ్రు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.నారాయణ, కార్యదర్శి ఎంఎం శ్రీను, సిపీఎం మండల కార్యదర్శి పి.భీమరాజు, లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్ పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

ముంచంగిపుట్టు, జనవరి 31 ప్రభాతవార్త



కుష్టు వ్యాధిపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని కిలగాడ వైద్యాధికారిణి శిరీష అన్నారు. మండలంలో గల కిలగాడ పీహెచ్‌సీలో మంగళవారం కుష్టు వ్యాధిపై గ్రామాల్లో ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో వైద్యాధికారిణి కుష్టు వ్యాధిపై గ్రామాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వ్యాధి బారిన పడకుండా చైతన్య పరుస్తామంటూ వైద్య సిబ్బంది ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శిరీష మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ముందస్తుగానే గుర్తించడం వల్ల వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం సకాలంలో అందించడం జరుగుతుందని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తారని, కుష్టు వ్యాధికి సకాలంలో చికిత్స చేయడం వల్ల నయం అవుతుందని, వైకల్యాన్ని సైతం నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తారణ అధికారి కె.సుబ్రహ్మణ్యం, హెల్త్ సూపర్ వైజర్లు ఎఎన్ఎంలు, ఎంపిహెచ్ఎలు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల బకాయిలు చెల్లించాలి

ముంచంగిపుట్టు, జనవరి 31 ప్రభాతవార్త



గిరిజన కాఫీ రైతుల బకాయిలు 60 కోట్లు వెంటనే చెల్లించాలని గిరిజన సం ఘం జిల్లా కార్యదర్శి కె.పృధ్వీరాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం గిరిజన కాఫీ రైతులతో గిరిజన సంఘం నేతలు సమావేశం అయ్యారు. కాఫీ బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పృధ్వీరాజు మాట్లాడుతూ 2018 నుంచి 2023 వరకు 60 కోట్లు కాఫీ రైతులు బకాయిలు ఉన్నాయని వెంటనే అధికారులు చెల్లించాలని, మిరియాలకు జీసీసీ ద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని, లేని పక్షాన ఫిబ్రవరి 16న పాడేరు ఐటిడిఏ ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.నారాయణ, కార్యదర్శి ఎంఎం శ్రీను, నేతలు గాసి రాందొర, భీమరాజు, త్రినాథ్, భీమన్న, గణపతి పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించిన ఎండివో

నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మేజర్ పంచాయితీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజు మంగళవారం పరిశీలించారు. ఇవో పివిపి రాజశేఖర్ పర్యవేక్షణలో చూడముచ్చటగా తయారైన చెత్తనుంచి సంపదతో పాటు స్థానిక శిక్షణ కేంద్రం (ఎల్‌టిసి)ని క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఉప సర్పంచ్ వీసం అచ్చిరాజు (రాజు)లు ఉన్నారు.

## 4న మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ విస్తృత స్థాయి సమావేశం ఫిబ్రవరి 4న మండల పరిషత్ కారా ్యలయంలో జరగనున్నదని ఎండివో దెందుకూరి సీతారామరాజు మంగళవారం తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## బీచ్ రోడ్డులో కమిషనర్ ఆకస్మిక పర్యటన

విశాఖపట్నం జనవరి 31, ప్రభాతవార్త



విశాఖ జరగనున్న జి-20 సదస్సుకు వేదుతున్న నగర సుందరీకరణ పనుల్లో భాగంగా బీచ్ తీర ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్‌రోడ్డు నందు పలు పనులను సుందరంగా తీర్చి దిద్దవల్సిన పర్యావరణవేత్త నిపుణులు సూచించిన మేరకు మంగళవారం ఆయన ఆర్కే బీచ్ నుంచి రాడిసన్ బ్లూ హోటల్ వరకు అధికారులతో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చిలో నిర్వహించే జి-20 సదస్సుకు అధిక సంఖ్యలో ఎంతోమంది అతిథులు విదేశాల నుంచి విశాఖ నగరానికి వస్తున్నందున సందర్భంగా విశాఖ సాగర తీర ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని రోడ్లు, ఫుట్ పాత్‌లు, విద్యుత్ దీపాలు సెంటర్ డివైడర్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించడం, కొబ్బరి, సరుగుడు చెట్లను అవసరమైన చోట్ల ఏర్పాటు చేయడం గోడలకు వినూతనంగా ఆకర్షణీయమైన బొమ్మలతో రంగులు వేయడం వంటి పనులు చేపట్టాలని తీర ప్రాంతం వెంబడి పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖ కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకు ఉన్న సాగర తీరం విశాఖ నగరానికి మణిహారం అని తీర ప్రాంతాన్ని అతిథులకు ఆహ్లాదం కల్పించే విధంగా అబ్బుర పరిచేటట్టు నగరాన్ని సుందరంగా తయారు చేయాలని, సెంటర్ డివైడర్లలో ఉన్న మొక్కలను ట్రిమ్మింగ్ చేసి సుందరమైన ఆకృతులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్‌జీ శాస్త్రి, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి సురేష్, రెండవ జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాల్, కార్య నిర్వాహక ఇంజనీరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమరిడిమాంబ ఆలయం 23వ వార్షికోత్సవం

అగనంపూడి, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు కొండయ్య వలస గ్రామ ఆరాధ్య దేవత శ్రీమరిడిమాంబ ఆలయం వైభవంగా ఆలయ ముఖ్యార్యములు కాయగూరలతో ఎంతో ఆకర్షణీయంగా చేశారు. శ్రీ మరిడిమాంబ తల్లిని అలంకరణ చేసి తెల్లవారు జామున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి ఆరాధన చేసి తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాగణపతి ఆరాధన చేసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. శ్రీ వెంకటేశ్వర భజన బృందం వారిచే భజన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్ భారీ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు 4వేలు మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌పి శిష్యులు బృందంచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్ల కొండలరావు, బలిరెడ్డి సత్యనారాయణ, మరిసా రామచంద్రరావు, విందుల వరహాలు, కరణం సన్యాసిరావు, పాపారావు, సాయిన సన్యాసిరావు బలిరెడ్డి సత్యనారాయణ విందుల వెంకటరమణ ఆలయ కమిటీ నిర్వాహకులు బలిరెడ్డి శ్రీను, పిల్లా రవిప్రసాద్ పామెల వసంతరావు, కుందల అప్పలరాజు, అప్పారావు, బలిరెడ్డి శేఖర్ బుదిరెడ్డి కన్నారావు, మువ్వల రవి గోపాల మోహన్‌రావు, పట్టా రామకృష్ణ, సారాపు నర్సింగ్‌రావు, వంకర శ్రీను, కొండయ్యవలస పరిసర గ్రామాల నుంచి మహిళలు పురుషులు విశేషంగా పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి కన్నా అవినీతే ఎక్కువ

### మాజీ శాసనసభ్యుడు పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త



పరిశ్రమల శాఖ మంత్రిగా అనకాపల్లికి ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారో మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరిశ్రమల మంత్రి అయినా తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని మూసివేశారని ఆరోపించారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను దోచుకోవడం కోసం మంత్రి గుడివాడ స్కెచ్ వేశారని ఆరోపించారు. తుమ్మపాల షుగర్‌ఫ్యాక్టరీపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. మంగళవారం అనకపల్లి మండలం, కుంచంగ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ మూయడంతో వేలాది మంది చెరకు రైతులు రోడ్డునపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లివైకాపా నిరంకుశ పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వంపై పోరాడేందుకు 9261292612 నంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాసరావు, సబ్బవరపు గణేష్, పోలిన జగ్గారావు, పచ్చికూర రాము,పల్లెల నాగేశ్వరావు,పల్లెల శ్రీను, జ్యోతి, రొంగలి సూరిబాబు, రాయిశ్రీను, మాజీ జెడ్పీటీసీ పల్లెల గంగాధరావు, కుంచంగి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్‌లో నష్టదాయక కొత్త నిబంధనలపై సమీక్షించండి

### కేంద్రానికి లేఖరాసిన సిఆర్‌పిఎఫ్ సీతారాం



జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం ఆధీనంలో 27 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాలకు 2023-24 విద్యాసంవత్సరంలో ఆరో గరగతి ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించేందుకు నోటిఫికేషన్ ద్వారా ఇటీవల దరఖాస్తులను నవోదయ విద్యాలయ సమితి ఆన్లైన్ విధానంలో స్వీకరిస్తోంది. ఈ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఏ ఏడాది ఎన్నడూ లేని విధంగా ప్రవేశపెట్టిన నూతన షరతులు, నిబంధనలు, పెనుమార్పులు వారి తల్లిదండ్రులకు నష్టదాయకంగా ఉన్న విషయాన్ని ఆలిండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎసిఆర్‌పిఎఫ్) సౌత్‌జోనల్ (ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,కేరళ) రాష్ట్రాల కన్వీనర్ గొండు సీతారాం కేంద్ర ప్రభుత్వానికి, నవోదయ విద్యాలయ సమితి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు దీటైన లేఖల రూపంలో తీసుకువెళ్లినట్లు వెల్లడించారు. ఈ లేఖలో ఆయన ఎంట్రన్స్ టెస్ట్ రాసే విద్యార్థి 5వ తరగతి చదువుతున్న పాఠశాల ఉన్న జిల్లాలో మాత్రమే తండ్రికీ, విద్యార్థికి నివాసయోగ్య ధ్రువీకరణలు చేసేవే ప్రామాణికంగా అర్హులను నిబంధన విధించారని అన్నారు. దీంతో ఉద్యోగం చేసే తండ్రి వేరే జిల్లాలో నివసిస్తూ పిల్లలు చదువుతున్న జిల్లాలు వేరేగా ఉండడంతో రాష్ట్రంలో వేలాది, దేశంలో లక్షలాది మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హత లేకున్న అర్హత కోల్పోతున్నారన్నారు ఆవేదనతో ఉన్నారని గుర్తుచేసారు. స్టూడెంట్ ఆధార్‌కు మొబైల్‌ఫోన్ నెంబర్ అనుసంధానం ఉంటేనే దరఖాస్తు ఆన్లైన్ చేయడానికి అవకాశం ఉందని, లేకుంటే తిరస్కరణ గురౌతోందని ఈనోటిఫికేషన్ నిబంధనలు వల్ల లక్షలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్నందున వల్ల దరఖాస్తుల స్వీకరణ తేదీ గడువు ఈనెల 31 నుండి మరో 15 రోజులు పొడిగించాలని సీతారాం కోరారు.

## ఒకే సంవత్సరంలో రెండు ఐసీఓటీవై అవార్డులు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

దేశంలోనే అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదారులలో ఒకటి కియా ఇండియా, ఐసీఓటీవై 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ గా కియా కారు కు గౌరవం దక్కింది, ఈవీ6 గ్రీన్ కార్ అవార్డ్ 2023ని ఐసీఓటీవై ద్వారా గెలుచుకుంది. దీనితో ఒకే సంవత్సరంలో రెండు ఐసీఓటీవై అవార్డు గెలుపొందిన మొదటి బ్రాండ్ గా కియా గుర్తింపు పొందింది. ఎన్నో ఏళ్లుగా ఐసీఓటీవై అవార్డు నిర్వహించబడుతున్నాయి. ఇవి దేశంలో అత్యంత గొప్ప ఆటోమోటివ్ అవార్డ్ గా పేరు పొందాయి భారతదేశపు ఆటోమోటివ్ పరిశ్రమకు ఆస్కార్స్ గా కూడా సూచించబడతాయి. ఈ గుర్తింపు కోసం మా గౌరవ నియమితులు జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ అవార్డులు మా సాంకేతిక పరాక్రమం సామర్థ్యాలు, భారతదేశపు మార్కెట్ ను అర్థం చేసుకోవడం గురించి ఇది ఎంతగానో చెబుతుందని తెలిపారు.

## వేడుకగా నందమూరి శతజయంతి వేడుకలు

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త



పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని దాసరినారా యణరావు కల్చరల్ అకాడమి, విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపక అద్యక్షుడు పి.ఎ.భాస్కరరావు ఆధ్వర్యంలో సంయుక్తంగా చేపట్టిన నెలవారీ నిర్వహిస్తున్న ఎన్టీఆర్ కార్యక్రమాల్లో భాగంగా తొమ్మిదో నెల కార్యక్రమాన్ని ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిమిక్రి కళాకారుడు బేరి ఉమామహేశ్వరావుచే మిమిక్రీ, నగరానిక చెందిన పలువురు గాయని గాయకులచే సినీ సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సంఘసేవకులు కంచర్ల అచ్యుతరావు, సినీ నిర్మాత బాలాజీ నాగలింగం, సామాజిక వేత్త సన్‌మూర్తి సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్, కన్స్యూమర్ రైట్స్ ప్రతినిధి కుమార్‌నాయక్ తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళారంగానికి ఒక వెలుగుగా ఎన్టీఆర్ కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మహిళా నాయకురాలు డా.ఈతలపాక సుజాతి.వియలక్ష్మి. టి.భవాని, నందవరపు సోములు, నాగలింగం, ఉమామహేశ్వరరావు, కెప్టెన్ రామకృష్ణప్రగడ చౌదరినాయుడు, బగాది పాపారావు తదితరులను విశాఖ రత్న అవార్డులను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో పలువురు గాయనీ, గాయకులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

## రైటర్ చిత్ర యూనిట్ సందడి

### -లైబ్రరీలో పనిచేసే ఒక మధ్యతరగతి యువకుడు రచయిత అవ్వాలనుకోవడమే రైటర్ చిత్ర కథ : హీరో సుహాస్

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ పతాకంపై నిర్మించిన రైటర్ (పద్మభూషణ్) చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ మంగళవారం ప్రముఖ హోటల్ నందు నిర్వహించారు. హీరో సుహాస్ మాట్లాడుతూ రైటర్ సినిమా ఫిబ్రవరి 3న విడుదతల అవుతుందన్నారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, భీమవరం, విశాఖ ప్రాంతాల్లో ప్రీమియర్ షోలకు మంచి స్పందన వస్తోందని అన్నారు. కలర్ ఫోటో సినిమా నచ్చిన వాళ్లకు ఈ సినిమా కూడా నచ్చుతుందని అన్నారు. హీరోయిన టీనా శిల్పరాజ మాట్లాడుతూ యూనిట్ అంతా అన్నవరం వెళ్లి వచ్చామని అన్నారు. నిర్మాతలు అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర మాట్లాడుతూ మేము వచ్చిన రోజే విశాఖ రాజధాని ప్రకటన రావడం సంతోషకరంగా ఉందన్నారు. దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ మాట్లాడుతూ కొత్త నటీనటులతో సినిమా కుటుంబ కథా చిత్రం అన్నారు. చూసిన వారే మళ్లీ మళ్లీ వస్తారని అన్నారు. ఈ సినిమా కథ ప్రకారం పూర్తిగా విజయవాడలోనే షూటింగ్ చేశామన్నారు. ఇందులో మూడు పాటలు వుంటాయని అన్నారు. లహరి మ్యూజిక్ సంస్థ ద్వారా ఆడియో విడుదల చేస్తున్నామన్నారు. సంస్థ అధినేత చందు మీడియా సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఐనాక్స్ థియేటర్లో ప్రీమియర్ షో ప్రదర్శించారు.

## 58వ వార్డులో ఆడారి ఆనంద్ చేతుల మీదుగా శంకుస్థాపనలు



గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త

పశ్చిమనియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా 58వ వార్డులో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. స్మార్ట్ సిటీ నిధులతో స్కూల్ అభివృద్ధి పరుచుటకు పిలకవాని పాలెం స్కూల్, ములగాడ స్కూల్, గుల్లలపాలెం గ్రామంలో స్కూల్, ఉప్పరకాలనీ సీసీ రోడ్డు, ములగాడ, పిలకవానిపాలెం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య, గులవిందల కృష్ణ, నమ్మి శ్రీను, వేణుగోపాలరెడ్డి, పెద్దాడ రమణ, శ్రీనివాస్‌రాజు, అప్పలరెడ్డి, ముకుంద, సత్యవతి, పిలకరమణ, చుక్క వరలక్ష్మి, చిన్నసత్యనారాయణ, పిలక ప్రసాద్, కోట కృష, నర్సింగ్, బాబూరావు, కృష్ణమూర్తి, రామారవు, గోవింద, అప్పారావు, సత్యనారాయణ, గాదె శ్రీను, సుబ్బలక్ష్మి, సత్యనందం, మీసాల పెంటారావు, గాలి సన్యాసిరావు, అప్పలరాజు, రాంబాబు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## గీతంలో ఎఎస్ఎమ్ఇ విభాగం ప్రారంభం



రుషికొండ, జనవరి 31, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి అనుబంధంగా అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఎఎస్ఎమ్ఇ) విద్యార్థి విభాగం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొ.వి శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు 140 సంవత్సరాల చరిత్ర కలిగి 135 దేశాలలో 85వేల మందికి పైగా సభ్యులు గల ఎఎస్ఎమ్ఇ విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఇప్పటికే పలు ప్రొఫెసనల్ క్లబ్‌ల ద్వారా విద్యార్థులను వృత్తి పరమైన సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ప్రొత్సహిస్తోందన్నారు. విద్యార్థులు తరగతి గదులకు, పుస్తక విజ్ఞానానికి పరిమితం కాకుండా నూతన సాంకేతిక అభివృద్ధి గూర్చి తెలుసుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అకడమిక్ వ్యవహారాల అసోసియేట్ డైరెక్టర్ డా. జయశ్రీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు వర్క్‌షాప్‌లు సదస్సుల ద్వారా కొత్త సమాచారాన్ని తెలుసుకుని అవకాశాలు పెంచుకోవాలని కోరారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎఎస్ఎమ్ఇ నిపుణుల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన కలిగిస్తున్నారని తెలిపారు. ఎఎస్ఎమ్ఇలో సభ్యత్వం ద్వారా ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని, పరిశ్రమలను సందర్శించే అవకాశం సదస్సులలో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. ఎఎస్ఎమ్ఇలో సభ్యులైన విద్యార్థులకు పారిశ్రామిక నిపుణులు మెంటార్‌గా ఉండి మార్గదర్శకం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో డిజిటలీకరణ విప్లవాత్మకమైన మార్పులకు కారణమవుతోందన్నారు. త్రీడీ, 4డి ప్రింటింగ్ పరిజ్ఞానతంతో పాటు డిజిటల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ స్మార్ట్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ డార్క్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. తాము చదివే కోర్ సబ్జెక్ట్‌పై లోతైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఎమ్ఇ భారతీయ వ్యవహారాల మేనేజర్ తానియా, అంతర్జాతీయ డైరెక్టర్ మల్హోత్రా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలు



### పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

అగనంపూడి, జనవరి 31, ప్రభాతవార్త

అగనంపూడి శిరిడి సియాబాబా 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు స్వామివారి పూజలో పాల్గొన్నారు. వృద్ధాశ్రమం, మెడికల్ క్యాంపు, సేవా అధ్యక్షులు కొయ్య వెంకటరపరిష్కరిస్తానని నాగిరెడ్డి, దాడి వీరభద్రరావు చెప్పారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మాజీ ఎపి టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి, వార్డు కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మిప్రసాదు, పూర్ణానందశర్మ, కమిటీ సభ్యుల కె.వెంకటరమణారెడ్డి, డి.వ్యాసశర్మ, జిశంభుడు, పిఎల్ఎన్ రాజుపి.సత్యనారాయణ, టోపిరాజుకిషోర్‌రాజు, మహిళా కమిటీ సభ్యులు కె.అరుణమ్మ, డి.సత్యలక్ష్మి, డి.లీలావతి, పద్మజారాము, సరోజమ్మ,ఎం.పద్మ, బి.సుజాత పాల్గొన్నారు.

## విద్యార్థులను డ్రగ్స్‌కు బానిసలు కాకుండా పటిష్ట ఏర్పాట్లు చేద్దాం

### బాలల హక్కుల కమిషన్ ఆదేశాలు



జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

విశాఖజిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా అన్ని రపభుత్వ శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలుచేపడుదామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షన కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్‌సభ్యులు గొండు సీతారాంలు అన్నారు. మంగళవారం ఎంవిపికాలనీ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలతో విశాఖ జిల్లాకు చెదినస్త్రీ, శిశు,సంక్షేమ శాఖ, ఎక్సైజ్‌శాఖ,, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పోఓలీసు, వైద్య, ఆరోగ్యశాఖ, డ్రగ్‌కంట్రోల్ అథారిటి, జిల్లాపరిషత్, చైల్డ్ వెల్ఫేర్‌కమిటీ, జువైనల్ జస్టిస్ బోర్డు, జిల్లా బాలల సంరక్షణ విభాగం, సీడ్ ఎన ఈజఒ సంస్థల అధికారులు ప్రతినిధులతో ప్రివెన్షన్ ఆఫ్ డ్రగ్స, మాదక ద్రవ్యాల దుర్వినియోగ, నివారణపై జాయింట్ యాక్షన్ ప్లాన్ రూపిందించడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సీతారాం మాట్లాడుతూ పిల్లలు, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు నిలువరిచడంలో జిల్లాలోని అన్ని శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. దీనికి జాయంట్ యాక్షన్ కమిటీ నిర్మాణాత్మక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు జారీచేస్తున్నామన్నారు. పాఠశాలలలకు, వివిధ హాస్టళ్ళకు దూరంగా మద్యం దుకాణాలు, బార్లు ఉండేటా ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ ఎక్కడి నుండి సరఫరా, రవాణాలు జరుగుతున్నాయో డేగ కళ్ళతో పర్యవేక్షించాల్సిన గురుతర బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. ఈ సమీక్షలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి, సిడబ్ల్యుసి చైర్మన్ రాధ, జజెబి మెంబర్ పి.సూర్యభాస్కర్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బెండపూడి శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖజాయింట్ డైరెక్టర్ డి.వి.రమన మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, జిల్లాపరిషత్ సిఇఒ పి.శ్రీరామ్మూర్తి, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉమాపతి, పోలీసు అధికారి కె.శ్రీనవాస్, డ్రగ్ కంట్రోల్ ఇన్‌సెక్టర్ ఎం.శ్రీనివాస్, సీడ్ ఎన్జీఒ కార్యదర్శి వి.ఎస్.రాజు, ఇన్‌చార్జి డిసిపిఒ రమేష్,, పిఒఎన్‌ఐసి మమత, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్నగిరి ప్రదక్షిణ మహోత్సవం

గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త



భెల్ కూడలి వద్ద గల శ్రీ వెంకటేశ్వర వినాయక దేవస్థానం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మూడు పర్యాయాలు స్వామి వారి ఉత్సవమూర్తులను గిరి ప్రదక్షిణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భజనలు, తప్పెడుగుళ్ళు, కోలాటములు, విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణంతో స్వామి వారికి 108కలశాలతో గిరి ప్రదక్షిణ చేశారు. ఈ కలశాలను బుధవారం స్వామి వారికి విశేష క్షీరాభిషేకం చేస్తామని సాయింత్రం శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ గంధ్రెడ్డి రామునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గిరి ప్రదక్షిణ చేసిన వైకుంఠంలో వేంచేసియున్న శ్రీమన్నారాయణ స్వామిని 108 దివ్యక్షేత్రములు ప్రదక్షిణ చేసిన ఫలితం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని కలిసిన చేనేత నాయకులు



గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త

హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ విశాఖ విచ్చేసిన సందర్భంగా విశాఖ జిల్లా చేనేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పప్పు రాజారావు చేనేత కులాల జీవన పరినామాల పై ఆర్థిక స్థితిగతులపై గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా చేనేత కులాలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రాధాన్యం ఇచ్చే విధంగా మీరు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి, చేనేత కులాల తరుపున కోరారు. కార్యక్రమంలో తెడ్లపు వెంకటేశ్వరరావు, కొప్పలరామ్‌కుమార్, డాక్టర్ బీపీఎస్ కళ్యాణి, నావాని సింహాచలం, మాడెం సూరిఅప్పారావు, గుదే రాజు, డాక్టర్ రాజు, డాక్టర్ మురళీ, గుదే వేణు, కట్టా రామారావు, చేనేత కులాల సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన పీవీ సురేష్

గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త



విశాఖ డెయిరీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కు 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మంగళవారం డెయిరీ ఆవరణలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చారు. కార్యక్రమంలో 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, దాడి సత్యనారాయణ(డిపో), పిల్ల కన్నబాబు, సంతోష్, అనిల్, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీదుర్గమాంబ, కుంచమాంబ అమ్మవార్ల పరస



గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం 60వ వార్డులో శ్రీశ్రీశ్రీ దుర్గమాంభ, కుంచమాంభ అమ్మవార్ల పరస సందర్భంగా వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని ఆ భగవంతునిని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు హార్షవర్ధన్ ప్రసాద్

గాజువాక, జనవరి 31, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గంలోని తుంగ్లాం గ్రామంలో కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో, గాజువాక హైస్కూల్‌రోడ్‌లో నాయుడు ఆధ్వర్యంలో, గంగవరం గ్రామంలో ధనరాజు, దానయ్య ఆధ్వర్యంలో, యారాడ గ్రామంలో సన్యాసిపాత్రుడు, అచ్చారావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో ప్రాంతాల్లో ఉన్న అనేక మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలకు టి.హార్షవర్ధన్‌ప్రసాద్ దంపతులు షష్టిపూర్తి సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంనకు గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, పులిచెర్ల రాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ చాలామంది ధనవంతులు ఉంటారు కానీ హార్షవర్ధన్ ప్రసాద్ బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలి, వారిని ఏ విధంగా



అభివృద్ధి చేయాలని నిరంతరం ఆలోచించే ప్రజా నాయకుడని కొనియాడారు. ఎలాంటి పదవులు ఆశించకుండా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆలోచించే వ్యక్తి హార్షవర్ధన్ అతని సహకారంతో ఎంతోమంది ప్రజా నాయకులను తయారు చేసిన వ్యక్తి హార్షవర్ధన్ ప్రసాద్, నిరంతరం పార్టీ కార్యకర్తలకు రక్షణ వలయముగా నిలిచే వ్యఇక్త అని అతనికి భగవంతుడు ఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఎల్లకాలం ప్రజా సేవలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పులిచెర్ల మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాండ్రంగి జయరాజ్‌నాయుడు, బంధం అప్పలరాజు, అండిబోయిన గురుమూర్తి, సత్యారావు, సన్యాసిరావు, అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

**# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.**

**O.A. No.1071/2022**

**Between:**

**Union Bank of India erstwhile Corporation Bank** Represented by its Authorized Officer and Senior Manager, D.No.29-2-35, G.Floor, Amaravathi Complex, Opp. Dist Court, Jagadamba Circle,Visakhapatnam-530020 **...APPLICANT BANK**

**And:**

**1. Bhogavarapu Divya Mai** (PAN No.CGJPB2562D), Rep by her father & Guaridian B.V K G PRASAD, D/o. B.VKG Prasad, Flat No.505, M M Paradise, Kommadi, Madhurawada, Visakhapatnam-530048 and two others

To:

**1st Defendant Bhogavarapu Divya Mai** (PAN No.CGJPB2562D), Rep by her father & Guaridian, B.V KG PRASAD, D/o. B.VKG Prasad, Flat No.505, M M Paradise, Kommadi, Madhurawada, and others Visakhapatnam-530048.

**.... DEFENDANTS**

**SUBSTITUTE SERVICE OF SUMMONS FOR PAPER PUBLICATION**

Whereas, OA/1071/2022 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 28-02-2023.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.25,53,599/- (Rupees Twenty Five Lakhs Fifty Three Thousand Five Hundred Ninety Nine Only)** (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-.

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) you shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **28/02/2023** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date 27-01-2023.**

**Signature of Officer Authorised to issue summons**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

## జీవ నియంత్రకాల వాడకం, జీడి మామిడి సమగ్ర పంట విధానాలపై శిక్షణ



అడ్డతీగల, జనవరి31, ప్రభాతవార్త

అడ్డతీగల మండల కేంద్రంలో గల వ్యవసాయ శాఖా కార్యాలయంలో జీవ నియంత్రకాల వాడకం, జీడి మామిడి సమగ్ర పంట విధానాలపై అడ్డతీగల గంగవరం మండలాలకు చెందిన వివిఏ, విహెచ్ఏలకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.టి. క్రాంతికుమార్, ఉద్యాన విభాగం డా.ఎన్.చిరంజీవిల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీవ నియంత్రకాల వాడకం వాటి ఉపయోగాలు, జీవ నియంత్రకాలతో విత్తనశుద్ధి, నారుశుద్ధి, నారుమడిలో వాడు విధానం, పశువుల పెంటలో ట్రైకోడర్మ వృద్ధి చేయు విధానం, ప్రధాన పంట పొలాల్లో వాడే విధానంపై శిక్షణ నిర్వహించారు. అడ్డతీగల మండల వ్యవసాయ అధికారి సువర్ణ కుమారి మాట్లాడుతూ ముఖ్యమైన పంటలైన జీడి మామిడి, అరటి, పత్తి, వరి పంటలలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు తెలియజేయాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. అడ్డతీగల గంగవరం మండలాలకు చెందిన వివిఏలు, విహెచ్ఏలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం సమావేశం



పీఎం పాలెం, జనవరి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన బీవీకే కాలేజ్ దగ్గర గల పౌర గ్రంథాలయంలో ఉత్తరాంధ్ర సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జడ్జ్ బొడ్డేపల్లి రామారావు విచ్చేసి అతిథులుగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ససపల అన్నాజీరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే రామకృష్ణ నాయుడు విజయనగరం జిల్లా అధ్యక్షులు జి. అప్పలనాయుడు మాస్టర్ వెంకట్రావు మన్యం జిల్లా నుండి రాఘవరావు రమణ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం.ఎల్లారావు హాజరయ్యారు. ముందుగా జ్యోతిరావు పూలే ఫోటోకి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తదుపరి సమావేశంలో ఏ జెండాగా త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి నియామకంపై చర్చ ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రిటైర్ జడ్జ్ సంఘం సలహా కమిటీ ఛైర్మన్ బొడ్డేపల్లి రామారావు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ పేరు ప్రతిపాదించారు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సేవా సంఘాన్ని అందరి సహాయ సహకారాలతోనే విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నామని సంఘం కోర్ కమిటీ తీర్మానం మేరకు బీసీల అభ్యుదయానికి నేను ఎమ్మెల్సీగా నిలబడడానికి సిద్ధంగా ఉన్నానని అందరి సహాయ సహకారాలు నాకు పూర్తిస్థాయిలో అందించాలని ఆకాంక్షిస్తున్నాను. కోటా రమేష్ సిహెచ్ వెంకటేశ్వర రావు బి.లక్ష్మి కొయ్య రామకృష్ణ అక్కు నాయుడు కర్రి రామ జి.వెంకట్రావు కొణతాల రాధాకృష్ణ పి.సత్యనారాయణ కె.కాత్యాయని పాల్గొన్నారు.

## గడపగడప కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను ఉగాదిలోగా పరిష్కరించాలి : శాసనసభ్యులు ముత్తం శెట్టి



ఆనందపురం, జనవరి 31, ప్రభాతవార్త

గడపగడప కార్యక్రమంలో కార్యక్రమం గుర్తించిన సమస్యలను ఉగాది లోపు పరిష్కరించాలని భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశ మందిరంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడున్నర ఏళ్ళ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయం ఏర్పాటుచేసి సంక్షేమ రాజకీయాల కులమతాలకు అతీతంగా అందించారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన పనులు ఉగాది కల్లా పూర్తి చేయా లనీ, లేని యెడల ఉపేక్షించేది లేదన్నారు. మూడున్నర ఏళ్లలో భీమిలి నియోజకవర్గానికి రూ.1200 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, జడ్పీటిసి కోరాడ వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ వైస్‌చైర్మన్ భువన అప్పలనాయుడు వైస్‌ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి, ఎంపీడీవో లవరాజు, తహశీల్దార్ లోకవరపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు నారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, మండల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం



యలమంచిలి, జనవరి 31 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ సచివాలయం రామారాయుడుపాలెం గ్రామంలో మంగళవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ బోద్దు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న పరిపాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాల ద్వారా వారికి చేకూరిన లబ్ధి గురించి వివరించారు ప్రధానంగా అర్హత ఉండి ఏదైనా పథకాలు అందని కుటుంబాలకు తక్షణమే వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని, ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయాన్ని ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు గురించి మరియు వారికి ఏదైనా సమస్య ఉంటే తక్షణం అధికారులకు తెలియజేసే విధంగా విధులు నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ప్రతి శాఖ సంబంధించిన అధికారులు ఇక్కడే ఉన్నారని వారి సమక్షంలోనే మీ సమస్యను పరిష్కరించానికి వీలుంటుందని ఎవరు ఎవరికి భయపడకుండా తనకు ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ, యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర రూరల్ అధ్యక్షుడు శ్రీనాథ్, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రారంభమైన అన్నా క్యాంటీన్



యలమంచిలి, జనవరి 31 ప్రభాతవార్త

పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో రెండవ రోజు మంగళవారం అన్నా క్యాంటీన్ ఐదు రూపాయలకే భోజనం టిడిపి ఎన్నారై విభాగం ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఐదు రూపాయలకే భోజన పథకాన్ని గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని దానిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడంతో సోమవారం నుండి ఈ కార్యక్రమాన్ని తిరిగి యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించడం జరిగిందని రెండో రోజైన మంగళవారం పార్టీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ రైతు అధ్యక్షులు కొటారు సాంబశివరావు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆడేవ్ నాగేశ్వరరావు టౌన్ పార్టీ సెక్రటరీ ఆడారి రమణబాబు ట్రస్ట్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, బి.శ్రీనివాసరావు, టౌన్ యువత అధ్యక్షులు పప్పు రమణ, రామకృష్ణ, గొర్లె బాబూరావు కరణం రవికుమార్ గుర్రాల రాము సాగర్ హుస్సేన్ భీశెట్టి చిన్నారావు సుబ్బయ్య నాయుడు రాగూర్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్



చోడవరం జనవరి 31 ప్రభాతవార్త

చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు సతీ సమేతంగా గజపతినగరంలో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ శుద్ధ దశమి మంగళవారం పురస్కరించుకొని వారు స్వామివారి దర్శించుకుని పెద్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు కాళ్ల శంకర్రావు, దొడ్డి సాయి సూర్య అప్పారావు ఆయనను సత్కరించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం సత్యారావు, చిన్నయులు సహకారంతో మంగళవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ ప్రతినిధులు చెప్పారు.

## హెల్మెట్ ధారణపై ప్రచారం



మధురవాడ, జనవరి 31 ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీలో ద్విచక్ర వాహన దారులు 2022 సం.లో వారి ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించ కుండా ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యి తలకు గాయాలయ్యి 147 మంది మరణించారని ఈ వీరు అందరూ హెల్మెట్ ధరించి ఉంటే వారు ప్రాణాలు కోల్పోకుండా ఉండి చిన్న చిన్న గాయాలతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడే వారని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ళ అప్పారావు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పక హెల్మెట్లు ధరించి సురక్షిత ప్రయాణం సాగించాలని కోరారు. దీనికి సం బంధించి కంచరపాలెం అన్ని ప్రధాన కూడలిలో దృశ్య శ్రావణ వాహనం ద్వారా, ట్రాఫిక్ పోలీసులు ప్లే కార్డులు ప్రదర్శన ద్వారా వాహనదారులను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ జంక్షన్, కాకాని నగర్, ఎన్ఏడి కూడలి, రామన్న కాలనీ జంక్షన్, పంజాబ్ హోటల్ జంక్షన్, బిర్లా జంక్షన్, భర్మా జంక్షన్, తాటిచెట్లపాలెం జంక్షన్, కంచరపాలెం మెట్టు, ఊర్వశి జంక్షన్, మర్రిపాలెం జంక్షన్, కూరవ మొదలగు ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో ప్లే కార్డ్స్‌ని వాహన దారులకు చూపించడం ద్వారా వారిలో హెల్మెట్ ధరించటంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా చైతన్య పరుస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్లు విధిగా ధరించి ప్రయాణం సాగించి ప్రమాదలకు గురి కాకుండా ఉండాలి అని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐలు ఉల్ హక్, వాసుదేవరావు, పాపారావులు, హెచ్‌సి సుబ్బారావు, కానిస్టేబుల్ మోహన్ పాల్గొన్నారు.

## పేదల ఆర్థిక అభివృద్ధికే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



జి.మాడుగుల, జనవరి 31 ప్రభాతవార్త

పేదల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జి.మాడుగుల మండలం బీరం గ్రామ సచివాలయం పరిధిలోని అనర్బ, బీరం, తాడేవీధి, సలిమి మురంగి, గుదలం వీధి, బీరం కొత్తవి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొత్తం 345 గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం గురించి వివరించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో భాగంగా ఈ మూడున్నరేళ్ల కాలంలో అనేక రోడ్లను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. గ్రామపంచాయితీలో గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. దీని ద్వారా పార్శకమైన పాలనను అందించేందుకు జగనన్న నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అవినీతికి తావలేని పాలన అందించేందుకు జగన్మోహన్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.

## శ్రీ ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన బూడి



మాడుగుల, జనవరి 31 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లిలో మహేశ్వరి దేవి తీర్థ మహోత్సవ గోడ పత్రికను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం తారువ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని ఉమామహేశ్వర దేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఐదు రోజుల కార్యక్రమానికి మంత్రిని ఆహ్వానించారు. మాజీ ఎంపీపి కీలపర్తి భాస్కరరావు, వైసీపీ పార్టీ నాయకులు బూరె బాబూరావు పాల్గొన్నారు.

## భారత నిర్మాణ సేవ ట్రస్ట్‌కు వివేకనంద అవార్డు



మాడుగుల జనవరి 31 ప్రభాతవార్త

మాడుగుల కేంద్రంగా పనిచేస్తున్న భారత నిర్మాణ సేవ ట్రస్టుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డును అందజేశారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో 30న హైదరాబాద్ కూకట్‌పల్లి శాంతినగర్ భారత్ వికాస్ పరిషత్ ఆడిటోరియంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ చెప్పారు. ఆయన చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు. విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సీఈవో సత్యవోలు రాంబాబు మాట్లాడుతూ దేశంలో నలుమూలల నుండి 3000 అప్లికేషన్లు రాగా కేవలం 30 మందిని మాత్రమే ఎంపిక చేసి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్‌గా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ అవార్డును మాడుగుల ట్రస్ట్ సభ్యులు ముప్పా బుచ్చయ్య చౌదరి, గౌరీపట్టపు మహేష్ కుమార్, సాయికుమార్ మట్ట అందుకున్నారు. గౌరీపట్టపు మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడో మారుమూల గ్రామం అయిన మాలాంటి పల్లెటూరులో చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి మాకు ఈ అవార్డును అందించిన విశ్వగురు ఓల్డ్ రికార్డ్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. బివి లక్ష్మీనారాయణకి ఉత్తరాంధ్ర స్పెషల్ స్వీట్ అయిన మాడుగుల దంగేటి మూర్తి హల్వాని అందించారు. మంగళవారం ట్రస్ట్ సభ్యులు శ్రీనాథు శ్రీనివాసరావు, కుక్కర మోదకొండగ పుట్టా బలరాం ట్రస్ట్ సభ్యులు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జగనన్న ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వాలి



చోడవరం జనవరి 31 ప్రభాతవార్త

చోడవరం మండలంలో వైఎస్సార్ జగన్ అన్న కాలనీలో ఇల్లు నిర్మాణం చేసే లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష 80 వేలు చాలట్లేదని ఆ డబ్బులతో పునాదులు కూడా నిర్మాణం చేపట్టడానికి చాలలేదని కనీసం లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం చోడవరం జగనన్న కాలనీలో లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం చేపట్టి ఫిబ్రవరి ఆరో తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపడతామని ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమాలక్ష్మి కాకరకాంతం చీర దేముడు ఎర్రవరం వరలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన

### నేడు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి... ప్రజా సంఘాల ఐక్యవేదిక



పాడేరు,జనవరి31,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పిస్తూ, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, నినాదాలు చేశారు. 1న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ప్రజా సంఘాల ఐక్యవేదిక తెలిపారు. వారు మాట్లాడుతూ ఐటీడీఏ గేటు ముందు శాంతియుతంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 43వ రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుంటే, అధికారులు పోలీసులతో అక్రమంగా ప్రజా సంఘ నాయకులను అరెస్టులు చేయించడం చాలా దుర్మార్గమని, విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలు అరికట్టాలని, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలని, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్, ట్యూషన్ ఫీజులు ఐటిడిఏ చెల్లించాలని, అదేవిధంగా పెదబయలు తహసీల్దారు మృతిపై సమగ్ర విచారణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని, బాధ్యులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని, గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులను ప్రజాప్రతినిధులను హేళన చేస్తున్న ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలని, విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థి సంఘాలను మీడియా ప్రతినిధులను ఆశ్రమల్లో అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన సర్కులర్ తక్షణమే రద్దు చేయాలని, విద్యార్థుల మరణాలపై ప్రజా సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, ఆశ్రమ హాస్టల్స్ అక్రమ డిప్యూటేషన్లు తక్షణమే రద్దు చేయాలని పైన పేర్కొన్న డిమాండ్లపై సుదీర్ఘంగా 43 రోజులుగా శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి ప్రజాసంఘ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం తగదని, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించేంతవరకు తమ పోరాటం ఆపేది లేదని, అధికారులు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, తమ డిమాండ్లపై స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాస్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీ లక్కు, వేదిక నాయకులు బత్తిరి నరేష్, చిన్నారావ్, నిరుద్యోగుల సంఘం అధ్యక్షులు ఖర్జ వై కుమార్, లత కుమారి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణకై ధర్మస్థలిలో సంకల్ప దీక్ష : యుటిఎఫ్



పాడేరు, జనవరి 31,ప్రభాతవార్త

ఉద్యోగులు ఉపాధ్యాయుల జీవిత భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తానని ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేర్చకపోగా ఇప్పుడు మరో కొత్త పెన్షన్ విధానం గ్యారంటెడ్ పెన్షన్ విధానం అమలు చేస్తామని ప్రతిపాదించడం ఉద్యోగులు ఉపాధ్యాయులకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గ్యారెంటీ పెన్షన్ విధానం వల్ల సిపిఎస్ విధానంలో కంటే కొద్దిపాటి ప్రయోజనాలు అదనంగా చేసినప్పటికీ అది ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం భద్రతా కలిగించేదిగా లేవన్నారు. ఈ విధానం కూడా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మరొక ప్రతిరూపమే తప్ప మరేది కాదు రెగ్యులర్ ఉద్యోగాల కల్పన తగ్గిపోతున్న కొలది పాత పెన్షన్ విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా పడే భారం కూడా లేదన్నారు. గ్యారంటెడ్ పెన్షన్ విధానం ఆలోచన విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ ఫిబ్రవరి 3న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలో ధర్మస్థలి ప్రాంగణంలో సంకల్ప దీక్ష సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు పలువురు మంత్రులను ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులను ఆహ్వానించడం నున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నది సంకల్ప దీక్ష సభకు పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం పోస్టర్ (కరపత్రం) విడుదల చేయడం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి కే రఘునాథ్ జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ ఎల్ నారాయణ ఆడిట్ కమిటీ కన్వీనర్ మెంబర్ ఎస్.కర్రిబాబు జిల్లా కౌన్సిలర్ సోమెలి శ్రీరాములు, ఎస్.బాలకృష్ణ, జి.దుక్కులు పాల్గొన్నారు.

## మోసపూరిత ప్రకటన : సిపిఐ(ఎం)

పాడేరు, జనవరి31,ప్రభాతవార్త

రాజధానిని, ముఖ్యమంత్రి నివాసాన్ని వైజాగ్‌కు మారుస్తానని జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటన మోసపూరితం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. మూడు రాజధానులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఉపసంహరించుకున్నారని ఆయన గుర్తు చేశారు. హైకోర్టు అమరావతి రాజధానిని అభివృద్ధి చేయాలని ఆదేశించిందని, హైకోర్టు తీర్పును ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ సుప్రీం కోర్టు తిరస్కరించిందని అప్పలనర్స అన్నారు. కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో వుండగా ముఖ్యమంత్రి ప్రకటన కోర్టు ధిక్కరనే అవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నివాసం మారినంత మాత్రాన ఒరిగేదేమీ ఉండదని ఉత్తరాంధ్రకు నిధులిచ్చి అభివృద్ధి చేయకుండా, విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేస్తుంటే, రాజధాని పేరుతో మోసం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమరావతిని అభివృద్ధి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అప్పలనర్స అన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీరాజు 2న అరకువేలీ రాక

పాడేరు, జనవరి31,ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఫిబ్రవరి 2న అరకువేలీలో పర్యటించనున్నారని బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు పేర్కొన్నారు. అరకువేలీలో జరగనున్న బిజెపి జిల్లా కార్యవర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు రానున్నారని కావునా అల్లూరి జిల్లాకు చెందిన 22 మండలాల బిజెపి మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లా మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు అలాగే రాష్ట్ర నాయకులు 300మంది పాల్గొనాలని రాజారావు కోరారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా ఇన్‌చార్జి పరశురామ్ రాజు, మాజీ ఎంపీ గీత, మాజీ ఎంపీ ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.


## శిశు మరణాలపై సీరియస్‌గా స్పందించండి : కలక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జనవరి 31,ప్రభాతవార్త

జిల్లాలో శిశు మరణాలపై సీరియస్‌గా స్పందించాలని, శిశు మరణాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ వైద్యాదికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటి నుండి శిశు మరణాలు సంభవిస్తే సంబంధిత వైద్యాధికారులు భాధ్యత వహించాలని హెచ్చరించారు. అనవసరంగా జిల్లా ఆసుపత్రికి, కెజిహెచ్‌కు రిఫర్ చేయడాన్ని మానుకోవాలని, సహేతుకమైన కారణం లేకుండా రిఫర్ చేస్తే చర్యలు తప్పవని, ఇక్కడ లేని సౌకర్యాలు అక్కడ ఏమి ఉన్నాయని, ఇక్కడ, అక్కడా కూడా చిన్న పిల్లల స్పెషలిస్టులు సేవలు అందిస్తున్నప్పుడు రిఫర్ చేయడం దేనికని, రిఫర్ చేయటం వాళ్ళ మరో మూడు గంటలు పైగా సమయం వృధా అవుతుందని, ఆ సమయం మరణానికి దారి తీసే అవకాశం కలుగుతుందని విశ్లేషించారు. రిస్క్ భరించటానికి ఇష్టపడక బాధ్యతలనుండి తప్పించుకోవటానికే రిఫర్ చేస్తున్నట్లుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, స్థానిక స్కానింగ్ కేంద్రాలలో అర్హత గల డాక్టర్ల పర్యవేక్షణ పరిశీలించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అర్హత గల డాక్టర్లకు అవసరమైన శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. ఆర్.ఎం.పి డాక్టర్లు, ఇతర ప్రవేట్ డాక్టర్లతో, ఎఎన్ఎం, ఆశాలతో సమావేశమై తగు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నాటు మందుల వాడకంపై తగు అవగాహన కల్పించాలన్నారు. ఏదేమైనప్పటికీ శిశు మరణాలు లేకుండా చూడటమే ప్రధాన అంశంగా పరిగణించి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.జమాల్ బాషా, అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్, డి.సి. హెచ్.ఎస్., జిల్లా క్షయ నియంత్రనాధికారి డా.పి విశ్వేశ్వరనాయుడు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.శంకర్ ప్రసాద్, డా. కృష్ణారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ప్రభావతి, పాడేరు, అరకు, చింతపల్లి ఏరియా ఆసుపత్రుల చిన్న పిల్లల వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లీలా మాధవ స్వామి వారి కళ్యాణం



మాధవధార, జనవరి 31 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం దేవస్థానంకు ఉప ఆలయమైన మాధవ దారలో వెలసిన శ్రీ లీలా మాధవస్వామి వేణుగోపాల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లుగా దేవస్థాన అధికారులు తెలియజేశారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని బుధవారం ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం 6 గంటలకి సింహాచలం దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో మాధవస్వామి ఆలయ అర్చకులు పర్యవేక్షణలో స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మాధవధార పురవీధులలో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు జరుగును. భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు.

## నడకదారుల ఆక్రమణలపై అవగాహన ర్యాలీ



మాధవధార, జనవరి 31 ప్రభాతవార్త

కంచరపాలెంలో ఫుట్పాత్, నడకదారుల అక్రమాలపై అవగాహన ర్యాలీ కార్యక్రమం జోన్-5 జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలు కంచరపాలెం ఏరియాలో చేపట్టారు. ఫుటపత్‌లను, నడకదారులను ఆక్రమించి వ్యాపారాలు సాగి స్తున్న వ్యాపారుల వద్దకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సెక్రటేరియట్ ప్లానింగ్ సిబ్బంది, కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఫుట్పాత్ అక్రమణలపై అవగాహన కల్పించేందుకు ఒక ర్యాలీ జీవీఎంసీ జోన్ 5 జోనల్ కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, ఏసీపీ రమణ మూర్తి ఆధ్వర్యంలో కంచరపాలెంలో నిర్వహించారు. నడకదారులను ఆక్రమించ రాదని అవి రోడ్డుపై నడిచి వెళ్లే వారి కోసం నిర్దేశించబడినవని వాటిని ఆక్రమించి వ్యాపారాలు సాగిం చుట నేరమని తెలుపుతూ ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. ఫుట్పాతులు, నడకదా రులు కేవలం నడిచి వెళ్లే పాదాచారుల కోసం ఉద్దేశించినవని వాటిని ఖాళీగా ఉంచి పాదచారులు నడక సాగించడానికి తొడపడాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వ్యాపారులకు అవగాహన కలిగించారు. ఫుట్ పాత్, రోడ్ల ఆక్రమణలు ఉపేక్షించేది లేదని ఫుట్ పాత్, రోడ్ల అక్రమణలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జీవీఎంసీ ప్లానింగ్ ఏసీపీ జోన్ 5 రమణమూర్తి, ట్రాఫిక్ సిఐ మళ్ళ అప్పారావు, జోన్ 5 టౌన్ ప్లానింగ్ అధికారిణి శ్రీలక్ష్మి, కంచరపాలెం, మర్రిపాలెం, జ్ఞానపురం ప్లానింగ్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ఎవరికి రద్దు చేయకండి.. మండల సర్వసభ్య సమావేశంలో అవంతి



భీమునిపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

సాకులు చూపించి సంక్షేమ పథకాలు రద్దు చేయకూడదని పథకాల కొనసాగించాలని భీమిలి ఏమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దంతులూరి వాసురాజు అధ్యక్షుడు జరిగింది. సమావేశంలో సభ్యులు పించలను రద్దు చేస్తున్నారని, ఇంటి స్థలం, కరెంటు యూనిట్లు పెరిగాయని పింఛన్లు రద్దు చ్చేస్తున్నారని సర్పంచులు ఎంపీటీసీలు చెప్ప డంపై ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. పింఛన్లు రద్దు చేయొద్దని అన్ని యధా విధిగా కొనసాగించాలని చెప్పారు. వచ్చే వేసవిలో ఏ గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా మిషిన్ భగీరథ నిధులు వెచ్చించి మంచినీటి సమస్య లేకుండా చూడాలని అవంతి ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశించారు. మండల కార్యాలయ ప్రాంగణలో జాతీయ నాయకుల విగ్రహాలు ఉండగా జాతీయ నాయకుల కార్యక్రమంల జరగటం లేదని గత మీటింగ్లో అడగ్గా దానిపై నివేదిక సమర్పించమని ఎమ్మె ల్యే ఆదేశించగా ఎండిఓ వెంకటరమణ కార్యక్రమం చేపడుతున్నామని తప్పుడు నివేదిక సమర్పిం చడంపై జడ్పిటిసి గాడు వెంకటప్పుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని అవంతికి తెలిపారు. మండల సమావేశంలో సభ్యులు కాని వారు రావడంపై టిడిపి ఎంపీటీసీ కోరాడ రమణ వివరణ కోరారు.పంచాయతీలో పనులు సంబంధిత ఎంపిటిసికి చెప్పడం లేదని కోరాడ రమణ చేప్పారు. భీమిలి మండలం నారాయణరాజుపేటలో పంచాయతీ రోడ్లు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ కాదా సూర్యనారాయణ కోరారు. అన్నవరం పాఠశాలలో నలుగురు టీచర్స్ బదిలీ చేశారని టీచర్స్ లేని పాఠశాల ఇంకెందుకని మూసేయండి అని సర్పంచ్ చెప్పారు. భీమిలి మండల ఉపాధ్యాయులు ఖాళీల వివరాలు చెప్పాలని అవంతి శ్రీనివాసరావు అధికారులను కోరారు. వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, ఎ.ఎమ్.సి. చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, దాట్ల పెదబాబు, వివిధ శాఖల అధికా రులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ఏది..?

### సర్వసభ సమావేశంలో సర్పంచులు నిలదీత

ఆనందపురం, జనవరి 31, ప్రభాతవార్త

గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజల వద్దకు వెళ్లి ముఖం చూపించుకోలేకపోతున్నామని సర్పంచులు సర్వసభ సమావేశంలో నిలదీశారు. ఆనందపురం మండలం పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పలు శాఖలు అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై మాట్లాడగా తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు అడ్డుతగిలి మాట్లాడుతూ మూడేళ్లుగా గ్రామపంచాయితీలో మంచి నీటి కుళాయిలు గాని, రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న గ్రామాల అభివృద్ధి జరగలేదన్నారు. భీమన్న దొరపాలెం సర్పంచ్ బంటుకుమారి చిన్న మాట్లాడుతూ బంటుమేరకలో మంచినీటి ట్యాంకు కూలడానికి సిద్ధంగా ఉందని వీటిపై అనేకసార్లు ఫిర్యాదులు చేసిన నిధులు పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. పాలవలస సర్పంచ్ నాగోజు అచ్చి యమ్మ నరసమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ బిల్డింగ్ సిద్ధంగా ఉందని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం కాలేదు అన్నారు. బీపీ కల్లాలు సర్పంచ్ కోన పైడిరాజు శ్రీను మాట్లాడుతూ పంచాయితీలో ఇచ్చిన జగనన్న కాలనీ స్థలం ఇల్లు నిర్మాణానికి అనువుగా లేదని వేరే చోటికి మార్చాలని కోరారు.

## సికిల్ సెల్ బాధితులకు మెరుగైన వైద్యం అందించండి : జిల్లా కలెక్టర్

పాడేరు, జనవరి 31,ప్రభాతవార్త

జిల్లాలో సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో హుకుంపేట మండలం మజ్జివలసలో నిర్వహించనున్న వైద్య అవగాహన శిబిరం ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ గాయత్రి విద్యాపరిషత్ ఆసుపత్రి అండ్ రీసెర్చ్ కేంద్రం సికిల్సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించటానికి ముందుకు రావటం, హుకుంపేట మండలాన్ని దత్తత తీసుకోవటం మంచి పరిణామమని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే వి.సహాయ్ ద్వారా సర్వే చేయించామని, డాటా కూడా అందుబాటులో ఉందన్నారు. జి-ట్రై-బాల్ సంచాలకులు, గాయత్రి విద్యాపరిషత్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ఎస్.రజని, అదనపు పర్యవేక్షకులు ప్రొఫసర్ డా.వి.ధర్మారావులు మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధికి ఐదు సంవత్సరాల వరకు చికిత్స అందించకపోతే అనేక మరణాలు సంభవిస్తాయని, ముందుగానే గుర్తించి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యాశాఖాధికారి డా.పిరమేష్, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యుఒ రజని, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.జమాల్‌బాషా, అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్, డి.సి.హెచ్.ఎస్., జిల్లా క్షయ నియంత్రనాదికారి డా.పి.విశ్వేసర నాయుడు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.శంకర్ ప్రసాద్, డా.కృష్ణారావు పాల్గొన్నారు.

# రక్తదానం.. కాపాడిన ఓ రోగిప్రాణం
## అనిశెట్టి చిరంజీవి, బి.శివరామరాజుల దయాగుణం

కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త



ఒక్కో సమయంలో చేసే చిరుసాయం ఓ పెనుఫలితాన్ని చేకూర్చుతుంది. కొంతకాలంగా అనారోగ్యానికితోడు రక్తహీనతతో బాధపడుతున్న ఈ రోగికి దాతలు సమకూర్చిన రక్తం ఆ రోగిప్రాణాన్ని కాపాడిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పంచాయితీ, గంగవరం గ్రామానికిచెందిన సాగిన రామకృష్ణ భార్య సాగిన రాజేశ్వరి గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొంతుదున్నారు. ఈమెకు అత్యవసరంగా రక్తం కావాలంటూ వైద్యులు కోరడంతో సమయానికి రక్తదాతలులేక బాధితులు అందోళన చెందుతుండగా విషయం తెలుసుకున్న మంప మాజీఎంపిటిసి బి.శివరామరాజు, అ విషయాన్ని టిడిపినేత, టిఎన్‌టియుసి పాడేరునియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన అనిశెట్టిచిరంజీవి తన సొంతనిధులతో విశాఖపట్నం ఎఎస్‌రాజా బ్లడ్‌బ్యాంకు నుండి రక్తాన్ని రప్పించి వైద్యులకు అందజేయడంతో వైద్యులు వెనువెంటనే చికిత్సచేయడంతో రోగికి ప్రాణాలు దక్కాయి. ఈ విషయం తెలుసుకున్న పలువురు అనిశెట్టిచిరంజీవి, బి.శివరామరాజుల మానవతాధృక్పధాన్ని కొనియాడుతున్నారు.

# 'యువగళం'ను ఆప ప్రయత్నించారు.. విఫలమయ్యారు
## అభివృద్ధిపై వైసిపి ఆత్మవిమర్శ చేసుకోవాలి-టిడిపి చురక



కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త

యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అంటే వైసిపిప్రభుత్వానికి భయంతో ముచ్చెమటలు పట్టాయికాబట్టే 29 నిబంధనలు విధించి పాదయాత్రను ఆపేప్రయత్నం చేశారంటూ టిడిపినేతలు ఎఎంసి మాజీడైరెక్టర్ దుచ్చరిచిట్టిబాబు, లోతాభీమరాజు, టిఎన్‌టియుసి పాడేరు ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి, బషీర్‌ఖాన్, మంప మాజీఎంపిటిసి బి.శివరామరాజు ధ్వజమెత్తారు. వైసిపిపాలనలో అసలు అభివృద్ధి జరిగిందో? లేదో? ఆపార్టీనేలతే ఆత్మవిమర్శచేసుకోవాలన్నారు. తమ నిధులను సిఎంజగన్ పక్కదారి మళ్లించారని వైసిపి సర్పంచులు, ఎంపిటిసిలు మనోవేదనకు గురవుతున్న విషయం వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. నిత్యావసరధరలు పూర్తిగా అకాశాన్నంటాయని, పెట్రోల్, డీజిల్, విద్యుత్, బస్సుచార్జీలను విపరీతంగా పెంచేశారని టిడిపినేతలు దుయ్యబట్టారు. వైసిపిపాలనలో ప్రజలకు ఉపాధిలేక, చేతిలో పైసాలేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. గడప గడపలో ప్రజలనుండి వస్తున్న వ్యతిరేకతలను వైసిపినేతలు కప్పిపుచ్చుతూ, పైకిమాత్రం మేకపోతు గాంభీర్యం ఒలకబోస్తున్నారని టిడిపి నేతలు సెటైర్ విసిరారు. ప్రత్యేక హోదాలేక, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపలేక, ఉద్యోగులకు సిపిఎస్‌రద్దు హామీనెరవేర్చక, యువతకు ఉద్యోగాలు కల్పించక ఇక వైసిపిప్రభుత్వంచేసిందేమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని వైసిపినేతలు ఓటమి భయంతోనే పత్రికా ప్రకటనలు గుప్పిస్తూ ఉనికిచాటుకునే ప్రయత్నం చేస్తున్నారని టిడిపినేతలు దుయ్యబట్టారు. కార్యక్రమంలో కాకూరుచంద్రరావు, పాంగిరాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో గాయపడ్డ రికార్డు అసిస్టెంట్



కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త

మండలంలోని రావణాపల్లిలో మంగళవారం సాయంత్రం జరిగిన ఓ రోడ్డుప్రమాదంలో రావణాపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంటుగా పనిచేయుచున్న మండలంలోని మంప గ్రామానికిచెందిన ఇంగువ సన్యాసిపడాల్ తీవ్రంగా గాయపడ్డారు. రికార్డు అసిస్టెంట్ సన్యాసిపడాల్ యధాప్రకారం విధులు ముగించుకుని స్వగ్రామం మంప వచ్చేప్రయత్నంలో తన స్కూటీతో పాఠశాల ఆవరణనుండి ఆర్‌అండ్‌బిరోడ్డు ఎక్కి ఎక్కగానే అటుగా వెళ్తోన్న మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. గాయపడిన సన్యాసిపడాల్‌ను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడనుండి మరింత ఉన్నత చికిత్సనిమిత్తం విశాఖపట్నం తరలించినట్టు తెలుస్తోంది. టిడిపినేత అనిశెట్టి చిరంజీవి నర్సీపట్నం ఆసుపత్రికి వెళ్లి తమవంతు సహాయ సహకారాలు అందించారు.

# ఏటిగైరంపేటలో తలుపులమ్మతల్లి పండగ

గొలుగొండ జనవరి 31,ప్రభాతవార్త

ఏటిగైరంపేట గ్రమంలో కోలువైఉన్న గ్రామ దేవతం శ్రీతలుపులమ్మతల్లి పండగ మగళవారం ఘనంగా జరిగింది. గ్రామంలో గత మూడు రోజలుగా జాతర మహోత్సవం జరపిస్తున్నారు. అమ్మవారికి మెక్కు, ముడుపులు చెల్లించిన భక్తులు,గ్రామం మొత్తం విధ్యుత్ అలంకరణతో విరాజిల్లుతూ పూర్తిగా అమ్మవారి జాతర ఉత్సవంలో గ్రామస్తులు మునిగిపోయారు. పండగ రోజు భారీగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి చూపరులను అలరించాయి. గొలుగొండ ఎస్ఐ నారారాయణ అధ్వర్యంలో భారగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు,భక్తులకు ఏటువంటి అసౌకర్యం కల్గకుండా స్బిందిని నియమించారు. గ్రామ పెద్దలు,పిల్లలు హిళలు,బందువులతో రోడ్లు అన్ని నిండిపోయాయి.

# డీసీ వరల్డ్ ఐఎల్‌టి 20 లీగ్ జీతో ప్రత్యేకం

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఫ్రాంచైజీ తరహాలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ డీపీ వరల్డ్ ఇంటర్నేషనల్ లీడ్ టీ 20లో ఆరు జట్లు, 34 మ్యాచ్‌లు ప్రస్తుతం యూఎంఈలో నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు జీ లీనియర్ ఛానెళ్ళు డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్, జీ 5 అలాగే జీ సినిమా ఎస్‌డీ, జీసినిమా, హెచ్‌డీ, జీ ఆన్‌మోల్ సినిమా, పిక్చర్స్ హెచ్‌డే ఫ్లిక్స్ ఎస్‌డీ ఫిక్స్ హెచ్‌డీ, జీ జెస్ట్ ఎస్‌డీ ఎంఇఎన్ఎ ప్రాంతాలలో క్రిక్‌లైఫ్‌లో ఈ ఉత్తేజకరమైన క్రికెట్ లీగ ప్రత్యేక్ష ప్రసారాలను వీక్షించవచ్చు, కీరాన్ పొలార్డ్‌కు కచ్చితంగా బౌలింగ్ చేయడంతో పాటు అతన్ని ఐట్ చేసి ఆ క్షణాలను ఆస్వాదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. డీపీ వరల్డ్ ఐఎల్‌టీ 20 మ్యాచ్‌లు 13జనవరి దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో ఆడేందుకు కొంతమంది గొప్ప క్రికెట్ సూపర్‌స్టార్‌లు ఇప్పటికే యూఏఈకి చేరుకున్నారు. టోర్నమెంట్ ప్రస్తుతం యూఏఈకి ఆదర్శవంతమైన ప్రపంచ స్థాయి క్రికెట్ సౌకర్యాలు ఉన్న దుబాయ్, అబుదాబి, షార్జాలలో 34మా ్యచ్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఇందులో వంద మంది అంతర్జాతీయ, 24 యూఏఈకి చెందిన ఆటగాళ్లతో కూడిన ఫ్రాంచైజ్ జట్లలో అబుదాబి నైట్ రైడర్స్ దసర్ట్ వైపర్స్ దుబాయి క్యాపిటల్స్ గల్ఫ్‌జెయింట్స్ క్యాపిటల్స్ గల్స్‌జెయింట్స్ ఎంఐ ఎమిరేట్స్ (రిలయన్స్ ఇండస్ట్రీ్టస్) షార్జా వారియర్స్ ఉన్నాయి

# ఆకట్టుకున్న 'రాయని కథలెన్నో లఘుచిత్రం

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్‌లో గల అల్లూరివిజ్ఞానకేంద్రంలో మంగళవారం ప్రదర్శించిన రాయని కథలెన్నో లఘుచిత్రం ఆహుతులను అలరించింది. స్కూల్ మేట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై యోగా భాస్కం 'ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రానికి కుమారి కరకవలస జోషిత దర్శకత్వంలో ఎన్.విమధుసూధనరావు దర్శకత్వ పర్యవేక్షణలో రచయిత కథ, మాటలు, స్క్రీన్‌ప్లే రచయిత పిటిఎన్ మాధవ్, ఫిల్మ్ డైరెక్టర్‌ఆ, విష్ణుస్కూల్ అధినేత యాద్‌కుమార్ సహకారం అందించారు. అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం అరుంధతి, లీలా కుమారి ప్రార్ధన గీతం ఆలపించారు. ముఖ్య అతిధిగా లీడర్‌రమణమూర్తి లఘుచిత్రాన్ని ప్రారంభించారు. గౌరవ అతిధులుగా డాక్టర్ వి.చిట్టిబాబు, రెడ్నం యాదకుమార్, పిటి మాధవ్‌ఎ్‌వి.మధుసూధన్‌రావు హాజరై చిత్రయూనిట్‌ని కొనియాడారు.ఈ చిత్రం పోలీస్ ఇతివృత్తంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని మొట్ట మొదటి చిత్రంలో నటించిన యోగాభాస్కర్ పోలీస్ ఆఫీసర్‌పాత్రలో చక్కగా ఒదిగిపోయారని,చిన్నవయసులోనే జోషిత అద్భుతంగా దర్శకత్వ బాధ్యతలు చేట్టిందని అసిస్టెంట్ డైరెక్టర్ సప్యమి డిఒపి నరేష్‌మేకప్ తారాబాయిమిటగిలిన తారాగణం జివిత్రానాధ్ కోరుకొండరంగారావు, డాక్టర్ కృష్ణ,రాజేశ్వరి, శ్రీను, సందీప్ తదితరులు ఈ కథకుచిత్ర విజయానికి దోహదపడ్డారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్‌మూర్తి, చెన్నాతిరుమలరావు,మహమ్మద్‌ఖాన్, రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో ప్యామిలీ పిజీషియన్ కార్యక్రమం

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో ప్యామిలీ పిజీషియన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. లాగరాయి పిహెచ్‌సి వైద్యులు డా.రవీంద్ర 27 మందికి వైద్యపరీక్షలను చేసి మందలును పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డా.రవీంద్ర, సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, యం.యల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, డిఇఓ మాడా శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు కుంజం దేవి, చలుమర్తి రాఘవ, కుంజం వెంకటలక్ష్మి, అంగన్వడీ వర్కరు కేశల ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# పాలనా రాజధాని ఎంతెంత దూరం

7వపేజీ తరువాయి

విశ్లేషకులు అంటున్నారు. మూడు రాజధానులు అంశాన్ని రెఫరెండంగా తీసుకుని రాబోయే ఎన్నికలకు వెళ్లాలని వైసీపీ యోచిస్తోంది. మరోవైపు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే విశాఖలో పార్టీ బలహీనంగా ఉంది మొదటినుంచీ విశాఖలో పైచేయి సాధించాలని ప్రయత్నిస్తున్న అధికార పార్టీకి అఉగడుగునా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. విశాఖను పరిపాలనా రాజధానిగా పాలన సాగిస్తే విశాఖ నగరం సహా ఉత్తరాంధ్రలో మెజారిటీ సీట్లు ఖాయంగా వస్తాయని పార్టీ అంచనా వేసుకుంటుంది. ఎండాడలో నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని కేంద్ర కార్యాలయం స్థాయిలో నిర్మాణం చేస్తున్నారు. శరవేగంగా అభివృద్ధి ఖాయం దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో 10 వ స్థానంలో ఉన్న విశాఖపట్నం, భవష్యత్తులో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతుందని దేశానికే ఆర్థిక రాజధాని అయ్యే సత్తా ఉందనే విషయాన్ని మాజీ సీఎం టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు గతంలో చెప్పారు. కూడా. అమరావతి రాజధానిగా పూర్తి స్థాయి అబివృద్ధి చేయాలంటే రూ. 2లక్షల కోట్లు అవసరమని గత ప్రభుత్వం లెక్కగట్టగా, విశాఖ నగరంలో రాజధాని మౌలిక సౌకర్యాల కల్పనకు రూ. 10వేల కోట్లుసరిపోతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా, తీర్పు పెండింగ్‌లో ఉండగా ఈ ప్రకటనల లేంటి... మరోవైపు రాజధాని కేసుపై తీర్పు పెండింగ్‌లో ఉండగా సీఎం చేసిన వ్యాఖ్యాలు కోర్టు ధిక్కారణ కిందకు వస్తాయని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

# గోశాలలో నూతనంగా షెడ్ నిర్మాణం ప్రారంభించిన టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

7వపేజీ తరువాయి

అన్నారు. 270 గోవులను దేవస్థానం సంరక్షించడం చాలా అభినందనీయమని అన్నారు. పంచగ్రామాల భూసమస్య పరిష్కారం ఎప్పుడు జరుగుతుంది అని విలేకరులు ప్రశ్నించిగా రాబోయే రెండు, మూడు నెలలో చట్టపరంగా పరిష్కారం చేస్తామని అదేవిధంగా బిఆర్‌టిఎస్ రోడ్లు పనులను కూడా పూర్తి చేస్తామని అన్నారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 అడుగుల వేడల్పు,90 అడుగుల పొడవు ఉన్న షెడ్ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఖర్చు చేసిన దాత ట్రస్ట్‌బోర్డు మెంబర్లు మెంబరు సెంపంగి శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు మెంబర్లు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజ్, శ్రీదేవి, శ్రీదేవి,వర్మ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు ఈఈ శ్రీనివాసరాజు, వైసిపి నాయకులు కె.కె.రాజు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పేడాడ

7వపేజీ తరువాయి

జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, రాష్ట్ర పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు రాష్ట్ర, బిసి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశారదాపీఠం వార్షిక మహోత్సవాలు

7వపేజీ తరువాయి

అనుగ్రహం, పీఠాధిపతుల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు. రాజశ్యామల యాగం మహాపూర్ణాహుతికి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దంపతులు పాల్గొని శ్రీరాజశ్యామల దేవికి విశేష పూజలు నిర్వహించారు.

# మహిళా పోలీసులు ఆరోగ్యంతో ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

7వపేజీ తరువాయి

హోంగార్డ్ నుంచి ఎస్ఐ వరకు ఉన్న మహిళా పోలీసులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, వారితో ముఖాముఖిగా కలిసి వారి విన్నపాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెల్సుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో మహిళా పోలీసుల ఆరోగ్యంపై నిష్ణాతులైన డాక్టర్లతో అవగాహన కల్పించడం, ఉద్యోగ బాధ్యతలలో వారు ఎదుర్కొంటున్న ఒత్తిడిలను, సమస్యలను సావధానంగా విని పరిష్కరించే చర్యలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని జిల్లాఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా హిమోగ్లోబిన్‌టెస, బిసి పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఇచ్చి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించి, ఆరోగ్యంగా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు తెలిపారు. 40 సంవత్సరాలు దాటినమహిళా పోలీసులకు మామోగ్రమ్ టెస్ట్ ఉచితంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్ప తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా హోంగార్డులు, కానిస్టేబుళ్ళు, హెడ్‌కానిస్టేబుల్, సిస్టెంట్‌సబ్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వైద్యుల సలహాలు తీసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు తెలియజేశారు. డిఐజి మేడం డాక్టర్ స్వేత మహిళా పోలీసులకు ఆరోగ్యగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేకమన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ అండ్‌చైల్డ్ హాస్పిటల్ డాక్టర్ మాధురి,జిల్లాపోలీస్ యూనిట్ డాక్టర్ తబస్సుం ఆరా, ఎన్టీఆర్ ఆసుపత్రి డాక్టర్లు ప్రతిభ, నీరజ, ఝాన్సీరాణి, నూ ్యట్రకిషన్ నిస్ట్ డాక్టర్ లావణ్య, అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఇన్‌స్పెక్టర్లు నరసింహారావు, చంద్రవేఖర్, లక్ష్మమూర్తి, ఎఒ శారద తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవ్యభారతావని నిర్మాతలను తీర్చిదిద్దే బాధ్యత విశ్వవిద్యాలయాలు స్వీకరించాలి

7వపేజీ తరువాయి

ఆలోచనలు,ఆసక్తిని పెంచే విధంగా ఉపకులపతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈనేపథ్యంలో ఏఐయూ ప్రత్యేక సంచికను గవర్నర్ ఆవిష్కరించారు. ఆత్మనిర్భర్ భారత్ సాకారం చేసే దిశగా సమిష్టిగా పనిచేయాలని దిశనిర్ధేశం తగిన చేయాలని అన్నారు.

## డిజిటల్ తాళపత్రాలు ఆవిష్కరణ

ఏయూ డాక్టర్ విఎస్ కృష్ణ గ్రంథాలయంలో దశాబ్దాల కాలంలో ఉన్న 2.5లక్షల తాళపత్రాలను డిజిటలైజేషన్ చేశారు. వీటిని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ బటన్ నొక్కి క్లౌడ్ లో అప్‌లోడ్ చేశారు. ఏయూ వద్ద దశాబ్దాలుగా 1109 మంది అందించిన 2.62 లక్షల పురాతన తాళపత్రాలు ఉండగా వీటిని భద్రపరచడానికి భవిష్యత్ తరాలకు పరిశోధనలకు ఉపయుక్తంగా నిలపడానికి గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక సాంకేతికత ఉపకరణాలతో 2.16 లక్షల తాళపత్రాలను డిజిటలైజేషన్ చేశారు. స్థానిక భాషలో ఈ జ్ఞానాన్ని పొందడం భవిష్యత్ తరాలకు ఉపయుక్తంగా మలచడం సాధ్యపడుతోంది. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సమాజ ఉపయుక్తంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ అనుసంధానం చేస్తూ తర్చిదిద్దుతున్నామన్నారు. ఏయూలో నెలకొల్పిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ 34 స్టార్టప్‌ల వేదికగా నిలుసో ్తందన్నారు. నాస్ కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 17 స్టార్టప్ లను తీర్చిదిద్దిందన్నారు. విద్యమండలి చైర్మన్ ఆచార్య కె హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రవేశాల జిఈఆర్‌ను 27.4 నుంచి 37.2 శాతానికి వృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య పటిష్టతకు రాష్ట్ర గవర్నర్ ముఖ్యమంత్రి ప్రత్యేక విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. ఐదు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాదించే దిశగా పనిచేస్తేన్నారన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ఫలితంగా ఇంటర్ తరువాత విద్యను ఆపివేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య రంగం అబివృద్ధికి చేపడుతన్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా ఉన్నత విద్యమండలి ఉపాధ్యక్షులు కె రామమోహన్ రావు, ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, కె రాంజీ, బి మోహన్‌వెంకటరామ్, ఆచార్య .జేమ్స్ స్టీఫెన్ డాక్టర్ ఎస్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా

7వపేజీ తరువాయి

రామలక్ష్మి, రాజశేఖర్, కగొలగాని వీరరావు, గోడి నరసింహచారి శరగడం రాజశేఖర్, జిల్లా నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, విల్లూరి చక్రవర్తి, పైల ముత్యాలనాయుడు, తోటరత్నం, బోయి వెంకటరమణ, ఆళ్ల శ్రీనివాసరావు, అబ్దుల్ చిన్ రహ్మాన్, అక్కిరెడ్డి జగదీష్, కోయిలాడ వెంకట్, గాడు అప్పలనాయుడు, ఓమ్మి పోలరావ్, అప్పారావు, అనుబంధ సంఘల అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ, తమ్మిన విజయకుమార్, మొల్లేటి కుమార్, స్వామి, కోట నరేష్, నడిగట్ల శంకర్రావు, బుడుమూరి గోవిందు, గనగళ్ళ సత్య పి జయరాజ్, ఈతల పాక సుజాత, త్రినాధ్, బొడ్డేపల్లి లలిత, కేదారి లక్ష్మి, సోడిపల్లి అప్పారావు, బుచ్చారామిరెడ్డి, ఎన్ అప్పారావు, నమ్మి రవి, సూర్య ప్రకాష్, బంటుమిల్లి సూర్యానారాయణ, ముగడ రాజారావు, అప్పలనాయుడు, ఊరుకుటి గణేష్, రమణరావు, సీఎం రమణ, నరవ అనూష, లక్ష్మి భార్గవి కృష్ణ రామకృష్ణ, లక్ష్మీ శివప్రసాద్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు అదనపు నైపుణ్యాల బోధన

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

కృత్రిమ మేధస్సు, బిగ్ డేటాకోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి భవిష్య టెక్‌డొమైన్స్‌లో యువతకు అదనపు నైపుణ్యాలు భోధించడానికి వారికి సంబంధిత ఉద్యోగ కల్పనలో సహాయపడటానికి శామ్‌సంగ్ ఇండియా తమ ఇన్నోవేసన్ క్యాంపస్ సిఎస్ఆర్ ప్రోగ్రామ్‌ను డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీలో ప్రారంభించింది. దీంతోయువతకు సాధికారత కల్పించడంలో తమ మిషన్‌లో భారతప్రభుత్వంతో పాటు బలమైన భాగస్వామిగా తమ నిబద్దతను పునరుద్ఘాటించింది.

# జిఎఫ్‌ఎంఎస్ ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

7వ పేజీ తరువాయి

కారణాలు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి అగ్నిమాపక అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ రియాక్టర్ పేలుడు ఘటనతో పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులు ఘటనా స్దలాన్ని చేరుకోవడానికి బయలుదేరారు.

# గొడిచెర్ల సొసైటీ అధ్యక్షురాలు పదవీకాలం పొడిగింపు



నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మండలంలో గొడిచెర్ల పిఎసిఎస్ అధ్యక్షురాలు బొల్లం అప్పలకొండ పదవీకాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ ఏపీ సహకార సంఘం నుంచి మంగళవారం సొసైటీకి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు అప్పల కొండ మంగళవారం సాయంత్రం సొసైటీ ఆదరణలో కార్యదర్శి కురందాసు సూర్యనారాయణ సమక్షంలో ఇరువురు డైరెక్టర్లతో సహ బాధ్యతలు చేపట్టారు. పదవీకాలాన్ని ఆరునెలలు పొడిగించేటట్టు అవకాశాన్ని స్థానిక శాసన సభ్యులు గొల్ల బాబూరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్దండపురంకు చెందిన బొల్లం అప్పలకొండ సొసైటీకి రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆమెతో పాటు కుమారుడు మాజీ ఎంపీపీ బొల్లం బాజ్జీ, కరణం ఈశ్వరరావు, నల్లల సుబ్బయ్యతాత ఉన్నారు.

# నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్ష పదవీకాలాన్ని పొడిగించిన సహకారం సంఘం

నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్ష పదవీకాలాన్ని ఆరునెలల పాటు రాష్ట్ర సహకారం సంఘం పొడిగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సొసైటీ అధ్యక్షులుగా ప్రస్తుతం కొనసాగుతున్న నక్కపల్లి మండలం ఉపమాక శివారు సారిపల్లివాని పాలెంకి చెందిన యలమంచిలి తాతబాబు ఈ ఉత్తర్వులు మేరకు మంగళవారం సాయంత్రం సొసైటీ ఆవరణలో కార్యదర్శి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు డైరెక్టర్లుగా ఎన్నికైన ఇరువురు బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి కాలాన్ని ఆరు నెలలు పొడిగించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావులను కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీకీ అభివృద్ధికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల పదవీకాలాన్ని పొడిగించిన సహకార సంఘం



నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షురాలుగా ప్రస్తుతం ఉన్న మండలంలోని అమలాపురం శివారు మూలపురంకు చెందిన సూరకాసుల రామలక్ష్మి పదవీకాలాన్ని ఆరునెలలు పాటు పొడిగిస్తూ మంగళవారం సహకార సంఘం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం సొసైటీ ఆవరణలో సూరకాసుల రామలక్ష్మి కార్యదర్శి టి.సత్యనారాయణ సమక్షంలో డైరెక్టర్లు లొడగల సత్యనారాయణ, అంజన్యులతో కలిసి బాధ్యతలు చేపట్టారు. ఆరు నెలల పాటు సొసైటీలో రైతులకు సహకారం అందించేటట్టు అవకాశం కల్పించిన శాసనసభ్యులు గొల్లబాబూరావు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తులకు అభినందనలు తెలిపారు.

# వెదుళ్ల పాపారావును అభినందించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మండలంలోని వెదుళ్లపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న కాగిత సచివాలయం పర్యవేక్షణలో సచివాలయ సేవకులుగా మాజీ సర్పంచ్ వెదుళ్ల పాపారావు ఎన్నికవడంతో పాయకరావుపేట శాసనసభ్యులు గ్రామానికి వచ్చిన సందర్భంలో ఎంపీపీ రత్నం, వైస్‌ఎంపీపీ వీసం నానాజీల ఆధ్వర్యంలో సత్కరించారు. గ్రామానికి సేవలు అందించాలని సూచించారు. సర్పంచ్ వెదుళ్ల వరలక్ష్మి, వెదుళ్ల వెంకటరమణ, తాతబాబు, పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

# వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ సర్వం సిద్ధం
## 63.87 లక్షల మందికి 1759. 99 కోట్లు విడుదల -బుధవారం తెల్లవారుజామునే ఇంటి ముందు వాలంటీర్లు : ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

మాడుగుల జనవరి 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ కానుక ఫిబ్రవరి ఒకటో తేదీన అందజేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం సంకల్పం మేరకు తెల్లవారకముందే లబ్ధిదారుల ఇంటి వద్దకు పెన్షన్ చేర్చేందుకు వాలంటీర్ల ను సిద్ధం చేసినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 63. 87 లక్షల మంది లబ్ధిదారులకు 1759.99 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి విడుదలు చేశారని చెప్పారు. ఐదు రోజుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తికానుందని చెప్పారు. ఏ ఒకరికి సాంకేతిక కారణాలతో పెన్షన్ అందలేదన్న అభియోగాలు రాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. జనవరి నెల మొత్తం పెన్షన్ ఫిబ్రవరి ఒకటో తేదీ అందించే విధంగా వాలంటీర్‌తో పాటు, సచివాలయ కార్యదర్శిలను, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సహాయకులను అప్రమత్తం చేశామన్నారు. పెన్షన్ పంపిణీ డిఆర్ డిఏ కాల్ సెంటర్లు పర్యవేక్షణ చేస్తాయని పేర్కొన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ సమయంలో బయోమెట్రిక్ విధానం, ఐరిష్ విధానం అమలు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ఆర్.బి.ఐ.ఎస్ విధానాన్ని కూడా అందుబాటులోకి తెచ్చినట్టు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో గల 26 జిల్లాల్లో గల డిఆర్డిఏ కాల్ సెంటర్ ల ద్వారా పెన్షన్ పంపిణీ పర్యవేక్షణ జరుగుతుందనీ వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి పొందాలని తమ ప్రభుత్వం ఆశయమని ఆయన చెప్పారు.

# పారిశుధ్యం ఇంటి పన్నులు వసూలపై ప్రత్యేక దృష్టి సారించండి

మాడుగుల, జనవరి 31 ప్రభాతవార్త

గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు, పంచాయతీ నిర్వహణకు ఇంటి పన్నులు వసూలు చేసేందుకు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని మాడుగుల ఎండిఓ పీఎస్ఎల్వీ మీనా కుమారి ఆదేశించారు. మంగళవారం మాడుగుల మండలం కేజాపురం గ్రామంలో ఒకటి రెండు సచివాలయాల సిబ్బందితో ఆమె సమావేశమై సచివాలయం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలపై దృష్టి సారించాలని లేనియెడల పంచాయితీ నిర్వహణ సిబ్బంది జీతభత్యాలు కష్టతరంగా ఉంటాయని చెప్పారు. అలాగే గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లకు తమ సూచనలు చేశారు. అలాగే ఆయుష్మాన్ భారత్, సిటిజన్ ఔట్రీచ్ పై కూడా సమస్య జరిపారు. అంతకుముందు అంగన్వాడి కేంద్రంలో బాలింతలు చూలింతలు సమావేశం అయ్యారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా కేజే పురంలో జరిగిన ర్యాలీలో ఎండు పాల్గొన్నారు. అంతకుముందు కేజాపురం ఎస్సీ కాలనీలో పౌర హక్కులపై అవగాహన కల్పించారు.

## వైభవంగా శంబర పోలమాంబ మారు జాతర



**మక్కువ, జనవరి 31 ప్రభాతవార్త :** శంబర అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అధికారులు కె.ఎల్ సుధారాణి కార్యనిర్వాహకధికారి రాధాకృష్ణ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేశారు. భక్తులు వనం గుడి వద్ద వేప చెట్టుకు పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు అలాగే సినిమాను రధానికి కూడా పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారి లడ్డు పులిహోర ప్రసాదాలను కొరత లేకుండా సిద్ధం చేశారు. పోలీస్‌శాఖ సిఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేశారు. మొదటి జాతర కన్నా మారు జాతరకు భక్తులు పోటెత్తడంతో శంబర గ్రామం భక్తులతో కిటకిటలాడింది. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నారు.

### ప్రత్యేక హోదా సాధనకై జరిగే

## సమరయాత్రను జయప్రదం చేయండి

### – ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్




**రామభద్రపురం, జనవరి 31 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి యువజన సంఘాలు మరియు ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు జరిగే ప్రత్యేక హోదా సమరయాత్ర ఫిబ్రవరి రెండవ తేదీ రాత్రి మన విజయనగరం జిల్లాకు చేరుకుని మూడవ తేదీ ఉదయం జరిగే రోడ్ షో మరియు బహిరంగ సభ జరుగుతుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బోను రవికుమార్ తెలిపారు మంగళవారం బొబ్బిలి పట్టణంలో ఉన్న కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టంలో ఉన్న హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే సమరయాత్రను జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థి యువకులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని చేస్తున్న అన్యాయం పైన నిలదీయడానికి రాష్ట్రంలో ఉన్నటువంటి అధికార పార్టీ వైసీపీ ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందని పార్లమెంట్లో నోరు మెదపని ఎంపీలు రాష్ట్రానికి వచ్చేసరికి ప్రత్యేక హోదా గురించి మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. ప్రత్యేక హోదా సాధన కొరకు జరుగుతున్న ఈ సమర యాత్రలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు, ప్రత్యేక హోదా సాధన సమితికి సంబంధించి నా నాయకత్వం హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి మండల కార్యదర్శి హరి, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీను పాల్గొన్నారు.

## తారకరత్న కోలుకోవాలి.. టీడీపీ నేతలు పూజలు



**కొత్తవలస, జనవరి 31 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువ గళం పేరుతో తలపట్టిన పాదయాత్రలో పాల్గొంటూ తీవ్ర అస్వస్థతకు గురైన యువనటుడు నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ దేవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా యువనాయకుడు నారా లోకేష్ బాబు 400 రోజులు పాటు 4000 కిలోమీటర్ల సుధీర్ఘముగా చేస్తున్న పాదయాత్రలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విరామముగా జరగాలని, లోకేష్ కి శక్తిని, ఆయురారోగ్యం చేకూరాలని కోరుకుంటూ ముక్తకంఠంతో శ్రీ దుర్గా దేవి అమ్మవారిని కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నియమాలు పాటిస్తూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ నిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, కొత్తవలస టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, అయ్యారక సాధికార సమితి డైరెక్టర్స్ బెహరా నాగేశ్వరరావు,పెదిరెడ్ల వీరపాత్రుడు, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, నక్కరాజు చిన్న రాము, గొంప దుర్గ ఉమేష్, పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర ఐటీడీపీ కోఆర్డినేటర్ చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, విశాఖ టిడిపి పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతు శివాజీ, తుమ్మికాపల్లి మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమంది దేముడు బాబు, జామి సూరిబాబు, వర్రి వెంకటరమణ, గొంప నాయుడు, అనివిరెడ్డి రమణ, టీడీపీ యువ కార్యకర్త చిన్నా, వరహాల రాము, దన్నిన శ్రీను, దన్నిన వెంకటరావు, దున్నిన కోటిపవన్ కుమార్, వానపల్లి నాగేష్, గవర ప్రకాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ క్రీడాకారుడు పల్లెల్లో పుట్టినవారే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, జనవరి 31 ప్రభాతవార్త :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న క్రీడాకారులందరూ దాదాపు పల్లెల్లో పుట్టి ఆస్థాయికి ఎదిగేరని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. మంగళవారం లక్కవరపుకోట మండలం నిడుగట్టు గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి తీర్థమహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతీ ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొని తమ మంచి ప్రతిభను కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిభ చూపిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుంచే వెళ్లిన వారని ఆమె గుర్తు చేశారు. క్రీడల్లో జయపజయాలు సహజమని అందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు సిహెచ్ మల్లునాయుడు,మాజీ ఎంపీపీ కొల్లు వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, టీడీపీ నాయకులు అక్కిరెడ్డి వెంకటరమణ, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## రైతుల వద్ద ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**మక్కువ, జనవరి 31 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయుకులు కొల్లి గంగు నాయుడు చింతల తవిటినాయుడు డిమాండ్ చేశారు. మక్కువ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొల్లి గంగు నాయుడు, చింతల తవిటి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తామని ఉపన్యాసాలు చెప్పడం తప్ప ఆచరణలో కొనుగోలు చేయడం లేదన్నారు. సంక్రాంతి పండగ వరకు పొక్యూర్ మెంట్ చేసి తరువాత నిలిపివేశారని ఎప్పటిలాగే రైతులు పండగ పోయిన తర్వాత నూర్పులు చేసి ధాన్యం అమ్ముకుందామని అనుకున్నారన్నారు. కాని అధికారులు గత 15 రోజులుగా కొనుగోలు చేస్తామని పైనుంచి కింద వరకు ప్రకటనలు చేయడం తప్ప ఎక్కడా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. మక్కువ మండలంలో రైతులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు నీరు పొలాలపైకి రావడం వలన సకాలంలో వరి చేలు తెచ్చి నూర్పులు చేయలేకపోయారని కాబట్టి మండలంలో లక్ష ధాన్యం ప్యాకెట్ల వరకు నిల్వ ఉన్నట్లు ఫోటోలు తీసి వ్యవసాయ సిబ్బంది అప్లోడ్ చేసినప్పటికీ ఇంతవరకు మక్కువ మండలానికి పొక్యూర్ మెంట్ ఇవ్వలేదని కొన్ని మండలాల్లో పంచాయతీలు వారిగా పొజ్యూర్ మెంట్ ఇస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విధానం మార్పు చేసుకొని రైతుల వద్ద ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని లేదంటే ఫిబ్రవరి 4వ తేదీన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. స్థానికంగా నియోజక వర్గం లో ఉప ముఖ్యమంత్రి గారు ఉన్నప్పటికీ రైతుల అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మంత్రిగారు స్పందించి అధికారులతో మాట్లాడి మక్కువ మండలానికి పొక్యూర్ మెంట్ ఇప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

### హెల్త్ ఆఫీసర్‌పై

## నాలుగో వార్డు కార్పొరేటర్ ఫైర్

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 31 ప్రభాతవార్త :** నగరంలో ప్లాస్టిక్ వినియోగం రూపుమాపాలని ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేస్తుంటే ఎంహెచ్ఒ, కిందస్థాయి సిబ్బంది లంచాలకు అలవాటుపడి ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై చర్యలకు వెనుకాడుతున్నారని 4వ వార్డు కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం జరిగిన పాలకవర్గ సాధారణ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ పనితీరుపై విరుచుకుపడ్డారు. పద్ధతి మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెల్త్‌ఆఫీసర్‌ను హెచ్చరించారు. ఇదే సమయంలో హెల్త్‌ఆఫీసర్ సత్యనారాయణ తమ విభాగంలో అవినీతికి ఆస్కారం లేదంటూ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారపక్షం నాయకులకు ఆధారాల్లేకుండా మాట్లాడాల్సిన అవసరం లేదని, చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవాలని చూడొద్దని హితవు పలికారు. నిషేధిత ప్లాసిక్ వల్ల ఎంతో మంది క్యాన్సర్ బారిన పడుతున్నా విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ అమలు కావడంలేదని, చిన్న చిన్న వ్యాపారులు, రిటైల్ వ్యాపారులపై దాడులు చేసి హోల్‌సేల్ వ్యాపారుల గురించి పట్టించుకోవడం లేదని శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ విషయంపై పత్రికల్లో వార్తలు వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. దీనిపై హెల్త్‌ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఒక పత్రిక మాత్రమే వార్తలు రాస్తుందంటూ పరోక్షంగా వార్త దినపత్రికను ఉద్దేశించి అన్నారు. క్లాప్ ప్రోగ్రాం వివరాలు కావాలని నెల రోజులక్రితం స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.వి.వి.రాజేష్ అడిగినా ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దాగుడుమూతల మాటలు మానుకోవాలని సలహా ఇచ్చారు. ఇక నుంచి నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ అమ్మకాలు జరగకుండా ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని శ్రీనివాసరావు అన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నిచర్యలు తీసుకుంటుంటే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తగదన్నారు. ముఖ్యంగా చెత్తను తరలించే వాహనాల డీజిల్ కూపన్ల కోసం తన ఇంటికి వాహనాల డ్రైవర్లను రప్పించడం సరైన పద్ధతి కాదని హెల్త్ ఆఫీసర్ సత్యనారాయణను మరోసారి హెచ్చరించారు. ఇక నుంచి ఇలా జరగకుండా చూడాలని డ్రైవర్లను ఇంటికి రప్పించుకోవడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ విషయంలో కమీషనర్ దృష్టిసారించి నిషేధిత ప్లాస్లిక్‌ను నియంత్రించి, పారిశుద్ధ్య విభాగంలో జరుగుతున్న అవినీతిని అంతమొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి రోడ్‌స్కిప్పింగ్‌లో విశాలక్ష్మికి కాంస్యం



**గరివిడి, జనవరి 31 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీలో శ్రీరాంనగర్ శ్రీరాంజూనియర్ కళాశాల చెందిన సి.హెచ్.విశాలక్ష్మి కాంస్య పతకం సాధించింది. జనవరి 28 నుంచి 30 వరకు భీమవరంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో విశాలక్షి పాల్గొని రోప్ స్కిప్పింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని సాధించింది. రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం తమ కళాశాల విద్యార్థిని సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, కళాశాల కార్యదర్శి టి.కమలాకరరావు, అకడమిక్ అడ్వైయిజర్ బి.రవి, పి.డి.బి.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కోచ్‌గా వ్యవహరించిన పి.డి బి.శ్రీనుకు కళాశాల యాజమాన్యం ప్రశంసలు అందించింది. కాగా కళాశాలకు చెందిన వి.లావణ్య, ఎం.రోహిణి రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లావణ్య, రోహిణిలకు కళాశాలకు యాజమాన్యం అభినందించి, శుభాకాంక్షలు తెలిపింది.

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి



**గరుగుబిల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దూరు, రావుపల్లి గ్రామాల్లో మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే క్షేత్రస్థాయిలో భూములు సర్వే విధానాన్ని, సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి రైతులకు దోహదపడాలన్నారు. రావుపల్లి, పెద్దూరు రైతుభరోసా కేంద్రాలను తనిఖీ చేసి ఇక్రాప్ సూపర్ చెకింగ్ చేశారు. పెద్దూరు రెవెన్యూలో సర్వే నెంబర్ 9/29లో మరడాన తాతబాబు వేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి పంటనాటే విధానాలు వాటికయ్యే ఖర్చు రాబడులు రైతును అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన వరిపంట సుమారులో రెండు నెలలు గడచినప్పటికీ దాన్యం కొనుగోలు చేసే ప్రక్రియ లేదని రైతులు జాయింట్ కలెక్టర్ వద్ద లబోదిబోమంటూ పండిన పంట ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అజూరఫీజాన్, ఆర్ఐ కృష్ణ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం లేకుండా చూడాలి

### – దత్తత గ్రామాలను సందర్శించాలి – పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశం



**విజయనగరం క్రైం, జనవరి 31 ప్రభాతవార్త:** క్షేత్రస్థాయి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు అధికారులతో వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. న్యాయ స్థానాల్లో విచారణలో ఉన్న కేసుల్లో ప్రాసిక్యూషనులను ప్రాధాన్యత క్రమంలో సంబంధిత సిఐలు, ఎస్ఐలు గమనించాలని, నిందితులు శిక్షింపబడే విధంగా సాక్ష్యాలను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి, నిందితులపై నేరం నిరూపణ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కోర్టుల్లో ప్రాసిక్యూషను కేసులను విధిగా సంబంధిత సిఐలు, ఎస్ఐలు మోనటరింగ్ చేయాలన్నారు. దర్యాప్తు పరమైన పలు సూచనలు చేసి, ఆయా కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో విజయనగరం ఇన్ చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, న్యాయ సలహాదారులు వై.పరశురాం, సిఐలు జె.మురళి, జి.రాంబాబు, రుద్రశేఖర్, బి.వెంకటరావు, సి.హెచ్. లక్ష్మణరావు, టి.వి.తిరుపతిరావు, ఎస్.బాల సూర్యారావు, విజయనాధ్, ఎల్. అప్పలనాయుడు, ఎం.నాగేశ్వరరావు, సింహాద్రి నాయుడు, ఎస్.తిరుమలరావు, రవి కుమార్, ఈ. నర్సింహమూర్తి, ఎస్.కాంతారావు, జి.సంజీవరావు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని

## 5వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి




**చీపురుపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** ఆంధ్రయూనివర్సిటీ పరిధిలో ఈ నెల పది నుంచి జరగబోయే 5వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ చీపురుపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం హర్ష మాట్లాడుతూ డిసెంబర్ వరకు ఇంటర్నషిప్ పేరుతో విద్యార్థులు తరగతులకు దూరం కాగా, ఆ తర్వాత సెలవులు ఉండటం వలన ఇప్పటికీ తరగతులు పూర్తిగా జరగని పరిస్థితి వుందని ఉన్నత విద్యాశాఖ అధికారులు ఫిబ్రవరి 28 తేదీ వరకూ క్లాసులు జరపాలని ఆదేశించినా యూనివర్సిటీ బోర్డ్ మాత్రం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు అనుకూలంగా విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాలని దిక్కరించి మరో వైపు ఆంధ్ర యూనివర్సిటీ బోర్డ్ ఈ నెల 10 నుంచి 5వ సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు టైం టేబుల్ విడుదల చేయడం దారుణమన్నారు. ఇదే క్రమంలో చాలా కళాశాలల్లో డిగ్రీ విద్యార్థులకు సిలబస్ పూర్తి కాకుండా విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఆంధ్ర యూనివర్సిటి అధికారులు స్పందించి పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 01 ఫిబ్రవరి 2023

### రూ.142 కోట్లతో

## నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ ఆమోదం





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 31 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలకసంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 142 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌ను పాలకవర్గ సమావేశం ఆమోదించింది. నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వార్షిక బడ్జెట్‌లో వివిధ ప్రతిపాదనలు పొందు పరిచామని కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు వెల్లడించారు. ముందుగా నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, ఆర్థికవనరుల రాబడి, ఖర్చులు ఏ విధంగా ఉంటాయన్న విషయాలపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి పవర్‌ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జరిగిన పాలకవర్గ సాధారణ సమావేశంలో నగరాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఇందుకోసం 142 కోట్ల రూపాయలను వార్షికబడ్జెట్‌ను సభ ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు. ఆదాయ మార్గాలు పెంచుకుని ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరాభివృద్ధికి అధికారులు రూపొందించిన వార్షిక బడ్జెట్ అభినందనీయంగా ఉందన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ మాట్లాడుతూ 142 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందన్నారు.బడ్జెట్ అంశాలపై కార్పొరేటర్లు బండారు ఆనందరావు, ముద్దాడ రమణి, మారోతు శ్రీనివాసరావు, ముద్దాడ రమణి, వింత ప్రభాకరరెడ్డి, పిన్నింటి కళావతి, కంటుభుక్త తవిటిరాజు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, నగరపాలక సంస్థ ఇఇ కె.శ్రీనివాసరావు, డిఇ ఎస్.అప్పారావు, అసిస్టెంట్ సిటీప్లానర్లు సి.హెచ్.మధుసూధనరావు, పి.అమ్మాజీరావు, మేనేజర్ ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ, అకౌంట్స్ అధికారి రోజా వెంకటలక్ష్మి, జూనియర్ అకౌంట్స్ అధికారి ఆర్.శివరామకిరణ్, సీనియర్ అకౌంటెంట్ నర్సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ

### – బిల్లు మంజూరుకు రూ.20 వేలు డిమాండ్



**విజయనగరం, జనవరి 31 (ప్రభాత వార్త) :** ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు ఏం బుక్ ఎంటర్ చేసి, బిల్లులు మంజూరు చేయడానికి రూ.20 వేలు లంచం తీసుకుంటూ దత్తిరాజేరు మండలం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ ధనుంజయరావు ఏసీబీ అధికారుల వలలో పడ్డారు. మంగళవారం సాయంత్రం విజయనగరంలోని ఉడా కాలనీ గౌతమీ నగర్ అపార్ట్‌మెంట్లోని ఆయన నివాసం గ్రౌండ్ ఫ్లోర్‌లో బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస సర్పంచ్ భర్త కర్రోతు శ్రీనివాసరావు వద్ద లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలు మేరకు.. ధనుంజయరావు గతంలో బొండపల్లి మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈగా పని చేసిన కాలంలో మరువాడ కొత్తవలస సర్పంచ్ భర్త కర్రోతు శ్రీనివాసరావు కొన్ని ప్రభుత్వ కాంట్రాక్టు పనులు చేశారు. వాటికి సంబంధించిన ఏంబుక్ రికార్డుల్లో ఎంటర్ చేసి, బిల్లులు మంజూరు చేయాల్సిన జేఈఈ ధనుంజయ్ రావు అటు తరువాత దత్తిరాజేరు మండలానికి బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆ బిల్లులు పెండింగ్‌లో ఉండిపోవడంతో శ్రీనివాసరావు, జేఈఈ ధనుంజయ రావును సంప్రదించగా ఆయన రూ.20 వేలు డిమాండ్ చేశారు. దీంతో శ్రీనివాసరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల ముందస్తు వ్యూహంతో మంగళవారం సాయంత్రం శ్రీనివాస్ రావు, జేఈఈ ధనుంజయరావు నివాసంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో లంచం సొమ్మును అందచేశారు. అప్పటికే మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు హఠాత్తుగా దాడి చేసి, లంచం తీసుకున్న సొమ్ముతో పాటు ధనుంజయ రావును అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువత చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**కురుపాం, జనవరి 31 ప్రభాతవార్త :** యువత సక్రమైన నడుచుకుంటూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఉపాధిహామీ అంబుడమేన్ క్రొవ్విడి సన్యాసిరాజు అన్నారు. మంగళవారం కురుపాంలో పెన్షనర్స్ భవనంలో యూత్ ఎంపవరు మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో లిబ్‌టెక్ ఇండియా సహకారంతో సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. యూత్ ఎంపవరుమెంట్ సర్వీస్ సొసైటి సంస్థ డైరెక్టర్ షేక్ గౌస్ అధ్యక్షతన జరిగింది. ఉపాధి హామీ అంబుడమెన్ సన్యాసి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సక్రమ మార్గంలో పయనించి చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. ఉపాధి హామీ పథకం అమలులో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా లిబ్‌టెక్ సంస్థ ప్రతినిధులు కిషోర్, కృష్ణ ఉపాధి హామీ చట్టం నందు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. సమాచారం పొందటం పౌరుల హక్కు అని తెలిపారు. కోరిన సమాచారం ప్రజలకు నెల లోపు అందించాలని లేని యెడల అప్పిలెట్ అథారిటీ కి పిర్యాదు చేయొచ్చని చెప్పారు. సమాచారం కోసం దరఖాస్తు చేసి నమూనా దరఖాస్తులు అందించి, వాటిని నింపే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండలం నుంచి 50 మంది యువత హాజరయ్యారు. మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. షేక్ గౌస్ మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తమలో చైతన్యం, పరిజ్ఞానం పెంపొందించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

## రక్తదాత దుర్గాప్రసాద్‌కు జాతీయ పురస్కారం



**నెల్లిమర్ల, జనవరి 31 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘం వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన పోలుబోతు దుర్గా ప్రసాద్‌కు తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన కన్నతల్లి ఫౌండేషన్ సంస్థ సంక్రాంతి జాతీయ పురస్కారం అందించింది.ఆ సంస్థ వ్యవస్థాపకుడు రాజన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్‌కు అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గ్రామీణ ప్రాంతంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. దుర్గాప్రసాద్ ప్రధానంగా రక్తదానం చేయడంతో పాటు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తుంటాడు. ఆయన ఇప్పటికే 57 సార్లు రక్తదానం చేశాడు. వరంగల్ కార్పొరేటర్ మరుపల్లి రవి, మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్,నాగమణి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సాధన యువజన సంఘం ప్రతినిధులు బెల్లాన వెంకటరావు, పసుమర్తి వెంకటరమణ తదితరులు అభినందించారు.

## ముందు చెత్త కుప్ప దర్శనం.. తర్వాతే దైవ దర్శనం



**సాలూరు, జనవరి 31 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ శివాలయం రోడ్డులో స్వచ్ఛభారత్ అని డస్ట్‌బిన్ మున్సిపల్ శానిటరీ విభాగం అధికారుల పెట్టారు అంతవరకు బాగానే ఉంది. కాకపోతే స్వచ్ఛభారత్ డస్ట్‌బిన్ డీలక్స్ సెంటర్ పక్కనున్న బస్‌స్టాప్‌కు వచ్చే ప్రయాణికులకు, అలాగే ప్రతిరోజు శివాలయానికి వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉందని, ముక్కుపుటలు అదిరిపోయే కంపుతో వాసన వస్తుందని పలు విమర్శలు వస్తున్నాయి. ప్రతిరోజు దైవదర్శనానికి వెళ్లే భక్తులకు ఈ చెత్తకుండి ముందు దర్శనం చేసుకుని తర్వాతే దైవదర్శనం చేసుకునే కర్మ పట్టింది. అక్కడ ఉ న్న స్థానికులు శానిటరీ ఇన్స్పెక్టర్ కు , పారిశుద్ధ్య కార్మి కులకు ఈ చెత్త కుప్ప డస్ట్ బిన్ రోడ్డు పక్కన దూరంగా పెట్టటాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా ప్రతిరోజు పలు వీధులలో ఉన్న చెత్తను, కాలువలలో పేరుకుపో యిన పూడికను తీయడం లేదంటే పట్టణంలో ప్రజారోగ్య విభాగం అధికారుల నిర్లక్ష్యంగ నిద్రమత్తులో ఉన్నారని తెలుస్తుంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ అలక్ష్యంతో పట్టణంలో పారిశుధ్య పరిశుభ్రత అధ్వానంగా ఉందని ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన పట ణాన్ని అందిస్తారని పలువురు కోరుతున్నారు.

**పాలకవర్గం ఉందాలేదా :**

ఇది పట్టణంలో ఉన్న ప్రజల మాట 29 వార్డుల కౌన్సి లర్లకు వార్డులో ఉన్న ప్రజలు సమస్యలు చెప్పడమే సరిపోతుందని వాటి పరిష్కారం ఎవరు తీరుస్తారో అని ఎదురుచూస్తున్నారు. ఇంతకీ మున్సిపల్ పాలకవర్గం ఉందా లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. మంగ ళవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ప్రతి సమావేశంలో జరిగే తీరును జరిగింది. సమస్యలు చర్చిస్తారుగాని పరిష్కారం కనుచూపుమేరలో కనపడ దని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## అంతచులకనా.. వాకౌట్ చేసిన కౌన్సిలర్లు

### -ఎమ్మెల్యే సమక్షంలో మున్సిపల్ అవినీతిపై ధ్వజం



**బొబ్బిలి, జనవరి 31 ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిలర్లంటే అంతచులకన ఎందుకని బొబ్బిలి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో ధ్వజమెత్తారు. మంగళవారం మున్సిపల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కౌన్సిలరు ఇంటి గోవింద లేచి ప్రతిపాదనలు తొలికాదు మున్సిపాలిటీ అధికార్లు, చైర్మన్ నిర్వాకం, అవినీతి పై ఇరు వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు మున్సిపాలిటీలోఅధికార్లకు చైర్మన్‌కు కౌన్సిలర్లంటే ఎన్నుకొన బడినవారు కాదా అని తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులకు సంస్కారం లేదా అని అన్నారు. నెలకు 337000 రూపాయులు డీజల్ ఖర్చు చూపుతున్నారు. దీనిలో సకం కూడా ఖర్చుకాదు ఈ లెక్కలపై వివరణ ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కమీషనర్ చైర్మన్లులకు వాహనాలకు డ్రైవర్లు వర్కర్లు మున్సిపల్ స్టాఫ్ వాడుకునే అధికారం మీకు ఎవరిచ్చారని అన్నారు. కమీషనర్ ఇంట్లో ఎంతమంది మున్సిపల్ వర్కర్లు పని చేస్తున్నారని అన్నారు. వారిని ఇంటి పనులకు ఉపయోగించుకోవచ్చా అన్నారు. మెట్టవలస పైపులైన్‌కు పాతపైపులు 20 తీస్తే 11 కనిపిస్తున్నాయి .720 గొడౌన్ ఉండేవి ఇప్పుడు 120 ఉన్నాయి. బోర్లు పనిచేయలేదని చెప్పినా కొత్తపైపులు లేవని చెబుతున్నారే తప్ప మరమ్మతు చెయ్యలేదు. 4సచివాలయం సంఘంవీధి ఒక సెక్రటరీ ఇంటి పన్నువసూలు చేసి తన సొంత ఖర్చులుకు ఉపయోగించుకొన్నాడు. టౌన్‌ప్లానింగ్ అధికారులు అడ్మిన్లు ప్రజల వద్ద డబ్బు వసూళ్ళ చేసినట్లు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లే కమీషనర్ తీరు చూస్తూంటే అంతా ఒక్కటే అని ఉందని అన్నారు. 5వార్డులో ఉన్న ఒక వ్యక్తి అనర్హులుగా ఉన్నవాడుకు వాలంటీరీలకు తెయకుండా పింఛను అందజేస్తూన్నారు. ఆవ్యక్తివద్దనుంచి వసూళ్ళు చేస్తున్నారన్న సమాచారం మావద్ద ఉందని అన్నారు. అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగులు 156 మంది ఉన్నారు. వారంతే ఎంతమంది పనిచేస్తున్నారు. ఎంత మంది బయట తిరుగు తున్నారని ప్రశ్నించారు. దీనిపై వెంటనే సమాదాం చెప్పాలనా విరుచుకు పడ్డారు. దీనిపై సమాదానం చెప్పేవరకు బయటుంటామని రెండువర్గాలు వెళ్లిపోయారు. అనంతరం కొంతమంది ఉండి బడ్జెట్‌అమోదం తెలియ జేసారు. ఈవిషయాలపై సమాదానం చెబుతామని చైర్మన్ వివరణ ఇచ్చారు.భోజనాలు చేయకుండా వెల్లిపోవడంపై ఎమ్మెల్యే ఈపద్దతి మంచిది కాదన్నారు.

## పనులు పూర్తి కావాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, జనవరి 31 ప్రభాతవార్త :** ఇది పనుల సీజన్ పనులు పూర్తి కావాల్సిందే అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ పి.ఐ.యు విభాగం క్రింద జరుగుతున్న పనులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన పి.ఎం.జి.ఎస్.వై, ఆర్. సి.పి.ఎల్.డబ్ల్యు.ఇ, ఎపిఆర్.ఆర్.పి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల సీజన్ ను వృధా చేయరాదని ఆయన స్పష్టం చేశారు. అటవీ ప్రాంతంలో నిర్మించే రహదారులపై అటవీ శాఖతో సమన్వయం చేయాలని ఆయన ఆదేశించారు. ఒడిశా సరిహద్దు ప్రాంతంలో రహదారుల నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని ఆయన సూచించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా వెంటనే అప్ లోడ్ చేయాలని, అవసరం మేరకు త్వరగా విడుదలకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సమస్యలు తక్షణం పరిష్కరించాలని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో 28 పి.ఎం.జి.ఎస్.వై రహదారి పనులలో ఇప్పటి వరకూ 13 పనులు పూర్తి చేశామని చెప్పారు. ఆర్.సి.పి.ఎల్.డబ్ల్యు.ఇ క్రింద 35 రహదారి పనులు ఉండగా 17 పనులు పూర్తి చేశామని ఆయన వివరించారు. 6 బ్రిడ్జి పనులలో ఒకటి పూర్తయ్యిందని చెప్పారు. సమావేశంలో పాలకొండ కార్యనిర్వాహక ఇంజినీర్ రాధారాణి, డిఇలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



**గంట్యాడ, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని కొండ తామరపల్లి గ్రామంలో కోడెల ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ డాక్టర్ 45 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిమందులు పంపిణీ చేశారు. కోడెల అప్పలస్వామి నాయుడు 29వ వర్ధంతిని పురస్కరించుకొని వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాసరావు, ఎర్ర చంద్రమ్మ రోగులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుతో లాభాలు : ఏడిఏ



**గజపతినగరం, జనవరి 31 ప్రభాతవార్త :** చిరుధాన్యాల సాగు ఎంతో లాభదాయకమనీ గజపతినగరం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడిఏ) కె.మహారాజన్ అన్నారు. మంగళవారం మండలములోని శ్రీరంగ రాజపురం గ్రామంలో మొక్కజొన్న పంటకు సంబంధించి పొలంబడి , చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం ఆ శాఖ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ప్రస్తుతం చిరుధాన్యాలకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో చిరుధాన్యాలు పండించ వచ్చునన్నారు. అలాగే సాగుకు నీటి వినియోగం తక్కువ మోతాదు సరిపోతుందన్నారు 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా పరిగణించడం జరిగిందన్నారు చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అన్నారు. అనంతరం మొక్కజొన్న పంటకు సంబంధించి చేపట్టిన పొలంబడి కార్యక్రమంలో రైతులకు యాజమాన్య పద్ధతులు, చీడ పురుగుల యాజమాన్యం, ఎరువులు వాడకం, నీటి తడులు గురించి వివరించారు. మొక్కజొన్నలో పూతకు ముందు, పూత దశలో, గింజ పాలు పోసుకున్న దశలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా జొన్నాడ జాతర



**విజయనగరం రూరల్ జనవరి 31 ప్రభాతవార్త :** డెంకాడ మండలం జొన్నాడ పైడితల్లి అమ్మవారి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనానికి క్యూ కట్టారు. జాతీయ రహదారి అనుకుని అమ్మవారి జాతర జరగడంతో వాహనాల రాకపోకలను ఇబ్బంది లేకుండా డెంకాడ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రముఖులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.జొన్నాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభలతో ఆలయం వరకు డప్పులతో వచ్చి సంప్రదాయ బద్ధంగా మొక్కుబడులు తీర్చుకున్నారు. పండగ నేపథ్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## వైయస్సార్ భీమా పేదలకు భరోసా : చైర్‌పర్సన్



**సాలూరు, జనవరి 31 ప్రభాతవార్త :** సీఎం జగన్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేదలకు ఆసరాగా ఉంటూ వారిని ఆదుకుంటున్నారు. అందులో భాగంగా స్థానిక 9 సచివాలయం సంబంధించి గాంధీనగర్ 2 లో ఉన్న 19 వార్డు యామజాలవారి వీధిలో నివాసం ఉంటున్న పుల్లభట్ల పవన్‌కుమార్ ఈ నెల 28 తేదీన గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ భీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద మృతి చెందిన పవన్ కుమార్ అంత్యక్రియల నిమిత్తం తల్లి అయిన శాంతకుమారి ఇంటికి మంగళవారం వెళ్లి మున్సి పల్ చైర్ప ర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ 10 వేలు అందించారు. అ నంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలపాలిట పరమవాదిగా ప నిచేస్తుందని, వారిని అదుకున్నందుకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం పాలనలో అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వెల్ఫేర్ డవలప్‌మెంటుసెక్రెటరీ అల్లు ఈశ్వరరావు, వాలంటీర్ బి.మాధురి, కన్వీనర్ మజ్జి నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికెలను సందర్శించిన వ్యవసాయ శాఖ జెడి



**నెల్లిమర్ల, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని సీతారామునిపేట, రామతీర్ధం రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కోరాడ త్రినాధస్వామి మంగళవారం తనిఖీ చేశారు. సీతారామునిపేటలో అపరాలు పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కజొన్న రాగి పంటలు పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. రబీలో చిరుధాన్యాలు రాగి, సామలు, కొర్రలు సాగు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ, ఎఇఓ నాగరాజు, వివిఎ కారుకొండ శ్యామ్‌కుమార్, చంద్రరావు, మాజీ సర్పంచ్ రాంబార్కి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**గంట్యాడ, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని మధుపాడ గ్రామంలో నోట్ల శంకర్రావు 32 పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతుడు తన సొంత ఇంటిలో 40 వేలు తీసుకొని వెళ్ళిపోగా తల్లి దండ్రులు మందలిస్తారనే భయంతో పొలంలో ఈ నెల 28న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారకస్థితిలో ఉన్న శంకర్రావు ను స్థానికులు 108 వాహనంలో ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషా మించడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విశాఖపట్నం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎస్ఐను అభినందించిన ఎస్పీ దీపిక పాటిల్



**సంతకవిటి, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ రావును జిల్లా ఎస్పీ దీపికాపాటిల్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా క్రైమ్ సమావేశంలో ఎస్.ఐను అభినందించి సత్కరించారు సైబర్ క్రైమ్ కేసును చేదించడంలో ఎస్.ఐ జనార్ధన్‌రావు ఉత్తరప్రదేశ్ వెళ్లి కేసును చేధించడంలో చూపిన ధైర్యాన్ని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంస పత్రంతో సత్కరించారు. ఎస్.ఐకు పలువురు ఎస్.ఐలు బొబ్బిలి డిఎస్పీ, రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర పోలీస్ సిబ్బంది అభినందించారు.

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### – జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ



**వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనీ, అందుకనుగుణంగా విద్యాబోధన జరగాలనీ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి. రమణ సూచించారు. మంగళవారం మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. శత శాతం ఫలితాలు సాధించేందుకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి విద్యా ప్రమాణాలు మెరుగు పడే విధంగా దృష్టి సారించాలన్నారు. 6, 7 10 తరగతులకు వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. అంతే కాకుండా పలు ప్రశ్నలు వేసి సమాధానాన్ని రాబట్టుకున్నారు. ఇటీవల ఇదే పాఠశాలలో క్రీడలలో బంగారు పతకాలు తీసుకు వచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు రికార్డులను పరిశీలించారు. డిఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## సంస్కృత కళాశాలకు నృత్యప్రజ్ఞ అవార్డు..!



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 31 ప్రభాతవార్త :** స్థానిక మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల విద్యార్థులు విశ్వకళావేదికపై నృత్య ప్రజ్ఞ అవార్డును సొంతం చేసుకుని అరుదైన ఘనతను సాధించారు. వరల్డ్ ఫోరం ఫర్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ప్రపంచ స్థాయిలో ఆన్‌లైన్ వేదికపై వివిధ కళారంగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ పండిట్ రవిశంకర్ ఆధ్వర్యంలో గత ఏడాది జూలైలో నిర్వహించిన ఈ పోటీల్లో భాగంగా గాత్రం, సంగీత వాయిద్యం, జానపద నృత్యం విభాగాల్లో పాల్గొని వివిధ దశలను అధిగమించి ఈ అవార్డును సాధించారు. ఈ పోటీల్లో పలు దేశాలు పాల్గొనగా యావత్ దక్షిణ భారతదేశంలోనే ఈ కళాశాల అవార్డును సాధించడం విశేషం. కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ తదితరులు ప్రోత్సహాన్ని అందజేశారు. కళాశాల విద్యాకమిషన్ డాక్టర్ పోలా బాస్కర్. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గౌరీశ్వరావులు నృత్య బృందం గాయత్రీ, వసంత, శ్రావణి, మల్లేశ్వరి, శైలు, భారతిలను అభినందించారు. ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన వేదికపై అవార్డును స్వీకరించారు.

## రామతీర్ధంలో నేడు సీతారాముల కళ్యాణోత్సవం

### – ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు





**నెల్లిమర్ల,జనవరి 31 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం, రామస్వామి వారి దేవస్థానంలో ఫిబ్రవరి ఒకటో తేదీ బుధవారం రాత్రి సీతారాముల తిరుక్క ళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగు నున్నది. ఏటా భీష్మ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆలయాన్ని దేవ స్థానం సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి డివివి ప్రసాదరావు పర్యవేక్షిస్తున్నారు. ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనందించేందుకు వచ్చే భక్తుల వసతి కోసం టెంట్‌లను ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవం బుధవారం రాత్రి పది గంటలకు ప్రారంభమై తెల్లవారుజ్జామున మూడు గంటల వరకు కొనసాగుతుంది. విశ్వక్షేణ పూజతో ప్రారంభం కానున్న ఈ కళ్యాణం తలంబ్రాలు తంతుతో పూర్తవుతుంది. కళ్యాణం ఆద్యంతం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరుగుతుంది. ఈ కళ్యా ణోత్సవాలకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులతో పాటు పరిసర మండలాల భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారు. కళ్యాణోత్సవానికి ముందు సీతారామలక్ష్మణ విగ్ర హాలను వేర్వేరుగా ఊరేగింపు చేసే ఎదురుసన్నాహ కార్యక్రమం ఎంతో ఆనందంగా జరుగుతుంది. కళ్యాణోత్సవంలో శ్రీరాముడి తరపున విజయనగరం మహరాజుల కుటుంబానికి చెందిన ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబీకులు హజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అలాగే వదువు సీతమ్మ తల్లి తరపున పూసపాటిరేగ కు చెందిన ఏకుల అప్పలస్వామి కుటుంబీకులు వ్యవహరిస్తారు. సీతమ్మతల్లికి పట్టు వస్త్రాలతో పాటు బంగారు శత మానాల్ని వారు సమకూరుస్తారు. ఈ ఉత్సవాలకు అతిధులుగా జిల్లాకు చెందిన పలువురు ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది.

## కేంద్రం ఇచ్చిన పధకాలనే జగన్ వాడుకుంటున్నారు

### – బిజెపి రాష్ట్ర అద్యక్షుడు సోమువీర్రాజు



**బొబ్బిలి, జనవరి 31 ప్రభాతవార్త :** కేంద్ర ఇచ్చిన రాయతీలనే వైఎస్ఆర్ పార్టీ వాడుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక లోకబంధు రెసిడెన్సీ లో జిల్లా స్థాయి కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెట్టి రైతు పంట కొంత తీసుకుని చేతులత్తేశారన్నారు. 76 మెట్రిక్ టన్నులకు37 మెట్రిక్ టన్ను కొనుగోలు చేసారన్నారు. 90లక్షల రేషన్‌కార్డులకు బియ్యం అందజేస్తే వాటిని పంపిణీచేయక తనఖాతాలో వేసు కొంటున్నారన్నారు. జగన్ బొమ్మ పెట్టుకొంటు రేషన్ అందజేయడం మంచింది కాదన్నారు. నరేంద్రమోదీ పోటో కూడా పెట్టాలన్నారు. పార్టీబలోపేతాకి కార్యకర్తలకు శిక్షణ అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ మాదవ్, జిల్లా అధ్యక్షులు రెడ్డిశాంతి, పెద్దింటి మనోజ్ విజయనగరం జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించి ఎఒ



**బాడంగి, జనవరి 31 ప్రభాతవార్త :** అనవరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె.శిరీష క్షేత్ర పరిశీలనా చేయడం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రాములు/లీటర్ నీటికి లేదా అగ్నియాస్త్రం కానీ పిచికారి చేయాలనీ సిఫార్సు చేశారు. వేరుశనగపంటలో కుళ్ళు తెగులు ఉదృతి ఎక్కువగా ఉన్నందున మంకాజెబ్ 2.5 మిల్లీలీటర్లు నీటిని కలిపి పిచికారి చేయాలని సిఫార్సు చేయటం జరిగిందన్నారు. అనంతరం రబీ ఇ- పంట నమోదు చేసిన రికార్డ్స్‌ను సూపర్‌వైజర్ చూసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, వివిఎ మాధవి లత వైస్ ప్రెసిడెంట్ దోకల అప్పలనాయుడు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



**గజపతినగరం, జనవరి 31 ప్రభాతవార్త :** గజపతినగరం ప్రజల ఇలవేల్పు ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ దర్శనానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మ వారి శిఖర ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా చివరిరోజు మంగళవారం పసుపు, కుంకుమ సమర్పణ కార్యక్రమం చేపట్టారు. దీంతో భక్తులు తమ తమ మొక్కలను చెల్లించుకునేందుకు కోళ్ళు చీరలతోపాటు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించకున్నారు. శ్రీరామదూత యువజన సంఘం ముందుస్తు ఏర్పాట్లతో దర్శనం భక్తులకు ప్రశాంతంగా జరిగింది. దర్శన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వాహకులు చేపట్టారు. గుడి పునర్నిర్మాణకర్త కందుల చిన్నయ్య స్వామి ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి.

## ఉన్నతపాఠశాలను సందర్శించిన జేసీ



**రామభద్రపురం, జనవరి 31 ప్రభాతవార్త :** జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 6,8 తరగతులను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లు ఏ విధంగా పని చేస్తున్నాయి, ఏ మేరకు ఉపయుక్తంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనపై ఆరా తీశారు. పాఠశాలలో బ్లాక్‌బోర్డులు, బెంచ్‌లు, అదనపు టాయిలెట్లు అవసరం ఉందని ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు జె.సి దృష్టికి తీసుకెళ్ళారు. ఈయన వెంట ఆర్డీఒ శేషశైలజ, ఎంఇఒ తిరుమల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తిని ఆస్వాదిస్తూ ఉత్తమ సేవలందించండి : కలెక్టర్



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని.. ఆ వృత్తిని ఆస్వాదిస్తూ ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించాలని మెడికల్ ఆఫీసర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. చక్కటి చిరునవ్వుతో పలకరించడం ద్వారా రోగుల మనసును తేలిక చేయాలని తర్వాత చికిత్స అందజేయాలని హితవు పలికారు. ఇటీవల నియమితులైన మెడికల్ ఆఫీసర్ల నిమిత్తం స్థానిక డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో మంగళవారం ఒన్ డే ఓరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సూర్యకుమారి వైద్యులను ఉద్దేశించి మాట్లాడారు. పనిని భారంగా కాకుండా ఇష్టంగా చేయాలని, పేద ప్రజలకు వైద్యపరమైన సేవలందించడం అదృష్టంగా భావించాలని.. మనసుకు సంతృప్తి కలిగేలా పని చేయాలని పేర్కొన్నారు. వైద్య వృత్తిలో ఉన్న వారికి ముఖ్యంగా సమయపాలన, ప్రశాంతత అవసరమని వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ప్రజలతో ప్రేమ పూర్వకంగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోవాలని, మెరుగైన రీతిలో చికిత్స అందజేయాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా.ఎస్.వి. రమణ కుమారి, జిల్లా మలేరియా అధికారిణి డా.తులసి, ఇతర వైద్యులు, డెమో సెక్షన్ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాచురల్‌స్టార్ నాని చిత్రం ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని 30వ చిత్రానికి నూతన దర్శకుడు శౌర్యన్ దర్శ కత్వం వహించనున్నారు.. మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందం రెడ్డి తీగల, మూర్తి కెఎస్ ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై భారీఎత్తున, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో



నిర్మించనున్నారు.. ఈ సినిమా మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ముహూర్తం షాట్‌కు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా, అశ్వినీదత్ కెమెరా సిచ్చాన్ చేశారు.. బుచ్చిబాబు, కిషోర్ తిరుమల , హను రాఘవపూడి, వశిష్ట, వివేక్ ఆత్రేయ కలిసి తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.. అంతకుముందు విజయేంద్ర ప్రసాద్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి మేకర్ స్‌కు స్క్రిప్టును అంద జేశారు.. పలాస కరణ్‌కుమార్, గిరీష్ అయ్యర్, దేవకట్టా, చోటాకె నాయుడు, సురేష్‌బాబు, దిల్‌రాజు, 14 రీల్స్ గోపీ రామ్ ఆచంట, ఎకె అనిల్ సుంకర, మైత్రి రవి, డివివి దానయ్య, స్రవంతి రవికిశోర్, కెఎస్‌రామారావు, సాహుగారపాటి, ఏషియన్ సునీల్, అభిషేక్ అగర్వాల్, నిహారిక కొణిదెల, కళ్యాణ్ దాసరి తదితరులు పాల్గొ న్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది..మృణాళ్ ఠాకూర్ ఈ చిత్రంలో నానికి జోడీగా నటించ నున్నారు. కొంతమంది ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. సాన జాన్ వర్గీస్ ఐఎస్‌సి డిఓపీగా, హృదయం ఫేమ్ కంపోజర్ హీషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిచనున్నారు

# దళపతి విజయ్ మూవీలో సంజయ్ దత్

దళపతి విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో7 స్క్రీన్ స్టూడియో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు.. మాస్టర్, వారసుడు వంటి బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత మూడవ సారి విజయ్‌తో కలిసి ప్రొడక్షన్ హౌస్ చేస్తున్న ఈచిత్రానికి దళపతి 67





అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. మాస్టర్‌తోమాసీవ్ సక్సెస్ అందుకున్న విజ య్, లోకేష్ కనగరాజ్ కలయికలో వస్తున్న రెండో ప్రాజెక్టు ఇది.. లతిత్ కుమార్ నిర్మించారు.. జగదీష్ పళనిసామి సహనిర్మాత.. జనవరి 2న ప్రారంభమైన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ క్రేజీ ప్రాజెక్టులోచేరారు.. ఈచిత్రంలో భాగం అయినందుకు ఆనందం వ్యక్తంచేశారు.. దళపతి 67 వన్ లైనర్ విన్నపుడే ఈచిత్రంలో భాగం అవుతానని తెలుసు, ఈ ప్రయాణాన్ని ప్రారంభించినందుకు చాలా థ్రిల్‌గా ఉందన్నారు. ఈసినిమాలో ప్రియా ఆనంద్ కూడ భాగం కానుంది.. ఈచిత్రంలో అద్భుతమైన తారాగణం, టీంతో కలిసిపనిచేయటానికి ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి రామ్‌కుమార్‌బాలసుబ్రమణియన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## 10న వస్తున్న 'అల్లంత దూరాన'

గతంలో బాలనటుడిగా , ఆతర్వాత హీరోగా రాణిస్తున్న విశ్వకార్తికేయ తాజాగా నటించిన సినిమా అల్లంత దూరాన.. ఇందులోఆయనకు జోడీగా ప్రముఖ నటి ఆమని మేనకోడలు హ్రితక శ్రీనివాస్ నాయికగా నటించింది... చలపతి పువ్వల దర్శకత్వం వహించారు. ఆర్‌ఆర్‌క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై శ్రీమతి కోమలి సమర్పణలో నిర్మాత ఎన్.చంద్రమోహనరెడ్డి తెలుగు, తమిళ భాషల్లో నిరి ్మంచిన ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది... ఫిబ్రవరి



10న ఈసినిమాను విడుదల చేయనున్నారు. కథ కథనాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తీసిన సినిమాగా చెప్పారు.. హైదరాబాద్‌తోపాటు కార్వేటినగరం, పుత్తూరు, తిరుపతి, ఆర్‌కెవి పేట, కేరళ, తదితర ప్రాంతాల్లో షూటింగ్ చేశామని తెలిపారు. తెలుగుతోపాటు కొందరు ప్రముఖ తమిళ నటీనటులు నటించారన్నారు. చిత్ర దర్శకుడు చలపతి పువ్వల మాట్లాడుతూ, ఫీల్‌గుడ్ లవ్ స్టోరీ అన్నారు..చాలా క్వాలిటీగా చిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. హీరో విశ్వకార్తికేయ మాట్లా డుతూ, ఇలాంటి చిత్రంలో నటించటం తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## 'పొన్నియిన్ సెల్వన్ -2' అప్‌డేట్



ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన చిత్రం పొన్నియిన్ సెల్వన్. థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది..ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈచిత్రం తమిళనాట ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రెండో భాగంపై తాజాగాయూనిట్ ఒక ప్రకటన చేసింది.. పొన్నియిన్ సెల్వన్2 ఏప్రిల్ 28న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో విక్రమ్ , కార్తీ, ఐశ్వర్యరాయ్ బచ్చన్, జయం రవి, త్రిష, ఇతరులు ప్రధానపాత్రల్లో నటించారు. ఈ ఎపిక్ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. పొన్నియిన్‌సెల్వన్ 1 కూడ ఇదే ఫార్మాట్‌లోవిడుదల అయ్యింది. మద్రాస్ టాకీస్‌తో కలిసి లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ పాన్‌ఇండియన్‌కు ఆస్కార్ విజేత, సంగీత దర్శకుడు ఎఆర్‌రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

## 'గ్యాంగ్‌లీడర్' రీరిలీజ్ డేట్



మెగాస్టార్ చిరంజీవి తాజాగా వాల్తేరు వీరయ్య విజయంలో ఉన్నారు.. బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షంకురుస్తుందనే సంగతి తెలిసిందే..కాగా లేటెస్ట్ టాలీవుడ ట్రెండ్‌లో మెగాస ఆర్‌ఆల్‌టై బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాల్లో ఒకటైన గ్యాంగ్‌లీడర్ చిత్రం రీరిలీజ్‌కు డేట్ ఫిక్స్‌చేసుకుంది.. ఈఏడాది ఫిబ్రవరి 11న గ్రాండ్‌గా విడుదల కాబోతున్నట్టుతెలుస్తోంది. మెగాస్టార్ కెరీర్‌లో తన మాస్‌ని మరో లెవల్లో చూపించిన సినిమా ఇది.. అందుకే దీనికి మెగా ఫ్యాన్స్‌లోఓ ప్రత్యేక స్థానం ఎపుడూ ఉంటుంది.. ఈచిత్రంలో విజయశాంతి హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే..

## స్టార్ డైరెక్టర్ వారసుడు పుట్టాడు..



దక్షిణాది స్టార్ డైరెక్టర్లలో ఒకరైన అట్లీ.. రాజా రాణి, మెర్సల్ , తేరి, బిగిల్ వంటి కొన్ని భారీ బ్లాక్‌బస్టర్లను అందించ టంతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. 2024లో ప్రియాను వివాహం చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రియా గర్భం గురించి శుభవార్త తెలిపారు. తాజాగా అట్లీ తన సోషల్‌మీడియా ప్రొఫైల్‌కు వెళ్లి ,వారికి మగబిడ్డ పుట్టాడని గుడ్‌న్యూస్ ప్రకటించారు. ప్రపంచంలో ఇలాంటి అనుభూతి మరెక్కడా లేదని, పేరెంట్ హుడ్‌యొక్క కొత్త ఉత్తేజకరమైన సాహసం ఇవాళ ప్రారంమైందని ఆయన పేర్కొన్నారు.వర్క్ ఫ్రంట్‌లో, అట్లీ తదుపరిది బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్‌తో చిత్రానికి జవాన్ అని పేరు పెట్టారు. ఈచిత్రం జూన్ 2న పాన్‌ఇండియామూవీగా విడుదల కానుంది.. ఈచిత్రంలో నయనతార హీరో యిన్‌గా నటిస్తోంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## నందమూరి కళ్యాణ్‌రామ్ అమిగోస్‌లో బాలయ్య మూవీ సాంగ్ రీమిక్స్‌సాంగ్

డిఫరెంట్ చిత్రాలు, విలక్షణమైన పాత్రల్లో నటిస్తూ తనకంటూ ఓప్రత్యేక గుర్తింపుసంపాదించుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంతో నటించినచిత్రం అమిగోస్.. రాజేంద్రరెడ్డి దర్శక త్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని,వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న భారీగా విడుదలకానుది.. ఈసినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగాసాగుతున్నాయి.. ఇప్పటికే విడుదలైన అమిగోస్ మూవీ టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. మంగళవారం ఈసినిమా నుంచి సెకండ్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది..నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ధర్మక్షేత్రం చిత్రంలో మంచి మెలోడీగా ఉన్న ఎన్నో రాత్రు లొస్తాయిగానీ.. సాంగ్‌కు ఇది రీమిక్స్ సాంగ్.. ధర్మక్షేత్రంలోని ఈపాటను ఎస్పీబాలు ఆలపించారు.. యాధృచ్ఛికంగా ఇపుడు అదే పాటకు రీమిక్స్ సాంగ్‌నుకూడ ఆయనతనయుడు చరణ్ ఆలపించారు. ఈ వీడియోసాంగ్ కళ్యాణ్‌రామ్, అషికా రంగనాథ్ మధ్య సాగే బ్యూటిఫుల్ రొమా న్స్‌ను చక్కగా ఎలివేట్ చేస్తోంది.. చక్కటి ట్యూన్‌కు తగ్గ సాహిత్యం విజువల్స్ ఆడియెన్స్ కళ్లకు ట్రీట్‌లాగా ఉంది.. శాండిల్‌వుడ్‌బ్యూటీ ఆషికా రంగనాద్ ఈ మెలోడీ మ్యూజిక్‌లోమరింత అందంగా కన్పిస్తుంటుప.. కళ్యాణ్‌రామ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. బెస్ట్ సాంగ్స్ ప్లే లిస్ట్‌లో ఈ రీమిక్స్ సాంగ్ స్థానందక్కించుకుంటుందనటంలో సందేహం లేదు. జిబ్రాన్ సంగీతం అందించారు. ఫిబ్రవరి 10 ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు ఈచిత్రంరాబోతోంది.

## వరల్డ్ ప్రీమియర్‌కు రెడీ



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో హరి హరీష్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్‌థ్రిల్లర్ యశోద... ఉన్ని ముకుందన్, మురళి శర్మ, వరలక్ష్మీశరత్‌కుమార్, రావు రమేష్ కీలకపాత్రల్లో నటిం చారు. ఈచిత్రం గతఏఆది థియేటర్లలో విడుదలై సూపర్ హిట్ అయ్యిది. ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులను, అభి మానులను విశేషంగా ఆకట్టు కుంది.. అయితే ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అలరించటానికి సిద్ధమైంది.. ఈచిత్రం ఈటీవి తెలుగులో ఆది వారం సాయం త్రం ప్రసారం కానుం దని తెలిపారు. శ్రీదేవిమూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.

## 'ఊహకు అందనిది' ప్రారంభం

రంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రముఖ నేపథ్య గాయని చిత్ర పాడిన శ్రీ రాముడా , ఈశ్వరుడా అనే పాట రికార్డింగ్‌తో ఎంఎన్‌ఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎంతో గ్రాండ్‌గా ప్రారంభమైన నూతన చిత్రం ఊహకు అందనిది... ఈసినిమాను భారీ బడ్జెట్ తరహాలో హైగ్రాఫిక్స్‌తోపాటు అత్యంత హైటెక్నికల్ వాల్యూస్ కలిగిన నిర్మాణ విలువలతో నిర్మింబచోతున్నారు.. ఈసినిమా టైటిల్ చదివినపుడు టైటిల్‌లోనే సినిమా బా ్యగ్రౌండ్ లైన్ ఎవరి ఊహకు అందరు అనే కాన్సెప్ట్‌ను రివీల్



చేశారు.. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోవస్తున్న భారీ బడ్జెట్ మూవీ. అనేది అందరికీ అర్ధమవుతోంది.. నిర్మాతలు మంచి కంటెంట్‌తోతెరకెక్కిస్తున్న ఈసినిమాలో భారీ తారాగణంతోపాటు అత్యంత భారీ బడ్జెట్ సినిమాలకు ఏమాత్రం తీసిపోనివిధంగాతీస్తున్నారు.. ఏప్రిల్‌లోషూటింగ్ మొదలుపెట్టి డిసెంబర్‌లో చిత్రాన్ని పూర్తిచేసి జనవరిలో విడుదల చేయాలని యూనిట్ భావిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామన్నారు.

## స్వల్ప చికిత్స పొందుతున్నా: ఇలియానా

తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ భామగా ఇలియానా అందరికీ సుపరిచితమే..దేవదాసు మూవీతో టాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది..తొలి చిత్రంతోనే మంచి విజయం అందుకుంది.. ఆ తర్వాత పెద్ద దర్శకులు, స్టార్ హీరోల సరసన కూడ నటించి మెప్పించింది.. తెలుగు, తమిళ,



హిందీ భాషల్లో పలుచిత్రాలు చేసింది.. విఫషయానికొస్తే తరచూ సోషల్‌మీడియా అకౌంట్స్‌ద్వారా అభిమానులకు టచ్‌లో ఉండే ఈభామ ఇటీవల కొంత అనారోగ్యం కలిగిందని, అందువల్ల తనకు డాక్టర్లు ట్రీట్మెంట్ ఇస్తున్నారని సెలైన్‌పెట్టి ఉన్న ఫొటోను షేర్ చేసింది.. తనకు పెద్దగా ప్రమా దమేమీ లేదని త్వరలోనే కోలుకుంటున్నట్టు తెలిపారు. ఇక అది చూసిన పలువురుఅభిమానులు ఆమెకు ఏమైందో అని ఆందోళన చెందారు. పెద్దగా ప్రమాదం ఏదీ లేదని తెలియటంతో ఆమె త్వరగా కోలుకోవాలని సంతోషంగా తిరిగి రావాలని కామెంట్లు పెడుతున్నారు.

## బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం

షారూఖ్‌ఖాన్ హీరోగాదీపికా పడుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్‌ఫిలింస్ బ్యానర్‌పైరూపొందిన భారీ మూవీ పఠాన్.. సిద్ధార్థ ఆనంద్ తెరకెక్కించిన ఈమూవీలో జాన్‌అబ్రహం నెగటివ్ రోల్ చేశారు. ఇక ఇటీవల విడుదలైన పఠాన్ మూవీ ఫస్ట్‌డే షో నుంచి ఫ్యాన్స్, ఆడియెన్స్ నుంచి సూపర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఇంకా అనేక ప్రాంతాల్లో కలెక్షన్లు అదరగొడు తోంది.. షారూఖ్ కెరీర్‌లోనే కాకుండా ఇటీవల రిలీజ్ అయిన పలు భడా మూవీస్ కలెక్షన్లు రికార్డులను సైతం బద్దలు కొడు తోందని మేకర్స్ తెలిపారు. సోమవారం ఈమూవీ రూ.25.5 కోట్లు నెట్ కలెక్షన్లను సొంతంచేసుకుందని పేర్కొన్నారు. మొత్తంగాచూస్తే రూ.296.5 కోట్ల నెట్ కలెక్షన్ రాబట్టి రూ.300 కోట్లకు చేరువు అవుతోంది. ఈచిత్రంలో సల్మాన్‌ఖాన్ ఒక క్యామియో పాత్రలోనటించారు.



# దిమిలిలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరం

కొత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దిమిలి గ్రామంలో ప్రముఖ ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి 83 మంది కంటి రోగులు హాజరు కాగా వారందరికీ ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఇప్పిలి జానకిరామయ్య పరీక్షలు గావించారు. ఈ మేరకు కంటి వైద్యాధికారి జానకిరామయ్య మాట్లాడుతూ 31 మందికి కంటి శుక్లాలు (దృష్టిలోపం) కలిగి ఆపరేషన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికైన వారందరికీ మరో నెల రోజుల్లో శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్)కి అందించనున్నట్లు స్థానిక విలేకర్లకు తెలియజేశారు. మిగిలిన 52 మంది సాధారణ కంటి సమస్యలు కలిగిన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య, ఎంపీటీసీ జి.కలువమ్మ, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, పి.హెచ్.ఎన్ అప్పలమ్మ, ఎంఎల్‌హెచ్‌పి స్వర్ణకుమారి, హెచ్‌ఎ ఈశ్వరరావు, ఎఎన్ఎం సవరమ్మ, ఆశా కార్యకర్తలు జ్యోతి, రత్నకుమారి, శాంతమ్మ, వసంతలతో పాటు 83 మంది వివిధ కంటి సమస్యలతో బాధ పడుతున్న కంటి రోగులు పాల్గొన్నారు.

# భూరీసర్వేలో గ్రామ వాలంటీర్లు రైతులు పూర్తి బాధ్యత వహించాలి : తహశీల్దార్ పి.బాల

కొత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త



భూ-రీసర్వేలో గ్రామ వాలంటీర్లు రైతులు పూర్తి బాధ్యత వహించాలని కొత్తూరు తహశీల్దార్ పాము బాల అన్నారు. కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో మంగళవారం రైతులు గ్రామ వాలంటీర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కొత్తూరు తహశీల్దార్ పాము బాల మాట్లాడుతూ బుధవారం నుంచి పారాపురం గ్రామంలో జరగబోయే భూ-రీసర్వేలో గ్రామ రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి సర్వే చేపట్టిన రోజు నాటికి భూమికి సంబంధించిన ప్రతిరైతూ సర్వే టీం సభ్యులకు అందుబాటులో ఉండేలా గ్రామ వాలంటీర్లు పని చేయాలని సూచించారు. సర్వేజరిగిన రోజు సంబంధిత రైతు తన ఫోటో, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్‌తో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వాలంటీర్లతో పాటు నేరుగా రైతులకు ఎమ్మార్వో బాల పేర్కొన్నారు. అంతకంటే ముందు గ్రామ సర్వేయర్, మండల సర్వేయర్, విఆర్వో అల్లు తిరుపతిరావు, ఎన్.వి.రమణయ్య, వలురౌతు నారాయణరావులు కూడా భూరీసర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి ఆస్తులు కలిగినవారు ఎవరైనా ఉంటే సర్వే చేసిన నాటికి ముందుగానే సంబంధిత వ్యక్తులు ఒక ఒప్పందానికి వచ్చి సహకరించాలని తెలిపారు. ఫేక్ పాస్ పుస్తకాలతో తగువులు కలిగిన ఆస్తులతో సర్వే స్థలానికి రావద్దని ముందుగానే తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, గ్రామ సర్పంచ్‌లు కుంచాల రత్నం, కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, తహశీల్దార్ పాము బాల, ఆర్ఎస్‌డిటి వెంకటరావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ ఎన్.వి.రమణయ్య, గ్రామ సర్వేయర్ అల్లు తిరుపతిరావు, విఆర్వో నారాయణరావు, మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, సచివాలయ కన్వీనర్ యందవ రవికుమార్ (జీవా), గ్రామ పెద్దలు తోట కిరణ్‌కుమార్, కె.నూకరాజు, కె.చిన్నారావు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రత్నాకర్, వీఎఎ పూర్ణిమ, కలిగాం సెక్రటరీ శివరంజిని, గ్రామ వాలంటీర్లు యజ్జల వినోద్‌సాయికిరణ్, రవణమ్మ, మౌలా దిల్షాన్ బేగం తదితర గ్రామ వాలంటీర్లతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసే వారందరూ ప్రాణదాతలు

పలాస, జనవరి 31 ప్రభాతవార్త



భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లక్ష్మీపురం టోల్ ప్లాజా జాతీయ రహదారుల భద్రత వారోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం వారిచే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో టోల్‌ప్లాజా సిబ్బంది మరియు ఇతర రక్తదాతల నుంచి సుమారు 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ రక్తదానం చేసే వారందరూ ప్రాణదాతలు. ఎందుకంటే అత్యవసర సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారవుతారు. ఇంకా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తినిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌హెచ్ డిప్యూటీ మేనేజర్ సతీష్, పలాస ఎండీఓ రమేష్ నాయుడు, సేఫ్‌వే కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజర్ సెంథిల్‌కుమార్ ప్రారంభించారు. ఇందులో రెడ్‌క్రాస్ సిబ్బంది పి.చైతన్య, కె.సత్యన్నారాయణ, బి.శ్రీధర్ మరియు బ్రాహ్మణతర్లా హైస్కూల్ జూనియర్ జూనియర్ రెడ్‌క్రాస్ నోడల్ అధికారి కొయ్యల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పది పరీక్షలను ఎదుర్కోవాలి

నరసన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం సత్యవరం ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి జి.పగడాలమ్మ సందర్శించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎలా చదివితే భయం లేకుండా పాస్ అవుతారు అనే దాని గురించి చాలా వివరంగా వివరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించి భోజనం కూడా చేసి చాలా బాగుందన్నారు. తృప్తి చెందారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు జె.కృష్ణంరాజును కూడా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థుల కోసం ఎటువంటి ప్రణాళికలు వేశారని ఆ ప్లాన్ కూడా చూసి సంతృప్తి చెందారు. జి.శాంతి, కృష్ణమూర్తి, హైమావతి, శేషారావు, అమ్మినాయుడు, భీమారావు, ఆనంద్, సుభాషిని, సునీత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయిస్తుంది రైతులే

కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త



దళారీ వ్యవస్థను ఆశ్రయిస్తుందని రైతులేనని ఎంపీపీ పైల దేవదాసురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో మాట్లాడారు. శ్రీరాంపురం ఎంపీటీసీ మాదిన విమల సమావేశంలో రైతులు ధాన్యం కొనుగోలుపై అధికారులను ప్రశ్నించారు. కంచిలి మండలంలో రైతుల ధాన్యాన్ని మిల్లులకు చేరవేయడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కల్లం నుంచి మిల్లుకు చేరేవరకు ప్రభుత్వమే బాధ్యత అని చెప్పినప్పటికీ అధికారులు సరిగ్గా రైతుల బాధలను పట్టించుకోకుండా రైతుల ధాన్యాన్ని పంపిణీ విషయంలో విఫలమయ్యారని అన్నారు. మండలంలో చాలా చోట్ల ఇంకా ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. దీనిపై ఎంపీపీ పైల దేవదాసురెడ్డి స్పందిస్తూ రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమని అన్నారు. దళారీ వ్యవస్థ నిర్మూలించి రైతులకు ధాన్యం పంపిణీ విషయంలో డబ్బులు అందించిన విషయంలో ఈక్రాప్ పథకం ప్రవేశపెట్టి రైతులను ఆదుకున్నారని అన్నారు. కాని రాష్ట్రంలో మొదటిసారిగా ఈపథకం ప్రవేశపెట్టారని, దీని వలన కొంత మేర ఇబ్బంది ఉందన్నారు. అంతేగాని రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం చివరి గింజ వరకుకొనుగోలు చేస్తుందని అన్నారు. రైతుల కోసమే చిన్న నుంచి పెద్దస్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల కోసం శ్రమిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని అన్నారు. అలాగే బొగాబెణి పంచాయతీలో వెలుగు సిబ్బంది వలన ఎస్‌హెచ్‌జి లక్షల రూపాయలు ద్వారా మహిళలు నష్టపోయారని దీనిపై అధికారులు ఫిర్యాదు చేసిన వెంటనే విచారణ జరిపి లక్షలాది రూపాయలు అక్రమాలు జరిగినట్టు వాస్తవం బహిర్గతమైనప్పటికి అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఏపిఎం పార్వతిని బొగాబెణి సర్పంచ్ గవర సింహాచలం నిలదీశారు. అక్రమాలు రుజువైనప్పటికీ ఏసిబి అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఒకవేళ అక్రమాలపై చర్యలు చేపట్టకపోతే జిల్లా అధికారులకు స్వయంగా కలిసి ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టేటట్లు చేస్తానని అన్నారు. మాదిన ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ జనవరి నెలకు గాను కేంద్రం అందిస్తున్న ఫ్రీ బియ్యం పంపిణీ చేయలేదని అన్నారు. దీనిపై తహశీల్దార్ హైమావతి స్పందిస్తూ ఫ్రీ బియ్యం రాకపోవడం వల్ల పంపిణీ జరపలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు లద్దుకేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు దుర్గాశి ధర్మారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గావు సంబరంలో పాల్గొన్న నర్సు, ఇప్పిలి

కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త



కంచిలి పంచాయతీ పరిధిలోని గొల్లకంచిలి గ్రామంలో గవర కుటుంబం చేస్తున్న గావు సంబరంలో శ్రీకృష్ణ కమిటీ సభ్యులు నర్సు రామారావు, నర్సు వామంతి, వైకాపా నాయకులు ఇప్పిలి కృష్ణారావు పాల్గొన్నారు. గవర కుటుంబానికి చెందిన సభ్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి

కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



తన సుదూర పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లకంధిడ్డి గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమాలను ఆయన పరిశీలించారు. ఇంటింటా తిరిగి ఎవరెవరికి ఎంత లబ్ధి చేకూరింది అన్నది వివరించారు. అలాగే ప్రజా సమస్యలు తెలుసుకుని తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రంధి బమ్మిడి గణపతిశెట్టి, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజారామానుధ్యరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల శాఖ కన్వీనర్ నూక సత్తరాజు, జెసిఎస్ కోఆర్డినేటర్ గద్దవలస నాగభూషణరావు, కోటపాడ సభ్యులు ఎస్.కె రంజాన్ రాజుభాయ్, అక్కురాడ సురేష్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొండవూరులో గడపగడపకు మన ప్రభుత్వం

పలాస, జనవరి 31 ప్రభాతవార్త



వజ్రపుకొత్తూరు మండలం కొండవూరు గ్రామపంచీయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా పురోగతి చెందేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని వాటిని నారా చంద్రబాబునాయుడు మహిళలను సోమరులుగా తయారు చేస్తారని అప్పటిలో అవహేళనగా మాట్లాడిన విషయం గుర్తు చేశారు. ఇంతకుముందు గ్రామాల్లో ఏదైనా పని కావాలంటే మండల కేంద్రం చుట్టూ కాళ్లరిగేలా తిరిగితే తప్ప పనులు జరుగుతాయని నమ్మకం ఉండేది కాదని కానీ నేడు పరిస్థితి ప్రజలకు లేదని అన్నారు. పరిపాలన అంటే మాటలు చెప్పడం కాదని గ్రామస్థాయిలో ఆ పథకాలు అందుతున్నది లేనిది మీకు అడిగి తెలుసుకోవడానికే ఈ గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం అని చెప్పారు.

# గోదావరి పోలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



కోర్కెలు తీర్చే తల్లి, కొంగుబంగారమైన శ్రీగోదావరి పోలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, భక్తులు ఆధ్వర్యంలో మహాఅన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సహకారంతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దాదాపు పది వేలకు పైగా వచ్చి అమ్మవారి ప్రసాదం ఆరగించారు. ఈ కార్యక్రమంలో చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా పలువురు స్వచ్ఛందంగా సేవలందించారు. స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు, పప్పు కృష్ణారావులు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. గ్రామస్తులు బియ్యం, కూరగాయలు, ధన సహాయం చేసి కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైస్‌మిల్ ఓనర్ బాడాన ఆనంద్ కార్యక్రమంకు కావల్సిన నీటి సౌకర్యం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

# జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

మందస, జనవరి 31 ప్రభాతవార్త



మందస మండలం బేతాళపురం గ్రామంలో సర్పంచ్ మామిడి సింహాద్రి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్ ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్స్ వారిచే మెగామెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. జెమ్స్ హాస్పిటల్ డాక్టర్లు ఈ క్యాంపులో దాదాపు 200 మంది రోగులకు షుగర్, బిపి, ఇసిజి, మొదలగు పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఉచితంగా శిబిరం వద్దనే అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెమ్స్ హాస్పిటల్ ఏరియా మేనేజర్ రాపాక తిరుపతిరావు, పి.ఆర్.ఓ ఎం.కిషోర్ డాక్టర్ స్వరూప్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రాపాక తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ నాయకులు జుత్తు పాపారావు, సంగారు కృష్ణారావు, గుంటు సోమేశ్వరరావు, కీలు మోహనరావు, జుత్తు నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు జుత్తు పాపారావు, కీలు తవిటయ్య, సచివాలయం సెక్రటరీ కూర్మారావు, హార్టికల్చరల్ అసిస్టెంట్ హరికృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



# బియ్యంతో పట్టుబడిన ఆర్టీసీ కార్గో

ఆమదాలవలస, జనవరి 31 ప్రభాతవార్త

సోమవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం వైపు ఓ ఆర్టీసీ కార్గో బస్సు బియ్యంతో పట్టుబడింది. కొత్తరోడ్డు సమీపంలో అధికారుల బృందం బస్సును తనిఖీ చేయడంతో వందల బస్తాల్లో పదకొండున్నర టన్నుల బియ్యం బయటపడ్డాయి. ప్రజారవాణా శాఖకు చెందిన బస్సులో నిర్భయంగా కాకినాడ పోర్టుకు తరలించే క్రమంలో బియ్యం పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారించగా, ఎల్ఎన్‌పేట మండల స్కాట్‌పేట మిల్లు నుంచి రెండు వాహనాల్లో బియ్యం తెచ్చి లోడింగ్ చేసినట్లు డ్రైవర్ తెలిపారు. పార్శిల్ బస్సులో ఎక్కించిన పీడీఎస్ బియ్యాన్ని నేరుగా కాకినాడ పోర్టుకు తీసుకు వెళ్లేందుకు బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపడుతున్నారు. ఆర్టీసీ కార్గో బస్సును సీజ్ చేసి శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై శ్రీకాకుళం సివిల్ సప్లయ్ డిటీ జాఫర్ షరీఫ్ వద్ద ప్రస్తావించగా పట్టుబడ్డ బియ్యం ఎల్.ఎన్.పేట మండల స్కాట్‌పేట సమీపంలోని మిల్లు వద్ద లోడింగ్ చేసినట్టు చెబుతున్నా సంబంధిత మిల్లరు పేరు డ్రైవర్ చెప్పలేకపోతున్నారని చెప్పారు. కాగా అర్ధరాత్రి వరకు ఓ అధికార పార్టీ నేత అధికారులతో మంతనాలు సాగిస్తున్నట్లు ప్రచారం సాగింది. బియ్యాన్ని వదిలేయాలని, మిల్లరు పేరు తప్పించాలని రకరకాలుగా ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం.

# గ్రామ గ్రామాన వైఎస్సార్ సీపీ కార్యక్రమం

పాతపట్నం, జనవరి 31 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ అనే కార్యక్రమం మెళియాపుట్టిలోని జోడూరు పంచాయతీలో సవర సజ్జనపురం, కాపు సజ్జనపురం, రాజుపురం, చీడిపాలెం, సానిపాలెం, నాయుడు ప్రొలూరు, సవర ప్రొలూరు గ్రామాలు, మారడికోట పంచాయతీ అంపురం పంచాయతీ, ఇళ్లయిపురం పంచాయతీ, రింపి గ్రామం మొదలగు గ్రామాలలో పర్యటించిన తులసిబాబు. రానున్న రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సారి స్థానికులకే టికెట్ ఇవ్వాలని స్థానికులు ఎమ్మెల్యేగా ఎంత అవసరమో ప్రతి కార్యకర్తని కలిసి చెప్పడం జరిగింది.

# రాజరాజేశ్వరి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం

మెళియాపుట్టి, జనవరి 31 ప్రభాతవార్త



అమర గ్రామంలో శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ గిరిధర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లలితాపీఠం నందు రాజరాజేశ్వరి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం బ్రహ్మశ్రీ వనమాలి వెంకటరమణమూర్తిశర్మ పర్యవేక్షణలో వేద పండితుల చేత కుంకుమపూజలు, శ్రీచక్ర అర్చన, హోమాలు మరియు దీపారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమర గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# పర్లాంలో గడపగడపకు మన ప్రభుత్వ

జలుమూరు, జనవరి 31 ప్రభాతవాం



మండలంలోని పర్లాం పంచాయతీలో గల గ్రామాల్లో గడపగడపకు మప్రభుత్వం కార్యక్రమం మంగళవారం సర్పంచ్ తాడేల త్రినాధరావు అధ్యక్షతజరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు పలు సంక్షేవపథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిదనినరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. పర్లాంలోసింగూరు మల్లేసు (60) అంగవైకల్యంతో బాధ పడుతున్న వ్యక్తికి ఇప్పటి వరకు ఎన్షన్ రాకపోవడంతో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు తెలియజేయగా వెంటనేఅధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అదే విధంగా కోబగాపురత్నాలు, చెంచులు చిన్నబాబుకు మాకు ఇళ్లు లేవని ఎమ్మెల్యేకు తెల్పగా ఆయాశాఖాధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మన పద్మప్రియ, ఎంపిపివాన గోపి, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, వైఎస్సార్ మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం,వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఎంపీటీసీ వెలమల అసిరి నాయుడు, పైడివిఠల్‌నాయుడు, బుక్కా లక్ష్మణరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దామమన్మధరావు, కోబగాపు ఉదయకుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలతో రాజకీయాలు చేయొద్దు

లావేరు జనవరి 31 ప్రభాతవార్త



జనసేన పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలతో రాజకీయాలు చేయడం సరికాదని గుమడాం పంచాయతీ వైఎస్సార్‌సిపినాయకులు దురగాశి ధర్మారావు, ముప్పిడి శ్రీరాములు, నాగం కనకరాజు హితవు పలికారు. మంగళవారం వారు స్థానికవిలేకర్లతో మాట్లాడారు. ఇటీవల గుమడాం గ్రామంలో జనసేన నాయకులు గ్రామంలో కొంతమందికి ప్రభుత్వ పథకాలుఅందలేదని ఆరోపణలు చేయడం తగదని వారన్నారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకుప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతున్న విషయాన్ని జనసేన నాయకులు గమనించకపోవడం విడ్డూరంగా ఉన్నారురాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రభుత్వం పథకాలమంజూరుకు కృషి చేస్తారన్నారు. గుమడాం గ్రామంలోని ఎస్సి కాలనీ అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైనిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా పథకాలు మంజూరు చేయడం జరిగిందని వారన్నారు. జనాలను మభ్యపెట్టి జనసేన నాయకులరాజకీయాలు చేస్తే పద్ధతి కాదన్నారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్న విషయాన్ని జనసేనపార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఎచ్చెర్లకు జనసేన పార్టీ తరుపున ప్రాతినిధ్యం వహించే వారెవరో ఆపార్టీ నాయకులముందుగా తెలుసుకోవాలని వారు ఎద్దేవ చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# నేడు చెట్లతాండ్రలో భీష్మఏకాదశి

సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, చెట్ల తాండ్ర గ్రామంలో భీష్మఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. బుధవారం, గురువారం రెండు రోజులు యాత్ర జరగనుంది. ప్రతి ఏటా రెండు రోజుల పాటు వైభవంగా యాత్ర నిర్వ హించడం ఆనవాయితీ. ఈ సందర్భంగాలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో అరటిగెలలు కట్టి తమ మొక్కులుతీర్చుకుంటారు. అరటిగెలలు కడితే తమ కోరికలు తీరుతాయని భక్తులువిశ్వాసం. అరటిగెలలు కట్టడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఇక్కడకు వస్తారు. పందిరిలో వేలాడుతున్న అరటి గెలలే ఈ యాత్రకి ఒక పత్యేకతగా కనిపిస్తాయి. ఈసందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ మన ధ్యేయం

సోంపేట, జనవరి 31 ప్రభాతవార

రాష్ట్రంలో నున్న పాఠశాలల పరిసర ప్రాంతాల్లో సూక్ష్మ కీటక నాశన మందులుచల్లడంలో రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీలు, నగరపాలక సంసవిఫలమవుతున్నాయని శ్రీకాకుళం జిల్లా చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిపధాన కార్యదర్శి సీపాన గుణవతి అన్నారు. దీని ఫలితంగా పాఠశాలలోచదువుతున్న విద్యార్థులు కరోనా, డెంగీ, డయేరియా వంటి విష పీడితవ్యాధులకు గురి కావడం పట్ల ఆందోళన వ్యక్త పరిచారు. దీనిలో భాగంగా మంగళవారం స్వచ్ఛభారత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణ రౌళోతో ఆమెమాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలు, నగరపాలక సంస్థలపరిధిలో నున్న గరిష్ట ప్రజల సంఖ్యకు తగ్గట్టుగా బ్లీచింగ్ పౌడర్, పినాయిల్‌వంటి ఇతర కీటక నాశనం మందుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తున్నట్లుఆయన చెప్పారని ఆమె తెలిపారు. కాని అధికారులు నిర్లక్ష్యం వలన ఈ సేవలుపజలకు అంతంత మాత్రంగానే అందుతున్నాయని అన్నారు. పరిశుభ్రతకుఉపయోగించవల్సిన బ్లీచింగ్ పౌడర్‌ను నాయకులు, ఉన్నతాధికారులు ఆయాప్రాంతాలను సందర్శించడానికి వచ్చినప్పుడు విష కీటకాలు నివారించడానికిఉపయోగించవల్సిన బ్లీచింగ్‌ను రోడ్ల మీద బోర్డర్లుగా ఉపయోగించడం పట్లగుణవతి విచారం వ్యక్తపరిచారు. ఈ కీటక నివారణ మందులను పాఠశాలలపరిసర ప్రాంతాల్లో అధిక శాతం ఉపయోగించాలని ఆమె సంబంధితఅధికారులను కోరారు. గ్రామానికి, పట్టణానికి ప్రవేశరోడ్లు మార్గం వద్ద మొత్తంచెత్తను రోడ్ల కిరువైపుల వేస్తున్నారని, ఇది దుర్గంధ పూరితమై అటుగా పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణా కమిషన్ సభ్యులు డాక్టర్ గొందు సీతారాం జోక్యం చేసుకుని పంచాయతీ, నగర పాలక సంస్థల కార్యనిర్వహణ అధికారులతో మాట్లాడి బాల బాలికలు ఏవిధమైన అంటురోగాల బారిన పడకుండా పరిశుభ్రత విలువల కోసం వారికిసూచించాల్సిందిగా గుణవతి కోరారు.

# కబడ్డీ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

పలాస, జనవరి 31 ప్రభాతవార్త



వజ్రపుకొత్తూరు మండలం కొండవూరు పంచాయతీలో సర్పంచ్ కొల్లిభాస్కరరావు ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో విజేతలకు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో బహుమతులురాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరిఅప్పలరాజు ప్రధానం చేశారు. మొదటి బహుమతి శ్రీకాకుళం కె.ఆర్.స్టేడియం టీం, ద్వితీయ బహుమతి బహడపల్లి టీం, తృతీయ బహుమతి జిఎంపల్లి టీంలకు బహుమతులు మంత్రి అప్పలరాజు అందజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, హనుమంతునాయుడుపేటలో శ్రీ అభయాంజనేయస్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా కబడ్డీ పోటీలను సంతబొమ్మాళిజెడ్పీటీసీ పాల వసంతరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అలాగే ఆయకీడాకారులతో కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అలాగే క్రీడాకారులందరూ గెలుపుఓటమిలను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో కబడ్డీ పోటీలో ఆడాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పాల మహేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కరరావు, రెడ్డిక కార్పోరేషన్ డైరెక్టర్ సుగ్గు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ సర్పంచ్ సంజయరెడ్డి, దల్లి రాజన్నరెడ్డి, సీరపు నర్సింహమూర్తి, గిన్ని ప్రకాష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోవాలి



సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త

సంతబొమ్మాళి ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘం ద్వారా తీసుకున్న రైతులుఫిబ్రవరి 28వ తేదీలోగా 4 శాతం వడ్డీతో రుణాలను రెన్యువల్ చేసుకోవాలనిస్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవిద్) అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పిఎసిఎస్ కార్యాలయంలోవ్యవసాయ రుణం తీసుకున్న రైతులు 4శాతం వడ్డీతో పాటు ఒరిజినల్ 1బి,బయోమెట్రిక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక ఫోటో తీసుకుని పిఎసిఎస్‌కార్యాలయంనకు వచ్చి రుణాలను ఫిబ్రవరి 28వ తేదీలోగా రెన్యువల్‌చేసుకోవాలన్నారు. పిఎసిఎస్ కార్యాలయం ద్వారా తీసుకున్న రైతులు నిర్ణీత మయంలో రుణాలను రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఓ మణిగాం మాధురి, సిబ్బంది ఉన్నారు.

# చేపల చెరువుల లీజు వ్యవహారంపై టీడీపీ కౌన్సిలర్లు వాకౌట్

ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని చేపల చెరువుల లీజు అంశాన్ని వాయిదా వేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. మున్సిపల్‌చైర్ పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలోని కోమటిచెరువు, కంద్రచెరువు, బంగాళాచెరువు,ఎర్రచెరువు, కృష్ణచెరువులలో చేపలు పెంచుకునేందుకు మూడేళ్ల పాటు లీజుకుఇచ్చేందుకు ఇన్‌ల్యాండ్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీకి ఇచ్చేందుకు కౌన్సిల్‌అజెండాలో పొందుపరిచారు. ఈ అంశంపై వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి,ఉలాల భారతిదివ్యలు మాట్లాడుతూ స్వదేశీ మత్స్యకారులు ఎక్కువ శాతంఉన్నారని గతంలో రాజకీయ కారణాల వల్ల కొంత మందికి మాత్రమే సభ్యత్వాలుఉన్నాయని ఈ అంశాన్ని గతంలో వాయిదా వేశామని అందరినీ ఒక చోట కూర్చోబెట్టి చర్చించి సమిష్టి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికి మరోసాఎందుకు కౌన్సిల్ ముందుకు తీసుకు వచ్చారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ అంశాన్ని వాయిదా వేసి 15 రోజుల్లో మరో సమావేశం ఏర్పాటు అందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకోవాలని కోరడంతో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 5వ వార్డు కౌన్సిలనారాయణ బెహరా సభ్యత్వాల పేర్లను కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారుఇప్పటికేరెండు సార్లు ఈ అంశాన్ని వాయిదా వేయడం తగదని నిరసిస్తూతెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, కాళ్ల వెంకటలక్ష్మి, నారాయణబెహరా, గేదెల శేఖర్‌లు వాకౌట్‌చేశారు. పురుషోత్తపురం, ఎఎస్‌పేటలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, టెండర్ల పక్రియ కాకుండా నామినేషన్ పద్ధతిలో కేటాయించాలని, వేసవి తాగునీటి ఎద్దృష్ట్యా సరఫరా చేయాలని 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు. నామినేషన్ పద్ధతిలో కేటాయిస్తే 14శాతం మినహాయింపు ఇవ్వాల్సి వస్తుందనిషార్ట్ టెండర్ ద్వారా సరఫరా చేస్తామని కమిషనర్ ఎన్.రమేష్ హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో అర్హుల పింఛన్లు సాంకేతిక కారణాలు చూపి తొలగిస్తున్నారని,వెయ్యి గజాలు, 300 యూనిట్లు పేరుతో రీసర్వే చేయకుండా 1వ వార్డులోనే పింఛన్లు తొలగించారని దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కౌన్సిలర్ పేమ్‌కుమార్ కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు. వాలంటీర్ల జీతాలు ఎందుకు నిలుపుదల చేస్తున్నారని మేనేజర్ హరిమోహన్‌ను కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ నిలదీశారు. స్మశాన వాటికకు వీధిలైట్లు వేయాలని కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ కోరారు. గ్యాస్ ఏజెన్సీ నుంచి వీధిలైట్లు వేయాలని, స్వేచ్ఛావతి సంబరాల దృష్ట్యా సయ్యద్‌ఖాన్ చెరువు మరమ్మతులు చేయాలని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరారు. రేషన్ వాహనాల్లో బియ్యం తూకం తక్కువగా ఇస్తున్నారని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య చెప్పారు. వార్డులలో గుంతలను గుర్తించేందుకు కనీసం కౌన్సిలర్లను సంప్రదించలేదని వైస్‌చైర్‌పర్సన్‌లు పశ్నించారు. ఒరియా లైబ్రరీలో టాయ్‌లెట్లు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ రపాటి మంజులత కోరారు. మున్సిపల్ లైబ్రరీలో పోటీ పరీక్షలకు అనుగుణమైన మ్యాగజైన్లు మాత్రమే తీసుకు రావాలని 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి కోరారు. మున్సిపల్ లైబ్రరీలో 2.50లక్షల రూపాయలతో టాయ్‌లెట్లు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదించింది.

# అనాథ మృతునికి దశదిన ఖర్మ సంతర్పణ

ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త

ఇటీవల టౌన్‌పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ తెలుకల రామారావు ఓ అనాథమృతదేహానికి అంత్యక్రియలు సంగతి తెల్సిందే. పది రోజులు పూర్తి కావడంతోఅనాథ మృతునికి దశదిన ఖర్మ సంతర్పణ చేపట్టారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం బస్టాండ్, నీలకంఠేశ్వరాలయం, స్వేచ్ఛావతి ఆలయం తదితర ప్రాంతాల్లో అన్న వస్త్ర సంతర్పణ చేపట్టారు. ఎలియన్స్ క్లబ్ సౌజన్యంతోసుమారు 50 మంది సాధువులకు, యాచకులకు వస్త్రాలు దానం చేసి అన్నదానంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలియన్స్ క్లబ్ సభ్యులు లోపింటినర్సింహమూర్తి, ఉమాశంకర్, దక్కత గోపినాథ్‌రెడ్డి, దేవరాజు, కాళ్లనర్సింహమూర్తి, ఢిల్లీ, బాల, తదితరులు పాల్గొన్నారు.బెల్లుపడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వితంస్థానిక కంద్రవీధికి చెందిన బబుల బెహరా అనే వ్యక్తి హోటల్‌లో కార్మికునిగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.వీరి ఆర్థికపరిస్థితి దయనీయంగా ఉండడంతో బెల్లుపడ యూత్ వెల్ఫేర్అసోసియేషన్ సభ్యులుమృతుని భార్య జగదాంబ బెహరాకు పదివేల రూపాయలుఆర్థికసాయం అందజేశారు.

# భారత్ వృద్ధి 6.8 శాతమే: ఐఎంఎఫ్ అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 31:** మాంద్యం భయాలతో ప్రపంచదేశాలు వణికిపోతున్న వేళ, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) మంగళవారం విడుదల చేసిన నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనూ ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి పడిపోతుందని అంచనా వేసింది. 2022లో 3.4 శాతం ఉండగా, 2023లో 2.9 శాతానికి పడిపోతుందని పేర్కొంది. ఆపై 2024లో 3.1 శాతంతో కొంత మెరుగుదల కనిపిస్తుందని అభిప్రాయపడింది. కానీ ఇండియా ఎకానమీపై మాత్రం సానుకూల దృక్పథం కనపరచింది. భారత్ ఆర్థిక వ్యవస్థలోనూ కొంత మందగమనం ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది. మార్చి 31తో ముగియనున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను దేశ వృద్ధి 6.8 శాతంగా ఉంటుందని వెల్లడించింది. గత అక్టోబర్‌లో ప్రకటించిన తమ అంచనాలకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. కానీ 2023 ఆర్థిక సంవత్సరానికిగాను కొంత మేరకు క్షీణత ఏర్పడి, వృద్ధిరేటు 6.8నుంచి 6.1 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నట్లు ఐఎంఎఫ్ పరిశోధనా విభాగం డైరెక్టర్ పియర్ ఒలివియర్ గౌరించాస్ వివరించారు. 2024లో తిరిగి 6.8శాతానికి చేరుకుంటుందన్నారు. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధిరేటులో పెద్ద తేడా ఉండబోదని ఐఎంఎఫ్ అభిప్రాయపడింది. 2023లో 5.3, 2024లో 5.2శాతం నమోదవుతుందని అంచనా వేసింది. 2022 సంవత్సరాంతంలో చైనా తన ఆర్థిక కార్యకలాపాలు నిలిపివేయడంతో గత 40యేళ్లలో మొదటిసారి ఆ దేశ వృద్ధి ప్రపంచ సగటు కంటే తక్కువగా నమోదైందని పేర్కొంది. 2023లో 5.2 శాతానికి పెరుగుతుందని అంచనా వేసినా, 2024లో తిరిగి 4.5శాతానికే పరిమితమవుతుందని వెల్లడించింది. ఆర్థికాభివృద్ధిలో భారత్ గొప్పగా ప్రకాశిస్తోందని ఓ బ్లాగ్ పోస్ట్‌లో గౌరించాస్ పేర్కొన్నారు. పొరుగు దేశం చైనాతో కలిపి చూస్తే, 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ఈ రెండు దేశాల వాటా 50శాతం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో యుఎస్, యూరప్ దేశాల వాటాను కలిసినా కేవలం పదో వంతు మాత్రమేనని అంచనా వేశారు.



## బిలియనీర్ల జాబితా నుంచి అదానీ ఔట్

**వాషింగ్టన్, జనవరి 31:** అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ అనే స్పెక్యులేటివ్ సంస్థ చేసిన ఆరోపణలు, ప్రపంచ కుబేరుల్లో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్థానానికి ఎసరు పెట్టింది. మొన్నటి వరకు ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగిన గౌతమ్ అదానీ, ఇప్పుడు టాప్ 10లో చోటు కోల్పోయారు. 11వ స్థానానికి వచ్చేశారు. ఇదంతా రియల్ టైమ్ మార్కెట్ విలువ ఆధారంగా మారిపోయే స్థానాలు. ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ టెస్లా షేరు పతనంతో రెండో స్థానానికి దిగిపోయారు. మొదటి స్థానంలోకి బెర్నార్డ్ ఆర్నాల్ట్ వచ్చి చేరారు. అదే మాదిరి అదానీగ్రూప్ షేర్ల విలువ పతనంతో అదానీస్థానం తగ్గిపోయింది. స్టాక్ మార్కెట్లలో ట్రేడవుతున్న ధరల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా కుబేరుల స్థానాలు తారు మారవుతుంటాయి. ప్రస్తుతం అదానీ నెట్‌వర్త్ 84.4 బిలియన్‌డాలర్లుగా ఉండి 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ 82.2 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో 12వ స్థానంలోఉన్నారు. మూడు ట్రేడింగ్ రోజుల్లో అదానీ షేర్ల పతనం వల్ల గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద 34 బిలియన్‌డాలర్లు తగ్గిపోయింది. అదానీ షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేసింది. తాము అదానీ షేర్ల డెరివేటివ్‌లు, బాండ్ డెరివేటివ్స్ లో షార్ట్ పొజిషన్లు తీసుకున్నట్లు ప్రకటించింది. అంటే నివేదిక విడుదలకు ముందే అదానీ గ్రూప్ షేర్లలో అమ్మకాలు చేసింది. షేర్ల ధరలు పడిపోతే హిండెన్ బర్గ్‌కు లాభాలు వస్తాయి. నిజానికి హిండెన్ బర్గ్ అనుకున్నదే జరిగింది. ఆ సంస్థ చేసిన ఆరోపణలకు అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఇది హిండెన్ బర్గ్‌కు మేలు చేయగా, అదానీ గ్రూప్‌నకు, వాటాదారులకు నష్టం తెచ్చిపెట్టింది.




## ఐఒసి నుంచి ఎగుమతులు షురూ

**ముంబై, జనవరి 31:** ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) దేశ ఇంధన చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. తాజాగా ఏవియేషన్ గ్యాస్ ఎగుమతులు ప్రారంభించింది. 80 బ్యారెళ్ల తొలి కన్సైన్‌మెంట్‌ను (ఒక్కో బ్యారెల్ 16 కిలోలీటర్లు) జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ నుంచి పపువా న్యూ గినియాకు పంపినట్లు సంస్థ తెలిపింది. నికరంగా ఇంధనాలను దిగుమతి చేసుకునే భారత్ ఇలా ఏవి గ్యాస్‌ను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం. దీనితో అంతర్జాతీయంగా 2.7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న ఏవీ గ్యాస్ మార్కెట్లోకి ప్రవేశించినట్లు సంస్థ తెలిపింది. మానవరహిత ఏరియల్ వాహనాలు, ఫ్లయింగ్ స్కూల్స్ నడిపే చిన్న విమానాలు మొదలైన వాటిల్లో ఏవీ గ్యాస్‌ను ఉపయోగిస్తారు. పెద్ద వాణిజ్య విమానాల్లో ఉపయోగించే ఇంధనాన్ని ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌గా వ్యవహరిస్తారు. ఏవీ గ్యాస్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడం వల్ల విదేశీ మారకం ఆదా కావడంతో పాటు ఔత్సాహిక పైలట్లకు ఫ్లయింగ్ స్కూల్స్‌లో శిక్షణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఐఒసి ఛైర్మన్ ఎస్‌ఎం వైద్య చెప్పారు.




## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. బుధవారం జరిగే బడ్జెట్ కోసం ఎదురుచూస్తున్న ఇన్వెస్టర్లు ఆచి తూచి వ్యవహరించారు. ఫలితంగా రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగిన సూచీలు చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ 50 పాయింట్లు పుంజుకొని 59,550 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 13పాయింట్లు పుంజుకొని 17,662 పాయింట్ల వద్ద నిలిచింది. మెటల్, ఆటో షేర్లు లాభపడగా, ఐటి ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. అటే డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.93




## ఐపిఒకు ఫస్ట్ మెరిడియన్!

**న్యూఢిల్లీ, జనవరి 31:** సిబ్బంది సరఫరా, నియామకసంస్థ ఫస్ట్ మెరిడియన్‌బిజినెస్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తాజాగా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. తద్వారా రూ.740 కోట్లు సమకూర్చుకోనుంది. వెరసి తొలుత వేసిన రూ.800 కోట్ల సమీకరణ ప్రణాళికలను తాజాగా సవరించింది. ఐపిఒలో భాగంగా రూ.500 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి అదనంగా మరో రూ.690 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారు సంస్థలు విక్రయానికి ఉంచనున్నాయి.




# వాణిజ్యం

## అదానీకి అబుదాబి ఐహెచ్‌సి హామీ

**న్యూఢిల్లీ, జనవరి 31:** అమెరికా సంస్థ ఇచ్చిన ఒక్క రిపోర్టుతో అదానీ గ్రూప్ కంపెనీలు అల్లకల్లోలం అయ్యాయి. దీంతో గౌతమ్ అదానీ సంపద కలిగిపోయి టాప్-10 ప్రపంచ కుబేరుల జాబితాలో నుంచి కనుమరుగయ్యారు. ఇలాంటి కష్టకాలంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎఫ్‌పిఒ మార్కెట్లో నడుస్తోంది. అయితే ఇక్కడ ఇన్వెస్టర్లకు ఒక గుడ్‌న్యూస్ కూడా ఉంది. అబుదాబికి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ (ఐహెచ్‌సి) అదానీ ఎఫ్‌పిఒ విషయంలో పెద్ద ప్రకటన చేసింది. కంపెనీ ఫ్లోట్ చేసిన రూ.20వేల కోట్ల ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌లో 400 మిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడతానని ప్రకటించింది. భారత్ కరెన్సీ ప్రకారం ఈ డీల్ విలువ దాదాపు రూ.3,200 కోట్లకు సమానమైనదిగా తెలుస్తోంది. అంటే ఎఫ్‌పిఒలో 16 శాతానికి ఐహెచ్‌సి సబ్‌స్క్రైబ్ చేయనుంది. ముందు నుంచే గౌతమ్ అదానీ ఈ ఎఫ్‌పిఒపై ధీమాగా ఉన్నారు. కంపెనీ ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే దీనిని క్లోజ్ చేస్తామని తెలిపారు. ఆఫర్ సక్సెస్ కావాలంటే కనీసం 90శాతం బిడ్లు రావాల్సి ఉంటుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్లకు షేర్లను కేటాయించడం ద్వారా రూ.5,985 కోట్లను అదానీ ఎంటర్‌ప్రైజెస్ సమీకరించింది. అబుదాబికి చెందిన పెట్టుబడుల సంస్థ 2023లో ప్రధానంగా యూరప్, ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా మార్కెట్లపై దృష్టిసారించనున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో తన పెట్టుబడులను స్కేల్ చేయనున్నట్లు తెలిపింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రాథమికాంశాలపై తమకువిశ్వాసముందని ఐహెచ్‌సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ బాసర్ షుబ్ వెల్లడించారు. ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ పూర్తి చేసిన రెండవ పెట్టుబడి ఒప్పందంగా ఇది నిలిచింది.




## గూగుల్ సిఇఒకు జాక్‌పాట్!

**వాషింగ్టన్, జనవరి 31:** ఇతర టెక్ కంపెనీల బాటపట్టిన గూగుల్ 12 వేల మందిని తొలగిస్తున్నట్లు రెండురోజుల క్రితం ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని ప్రకటించిన ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్, ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని కూడా ప్రకటించారు. ఈ కష్ట సమయంలో బాధిత ఉద్యోగులకు కంపెనీ అండగా నిలుస్తుందని కూడా చెప్పారు. తాజాగా ఇప్పుడు మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల తొలగింపు నిర్ణయానికి కొన్ని వారాలముందే సుందర్ పిచాయ్ భారీ వేతనపెంపును అందుకున్నారు. సిఇఒగా సుందర్ పిచాయ్ అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని పేర్కొన్న గూగుల్, అందుకు ప్రతిగా ఈక్విటీ రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా 2019లో 43శాతంగా ఉన్న పెర్మార్మెన్స్ స్టాక్ యూనిట్స్ (పిఎస్‌యులు) ను 60శాతానికి సవరిస్తున్నట్లు పేర్కొంది. ఫలితంగా పిచాయ్ వేతనం భారీగా పెరిగింది. ప్రతి మూడేళ్లకు ఒకసారి గూగుల్ సిఇఒకు ఈక్విటీ కాంపెన్సేషన్ లభిస్తుంది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ తాజా ప్రకటన నేపథ్యంలో పిచాయ్, 63 మిలియన్ డాలర్ల విలువైన రెండు పిఎస్‌యు ట్రాంచ్‌లను, 84 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫాబెట్ రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్లను అందుకున్నారు. 2018లో మాత్రం ఆయన ఈక్విటీ కాంపెన్సేషన్‌ను తిరస్కరించడం విశేషం. తన వేతన ప్యాకేజీ న్యాయంగానే ఉందన్న కారణం చూపి అప్పట్లో ఈ పరిహారాన్ని ఆయన వదులుకున్నారు.




## ఉమన్ ప్రీమియర్ లీగ్‌తో యువక్రికెటర్లకు ప్రోత్సాహం



**ముంబయి:** మహిళల ప్రీమియర్‌లీగ్ తొలిసీజన్ మార్చినెలలో ప్రారంభం అవుతున్ననేపథ్యంలోభారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లో ఉత్సాహం మరింతపెరిగింది. ఈ లీగ్‌వల్ల ఎంతోమంది ప్రతిభావంతులైన యువ క్రికెటర్లకు గుర్తింపుప్రోత్సాహం లభి స్తుందని ఆమె అన్నారు. మహిళల క్రికెట్ మరింత మెరుగుపడటానికి ఇది చక్కటి అవకాశం అన్నారు. ఐపిఎల్ ద్వారా పురు షుల క్రికెట్ ఎంతగా మెరుగుపడుతున్నదో మనంచూస్తూనే ఉన్నామని, మహిళలైపిఎ ల్‌లోనూ కచ్చితంగా అదే జరుగుతుందని, భారత్‌లోనే కాకుండాప్రపంచ వ్యాప్తంగాఈలీగ్ ప్రాముఖ్యతను సొంతం చేసుకుంటుందని, దీనివల్లయువ ప్రతిభకుప్రోత్సాహం లభిస్తుందని దేశవాళీ అంతర్జాతీ య క్రికెట్‌మధ్య ఉన్న నిడివిని ఇది భర్తీచేస్తుందని యువ క్రీడాకారిణులు దేశవాళీ క్రికెట్ నుంచి నేరుగా అంతర్జాతీయ జట్టులోకి అడుగుపెట్టడం చాలా కష్టమనిఎన్నో అడ్డంకుల ను ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ లీగ్‌వల్ల అదిసులభం అవుతుందని అన్నారు.

## గవాస్కర్‌ట్రోఫీలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడబోను

-మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్



**సిడ్నీ:** టీమిండియాతో బోర్డర్ గవాస్కర్‌సిరీస్ నేపథ్యంలో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. 2017పర్యటనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి తమను మోసం చేసిందన్నాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో స్పిన్ వికెట్‌కాకుండా గ్రీన్‌టాప్ వికెట్‌రూపొందించిందని తెలిపాడు. అసలు మ్యాచ్‌లకు మాత్రం స్పిన్ వికెట్లు తయారుచేసి ఆసీస్ టీమ్‌ను తప్పుదోవ పట్టించిందని గుర్తుచేసాడు. ఆ అనుభవం నేపథ్యంలోనే ఈసారి భారత్‌లో ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడవద్దని నిర్ణయించుకున్నామని తెలిపాడు. భారత పర్యటనకుముందు సిడ్నీలోప్రాక్టీస్ క్యాంప్ ఏర్పాటుచేసుకుని స్పిన్‌వికెట్‌పై ఆడామని తెలిపాడు. ఈ సిరీస్‌లోని నాలుగు టెస్ట్‌లకోసం ఆసీస్‌జట్టు మంగళవారమే భారత్‌యబులేరింది. బెంగళూరులోని ఆలూరువేదికగా ఆసీస్ తమ సన్నాహకాలు ఆరంభించనుంది. భారత్‌వచ్చేముందు మాట్లాడిన స్మిత్ భారత్‌తో గవాస్కర్ సిరీస్ ఆడేందుకు మేం ఎదురుచూస్తున్నాం. భారత్‌లోప్రాక్టీస్‌గేమ్ ఆడకుండా మేం సరైన నిర్ణయం తీసుకున్నాం. గత పర్యటన సమయంలో భార తపిచ్‌లకు ఏమాత్రం సంబంధంలేని గ్రీన్‌టాప్ వికెట్‌నుప్రాక్టీస్‌మ్యాచ్‌కు తెచ్చారు. అందువల్లనేప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించామన్నారు. రెండుప్రాక్టీస్‌మ్యాచ్‌లు ఆడాలని ఉన్నా ఈ సారిభారత్‌లో ఎలాంటి టూర్‌గేమ్ ఆడకూడదని నిర్ణయించుకున్నామన్నారు. భారత్ పిచ్‌లకు సంబంధంలేని వికెట్లు తయారుచేస్తారని అందుకుబదులు నెట్స్‌లోనే స్పిన్‌ను ప్రాక్టీస్‌చేయడం ఉత్తమమన్నారు.




# మూడో టి20 కోసం ఢీ అంటే ఢీ

## నేడు అహ్మదాబాద్‌లో కివీస్ వర్సెస్ భారత్




**అహ్మదాబాద్:** న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడో టి20 మ్యాచ్‌ను ఆడుతున్న భారత్ సిరీస్‌ను సాధించే పట్టుదలతో ఉంది. వన్డేల్లో వైట్‌వాష్ అయిన కివీస్‌జట్టు తొఇటి20లో నెగ్గింది. ఇక రెండో టి20ల్లోను చివరివరకూ పోరాడింది. ఈ క్రమంలోమూడో టి20లో నెగ్గి సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే ప్రయత్నంలో ఇపుడు భారత్, కివీస్ రెండుజట్లు పోటీపడుతున్నాయి. తొలిటి20లో ఓడిన భారత్ రెండో టి20లో తల్లకిందులుగా కృషిచేస్తూ నెగ్గి సిరీస్‌ను సమంచేసింది. మూడో టి20లో నెగ్గి టి20 సిరీస్‌ను కూడా సొంతంచేసుకోవాలనే పట్టుదలమీద ఉంది. మూడో టి20 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం అవుతుంది. మూడో మ్యాచ్‌కోసం భారత్ ఒక మార్పుచేయనున్నది.లక్నోమ్యాచ్‌లో ఆడినయుజువేంద్రచాహల్‌ను పక్కనపెట్టి ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను తీసుకునే అవకాశం ఉంది. దానితో పృథ్వీషా మరోసారి బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్‌లేకపోలేదు. ఈ సిరీసప్‌లోభారత బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు విఫలం అయ్యారు. ఇక రాహుల్‌త్రిపాఠికూడా ఆశించినస్థాయిలో ఆడటంలేదు. అయితే వీరికి మరో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. ఇక బౌలింగ్‌లో భారత్ పర్వాలేదనిపిస్తుంది. లక్నో స్పిన్‌ట్రాక్‌పై భారత స్పిన్నర్లు పండగచేసుకున్నారు. ఇక అర్ష్‌దీప్‌సింగ్‌కూడా మళ్లీ లయ అందుకున్నాడు. ఈ క్రమంలో మూడో టి20లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఇక మరోవైపు కివీస్‌కూడా ఈ మ్యాచ్‌లో ఎలాంటిమార్పులులేకుండానే బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. లక్నోపిచ్‌లా కాకుండా బ్యాటింగ్ అనుకూలంగా ఉంటుంది. ఈమ్యాచ్‌కోసం బ్యాటింగ్ వికెట్‌ను తయారుచేసినట్లు తెలుస్తోంది. అదే జరిగితే పరుగుల వరద ఖాయం. ఇక టీమిండియాలో హార్థిక్ పాండ్యా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కిల్దీప్‌యాదవ్, దీపక్ హుడా, శివమ్‌మావి, అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారు. న్యూజిలాండ్ జట్టులో శాంట్నర్, ఫిన్ అలెన్, దేవాన్ కాన్వే, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, బ్రేస్‌వెల్, మార్క్‌చాప్‌మన్, ఇష్‌సోది, ఫెర్గుసన్, టిక్నర్, డపీలుంటారు.

## టైటిల్ విన్నర్ అండర్19 జట్టుకు 'మోతేరా'లో బిసిసిఐ సత్కారం

**న్యూఢిల్లీ:** అండర్19 మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిమరీ విజేతగా నిలిచింది. దీనితో యువ ప్లేయర్లను అందరూ ప్రశంసలతో ముంచెత్తారు. జట్టులోని సభ్యులు సహాయక సిబ్బందికి రూ.5 కోట్ల నజరానాన్ను బిసిసిఐప్రకటించింది. ఈక్రమంలో భారత క్రీడాకారిణులను ప్రత్యేకంగా సత్కరించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. భారత్ కివీస్‌జట్లమధ్య మూడో టి20 మ్యాచ్ అహ్మదాబాద్‌లోజరుగనున్నది. మ్యాచ్‌కు ముందు అండర్19 మహిళల ప్రపంచకప్ విజేతలను సత్కరించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. దక్షిణాఫ్రికానుంచి ముంబయికి భారత మహిళల అండర్19 జట్టు చేరుకుంది. అండర్19 మహిళల సత్కారం నిర్వహించడం సంతోషంగా ఉందని, అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో సాయంత్రం 6.30 గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. భారత్‌జట్టు సభ్యులకు సచిన్ టెండూల్కర్, బిసిసిఐ కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ సత్కారం జరుగుతుంది.







## పాక్‌జట్టుకు ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌గా మిక్కీ ఆర్థర్

**కరాచి:** అంతర్జాతీయ క్రీడల్లో ఆన్‌లైన్‌కోచ్‌లను ప్రవేశపెట్టి ఇపుడు పాకిస్తాన్ ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌ను నియమించుకుంటున్నది. తమతో కలిసి పనిచేసిన మిక్కీ ఆర్థర్ తిరిగి కోచ్‌గా రప్పించేందుకు పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు శతవిధాలుగా యత్నిస్తోంది. మిక్కీ ఆర్థర్ కోచ్‌గా ఉండగా 2017 ఛాంపియన్స్ ట్రోఫీని సర్ఫరాజ్ నేతృత్వంలోని పాక్‌జట్టు గెలిచింది. దీనితో ఆయన పట్ల పాకిస్థానీలకు ఎంతో ఇష్టం ఏర్పడింది. రమీజ్‌రజా స్థానంలో పిసిబికి నజామ్ సేథీ వచ్చారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఆర్థర్‌ను తిరిగి కోచ్‌గా నియమించాలని చూస్తున్నారు. 2016 రనుంచి 2019వరకూ హెడ్‌కోచ్‌గాపనిచేసిన ఆర్తర్ తర్వాత శ్రీలంక క్రికెట్‌కువెళ్లారు. 2021లతో శ్రీలంకకోచ్‌బాధ్యతలనుంచి తప్పుకున్నాక ఇంగ్లీష్ కౌంటీ జట్టు డెర్బీ షైర్ హెడ్‌క్రికెట్‌గాచేరారు. ఇంగ్లీష్ కౌంటీలో ఆయన కాంట్రాక్టు 2025వరకూ ఉంది. అందువల్ల పాకిస్తాన్‌కు వచ్చే అవకాశాలు లేవు. కానీ పిసిబి మాత్రం ఆర్థర్‌నే కోచ్‌గా నియమించుకునే పట్టుదలతో ఉంది ఈ చిక్కుముడిని విప్పేందుకు పిసిబి పెద్దలు ఆన్‌లైన్‌కోచ్‌గా ఆర్థర్‌ను నియమించాలనిభావించారు. అంటే ఆర్థర్ ఇంగ్లండ్‌నుంచి ఆన్‌లైన్‌లో కోచింగ్ పాఠాలు చెపుతుంటే అసిస్టెంట్‌కోచ్‌లుప్రత్యక్షంగా పాకిస్థాన్ ఆటగాళ్లపురోగతిని పర్యవేక్షిస్తారు. అక్టోబరులో మొదలయ్యే వన్డే వరల్డ్‌కప్ ప్రారంభంనాటికి జట్టుతో చేరతానని ఆర్థర్ పిసిబికి హామీ ఇచ్చారని వినికిడి.

## యుపి గ్రౌండ్ పిచ్‌క్యూరేటర్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** భారత్‌న్యూజిలాండ్‌జట్లమధ్య ఆదివారం జరిగిన రెండో టి20కి తయారుచేసిన పిచ్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో పిచ్ క్యూరేటర్‌పై సర్వత్రా అభియోగాలుపెరిగాయి. బంతి గింగిరాలు తిరిగిన ఈ పిచ్‌పై బ్యాటర్లు సెంచరీలుచేయడానికి ఎంతో కష్టపడ్డారు. రెండు ఇన్నింగ్స్‌లోకనీసం ఒక్కసిక్స్‌కూడా నమోదుకాలేదంటేనే పరిస్థితి అర్థం కావచ్చు. ధనాధన్ బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన టీ20ల్లో ఏమాత్రం ఊహించని స్పిన్ వికెట్‌నుచూసిన ఇరుజట్ల ఆటగాళ్లు అభిమానులు ప్రేక్షకులు షాక్‌కు గురయ్యారు. ఏమాత్రం మెరుపులులేకుండా సప్పగా సాగినీమ్యాచ్‌పై అసంతృప్తిని కూడా వ్యక్తంచేసారు. టీమిండియా కెప్టెన్ హార్థిక్ పాండ్యాకూడా ఇదో చెత్తపిచ్ అంటూ మంచి పిచ్‌లు తయారీపై దృష్టిపెట్టాలని అన్నాడు. ఇదేపిచ్‌లు తయారుచేస్తే ఐపిఎల్ ఆడేందుకు ఎవ్వరూ కూడా భారత్‌కురారని సెటైర్లువేసాడు. దాంతో లక్నోవికెట్‌పై తీవ్ర చర్చజరిగింది. బిసిసిఐ అసంతృప్తి వ్యక్తంచేసింది. యుపి క్రికెట్ అసోసియేషన్‌ను కూడా వివరణకోరింది. దీనితో యుపి క్రికెట్ అసోసియేషన్ లక్నోపిచ్ క్యూరేటర్‌సురేందర్‌పై వేటువేస్తూ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తక్షణమే ఆతడిన ఇక్యూరేటర్‌బాధ్యతలనుంచి తప్పించినట్లు యూపి మీడియా వెల్లడించింది. క్యూరేటర్‌పై చర్యలు తీసుకున్నామని చెప్పిన యుపిసిఎ త్వరలోనే ఈపిచ్‌స్థానంలో కొత్త వికెట్‌ను రూపొందిస్తామని వివరణిచ్చింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.